

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR,HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 319, పేజీలు : 10+4 వెల : 6.50



నౌకాదళంలోకి ఐఎన్ఎస్ మార్ముగోవ్ 2లో

ఉక్రెయిన్‌పై 76 క్షిపణులతో రష్యా భీకర దాడి 5లో

## విజేత అర్జెంటీనా

పెనాల్టీ షూటౌట్‌లో 4-2 తేడాతో గెలుపు

ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపెకు గోల్డెన్ బూట్



2లో

ఇటు గైర్హాజరు.. అటు రాజీనామాలు

# ముదిరిన ముసలం



### సీనియర్ల విమర్శలతో 13 మంది కాంగ్రెస్ వలస నేతల రాజీనామా

రేవంత్ సమావేశానికి సీనియర్ల డుమ్మా

వారికి షోకాజ్ నోటీసులివ్వాలని డిమాండ్

సర్దిచెప్పిన సీనియర్ నేత జానారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్18:** తెలంగాణ కాంగ్రెస్‌లో సంక్షోభం ముదిరిపోయింది. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికి పదవులు ఇచ్చారని సీనియర్ నేతలు ఆరోపిస్తున్న నేపథ్యంలో 13 మంది వలస నాయకులు తమ పదవులకు రాజీనామా చేశారు. సీనియర్ల విమర్శలకు సమాధానంగా వలస నేతలు రాజీనామాలు చేశారు. ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, ఇతర ≫7

### గొడవలొద్దు

నమ్మకంతో పనిచేయండి

జనవరి 26 నుంచి ప్రతి గ్రామంలో జెండా పండగ

**19 నుంచి సమీక్ష సమావేశాలు: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 18 ప్రభాతవార్త:** గొడవలు వద్దు, అందరూ ఒపికపట్టాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నేతలకు సూచించారు. అందరూ ≫7

ప్రజలపై రూ.16 వేల కోట్ల

## 'కరెంటు' భారం!

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** విద్యుత్ చార్జీలు పెంపుదల లేకున్నా ఇతర మార్గాల ద్వారా డిస్కంలు ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు వినియోగదారులను పిండుకునే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపుదల లేకుండానే ఇటీవల తెలంగాణ విద్యుత్ నియంత్రన కమిషన్‌కు ప్రతిపాదనలను పంపిణీ సంస్థలు సమర్పించాయి.అయితే తాజాగాట్రూఅప్ చార్జీల పేరుతో గతంనుండి వినియోగదారుల వద్ద వసూలు చేయనున్నాయి. ఇందులో భాగంగా ట్రూఅప్ చార్జీలకింద రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై2006-07 సంవత్సరం ≫2



## 28 నుంచి 'రైతుబంధు'

రూ.7,600 కోట్లు పంపిణి

సంక్రాంతి వరకు రైతులందరి ఖాతాల్లో జమ

నిధులు సకాలంలో విడుదల: మంత్రి నిరంజన్‌రెడ్డి


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్18:** తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభవార్త అందించారు. యాసంగి పంట కాలానికి పెట్టుబడి సాయం కింద ఇచ్చే రైతుబంధు నిధుల విడుదల ఈనెల 28 నుంచి ప్రారంభించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటిలాగే ఒక ఎకరం నుంచి ప్రారంభించి.. సంక్రాంతి వరకు రైతులందరి ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. ఈ సీజన్ కోసం రైతుబంధు కింద రూ. 7,600కోట్లను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ సందర్భంగా రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఎకరానికి సంవత్సరానికి రూ.10వేల చొప్పున పంట పెట్టుబడి అందించడం.. దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక కార్యాచరణగా సత్ఫలితాలు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిం ది. ఉచిత సాగునీరు, ఉచిత విద్యుత్,రైతుబీమాతో పాటు పంటలు పండించేందుకు నేరుగా రైతు ఖాతాలో పెట్టుబడిఅందించడం ద్వారా తెలంగాణవ్యవసాయంలో విప్లవాత్మక పరిణామం చోటుచేసుకుందని ≫2







# అరేబియా సముద్రంలో మెస్సీ కటౌట్




**లక్షద్వీప్:** ప్రపంచఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌పోటీలో జరుగుతున్న వేళ దిగ్గజ ఆటగాడు లియోనల్ మెస్సీ ఫాన్స్ ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. మెస్సీ అభిమానులకు ఈమ్యాచ్ ఎంతోప్రత్యేకం ఎందుకంటే ఇదే మెస్సీకి చివరిమ్యాచ్. దీనితో లక్షద్వీప్‌లోని మెస్సీ అభిమానులు అరేబియా సముద్రంలో మెస్సీ కటౌట్ ఏర్పాటుచేసారు. లక్షద్వీప్‌లోని కవరట్టి ఐలాండ్స్‌కు చెందిన మహ్మద్ స్వాదిక్ తన ఇన్‌స్టాలో ఈ విడియోషేర్‌చేసాడు. స్వాదిక్‌తోపాటు మరో ఇద్దరు స్నేహితులు అర్జంటీనా జెర్సీలుధరించి మెస్సీ కటౌట్‌పక్కనే ఉన్నారు. కొన్ని క్షణాల తర్వాత పగడబు దిబ్బలమధ్య కటౌట్ పెట్టడానికి స్కూబా డైవింగ్‌గేర్‌లో ఒక వ్యక్తి ఈదడం కనిపిస్తుంది.

మెస్సీ అభిమానులు కటౌట్‌తో నీటిలో ఫోజులిచ్చారు. సెమిస్‌లో క్రోయేషి యాను ఓడించగానే సముద్రంమద్యలో నాస్నేహితులకు బిర్యాని విందు ఇచ్చానని, సముద్రంలో మెస్సీ కటౌట్ ఏర్పాటుచేయాలని అప్పుడే నిర్ణయించుకున్నట్లు స్వాదిక్ తెలిపాడు.

# నౌకాదళంలోకి ఐఎన్ఎస్ మార్ముగోవ్




**ముంబయి:** భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను మరింతగాపెంచుకుంటూ వస్తోంది. దేశీయంగా తయారుచేసిన స్టీల్త్‌గైడెడ్ క్షిపణి విధ్వంసకయుద్ధనౌక ఐఎన్ఎస్ మోర్ముగావ్‌ను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆదివారం నౌకాదళంలోప్రవేశపెట్టారు. ముంబయిలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మార్ముగోవ్‌ను భారత్‌లో తయారైన అత్యంతశక్తిమంతవమైన యుద్ధనౌకల్లో ఒకటిగా వెల్లడించారు. ప్రపంచంలో అత్యాధునిక సాంకేతికత కలిగిన యుద్ధనౌకల్లో ఇది ఒకటి. ఇందులోని వ్యవస్థలు భవిష్యత్తు అవసరాలను తీర్చగలవని మన స్వదేశీ రక్షణ ఉత్పత్తిసామర్థ్యానికి ఇది నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో ఇతర దేశాలకు నౌకానిర్మాణాలుచేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ యుద్ధనౌక పొడవు 163 మీటర్లుకాగా వెడల్పు 17 మీటర్లు. బరువు 7400 టన్నులు. గోవాలోని చారిత్రాత్మక ఓడరేవు మార్ముగోవ్ పేరిట పేరుపెట్టారు. అణు,జీవ,రసాయన యుద్ధపరిస్థితుల్లోనూ ఈ నౌక పోరాటంచేస్తుంది. భారత నౌకాదళం వార్‌షిప్ డిజైన్‌బ్యూరో దేశీయంగా రూపొందించిన నాలుగు విశాఖపట్నం క్లాస్ డిస్ట్రాయర్లలో ఇది రెండోది. ఈ యుద్ధనౌకను మజగాన్ డాక్‌షిప్ బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించింది. నాలుగు శక్తివంతమైన గ్యాస్ టర్బైన్లతోనడిచే ఈ యుద్ధనౌఐక గంటకు 30 నాటికల్‌మైళ్లకుపైగా వేగాన్ని అందుకుంటుంది. మోర్ముగావ్‌లో అధునాతన ఆయుధాలు, సెన్సార్లు ఉన్నాయి. ఆధునిక నిఘా రాడార్‌తోపాటు ఉపరితలంనుంచి ఉపరితలం, ఉపరితలంనుంచి గగనతలానికి క్షిపణులు ప్రయోగించవచ్చు. పోర్చుగీస్ పాలననుంచి గోవా విముక్తిపొంది 60 ఏళ్లపూర్తయిన సందర్భంగా గత ఏడాది డిసెంబరు 19న ఈ యుద్ధనౌక మొదటిసారి జలప్రవేశంచేసింది.




# ఫిఫా ప్రపంచకప్ విజేత అర్జెంటీనా

## పెనాల్టీ షూటౌట్‌లో 4-2 తేడాతో గెలుపు
## ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపెకు గోల్డెన్ బూట్

**దోహా:** హోరాహోరీగా జరిగిన ప్రపంచ ఫుట్‌బాల్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో చివరినిమిషం వరకూ కొనసాగిన ఉత్కంఠకు అర్జంటీనా తెరదించింది. పెనాల్టిషూటౌట్‌లో గోల్‌చేసి ఫ్రాన్స్‌ను ఓడించింది. అయితే ఈ మ్యాచ్ విజేతను పూర్తిగా పెనాల్టీలపైనే నిర్ణయించాల్సి వచ్చింది. అర్జెంటీనా, ఫ్రాన్స్ జట్లు రెండూ కూడా ఒక్కో గోల్‌ను అదనపు టైమ్‌లో సాధించడంతో రెంటుజట్లు సమం అయ్యాయి. 3:3గోల్స్‌తో సమంగా నిలిచాయి.

ఫ్రాన్స్‌జట్టులోని కిలియన్ ఎంబాపే తన హ్యాట్రిక్‌ను పెనాల్టికిక్‌తోనే పూర్తిచేసాడు. అదనపు టైమ్‌లో అతికొద్ది నిమిషాలు మాత్రమే మిగిలి ఉన్న సమయంలో ఎంబాపే గోల్‌చేసాడు. తర్వాత అర్జెంటీనా స్టార్ ఆటగాడు లియోనెల్ మెస్సీ తన రెండోగోల్‌ను పూర్తిచేసాడు. దీనితో అర్జంటీనా మూడు గోల్స్‌తోను ఫ్రాన్స్ రెండుగోల్స్‌తోను నిలిచాయి. మెస్సీ రెండోసారి ఇచ్చిన అదనపు టైమ్‌లో 108వ నిమిషంలో గోల్‌చేసాడు. మొదటి అదనపు సమయంలో అర్జంటీనా ఫ్రాన్స్ జట్లు 2:2తో నిలిచాయి.

ఎంబాపే మొదటిసారి సెకండాఫ్‌లో గోల్స్‌చేయడంతో రెంటుజట్లు చెరిసమం స్కోర్లతోనిలిచాయి. మరోసారి 30 నిమిషాలు అదనపు సమయం కేటాయించారు. ఈసారి కూడా 3:3తో సమంగా నిలవడంతో మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు దారితీసింది. పెనాల్టీషూటౌట్‌లో మెస్సీజట్టు నాలుగుగోల్స్‌చేస్తే ఫ్రాన్స్ రెండు గోల్స్‌మాత్రమే చేసింది. దీనితో అర్జంటీనా విశ్వవిజేతగా నిలిచింది. క్షణక్షణం ఉత్కంఠభరితంగాసాగిన ఈమ్యాచ్‌ను వీక్షించేందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ దోహాస్టేడియంకు విచ్చేసారు. ఎంబాపే గోల్‌చేసినపుడల్లా ఆయన లేచి నిలుచుని చప్పట్లతో అరవడం కనిపించింది. ఫిఫా వరల్డ్‌ఛాంపియన్‌షిప్ నెగ్గి తమ స్టార్ ఫుట్‌బాలర్ లియోనల్‌మెస్సీకి ఘనంగా వీడ్కోలుపలకాలన్న అర్జెంటీనా ధృఢసంకల్పం నెరవేరింది. ఇదే తన చివరి మ్యాచ్ అని మెస్సీ గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. విజేతగా అర్జంటీనా నిలవడంతో దోహాలోని ఫుట్‌బాల్‌స్టేడియంలో ముగింపు సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు.

## వారం - వర్జ్యం

**19-12-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
ఏకాదశి రా.10-07; చిత్త ఉ.06-45
తదుపరి స్వాతి పూర్తి
వర్జ్యం మ.12-21 ల 01-57
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. అనాథలకు ఆశ్రయమిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**మిథునం:** వివాదాలు తీవ్రమవుతాయి. సంయమనం పాటించండి.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**సింహం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**తుల:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యం.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రుణాలు మంజూరు.

**ధనుస్సు:** సొంతింటి కల నెరవేరుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**కుంభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. భూ వివాదాలు తీరుతాయి.

**మీనం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వృధా కాలక్షేపం చేస్తారు.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 551284
2nd Prize Rs.7000/- 42411
3rd Prize Rs.3500/-
06854 08195 25606 27531 38698
44540 59641 63154 90693 97205
4th Prize Rs.200/-
1923 1982 3323 3422 3771 6555 8297
9145 9230 9529
5th Prize Rs.100/-
2981 3250 3542 3641 4080 4633 5866
7640 8443 9519
6th Prize Rs.50/-
0021 1765 2881 4203 5816 7547 8819
0266 1826 2904 4303 5843 7560 9130
0280 1899 2922 4333 5962 7570 9306
0309 1919 2970 4386 6031 7622 9319
0703 1942 3112 4399 6116 7871 9456
0825 1986 3131 4418 6130 7993 9535
0961 2078 3149 4588 6217 8130 9660
1175 2240 3226 4961 6290 8156 9827
1196 2246 3559 5064 6348 8238 9855
1222 2247 3681 5233 6372 8489 9928
1225 2533 3731 5255 6537 8570
1254 2623 3750 5258 6759 8608
1290 2626 3818 5315 6795 8634
1358 2686 4006 5356 7043 8684
1367 2747 4056 5789 7312 8799

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 232528
2nd Prize Rs.7000/- 08393
3rd Prize Rs.3500/-
18426 28985 56673 61569 66233
74419 80282 85773 92948 95077
4th Prize Rs.200/-
0197 1243 3333 3398 6953 6955 7369
7522 9615 9805
5th Prize Rs.100/-
0530 2694 4494 5978 7038 7194 7319
8141 8347 8955
6th Prize Rs.50/-
0073 0962 2366 3925 6158 7109 8287
0202 1142 2416 4048 6174 7116 8512
0309 1208 2552 4344 6182 7301 8613
0506 1343 2589 4398 6210 7635 8618
0520 1357 2680 4421 6343 7756 8661
0567 1635 2903 4780 6444 7778 8984
0578 1691 3090 4839 6535 7811 9195
0608 1703 3118 4951 6539 7865 9537
0693 1799 3170 5011 6630 7936 9655
0709 1801 3263 5260 6642 7951 9702
0753 1828 3311 5299 6771 8117
0766 1877 3600 5335 6853 8128
0775 2058 3833 5558 6862 8146
0872 2260 3858 5953 6885 8228
0950 2281 3922 6038 6947 8268

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:18/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 716236
2nd Prize Rs.7000/- 93349
3rd Prize Rs.3500/-
10427 35437 45250 47266 52226
56678 59160 67560 77066 94877
4th Prize Rs.200/-
1637 3504 4197 5286 5736 8098 9118
9388 9462 9862
5th Prize Rs.100/-
1142 1788 5616 6348 7043 7339 8009
8151 9429 9852
6th Prize Rs.50/-
0233 1920 3699 5330 6244 7781 9005
0245 2004 4018 5355 6251 7874 9021
0266 2036 4061 5421 6539 7960 9069
0441 2120 4137 5430 6576 7996 9126
0473 2129 4252 5568 6740 8073 9128
0541 2144 4389 5663 6991 8166 9206
0557 2256 4465 5712 6998 8224 9467
0728 2353 4496 5777 7259 8270 9521
1108 2385 4580 5804 7322 8282 9801
1336 3009 4703 5882 7389 8334 9882
1361 3055 4754 5942 7405 8522
1394 3065 4808 5948 7511 8808
1419 3081 5190 5975 7528 8851
1600 3200 5202 6019 7535 8888
1679 3262 5300 6049 7711 8997

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 842895
2nd Prize Rs.7000/- 90006
3rd Prize Rs.3500/-
14316 17146 48349 68142 68558
69190 73340 77390 84129 89964
4th Prize Rs.200/-
0127 0435 0795 2997 4141 5256 6962
7234 9568 9706
5th Prize Rs.100/-
1075 1399 1634 3348 3517 3965 5562
7033 8662 9056
6th Prize Rs.50/-
0017 1690 3047 4001 5465 6829 8708
0104 1691 3049 4215 5640 6894 8804
0134 1766 3102 4344 5673 6920 9165
0196 1791 3111 4392 5701 7209 9209
0217 1985 3139 4593 5843 7311 9224
0230 2001 3215 4796 5964 7523 9279
0271 2204 3237 4861 6075 7572 9323
0334 2374 3251 4948 6170 7683 9400
0740 2453 3518 5040 6193 7933 9481
0807 2654 3555 5049 6250 7960 9987
1014 2656 3626 5133 6259 8123
1307 2802 3643 5257 6403 8139
1366 2902 3789 5364 6493 8525
1387 2905 3885 5377 6521 8686
1513 3020 3887 5386 6775 8691

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 676847
2nd Prize Rs.7000/- 94113
3rd Prize Rs.3500/-
01449 12195 15352 18952 22258
26978 28346 29422 32786 51199
4th Prize Rs.200/-
2552 2968 4778 4788 5697 8160 8736
9464 9546 9957
5th Prize Rs.100/-
1302 1807 2145 5117 5712 6185 7370
8803 9220 9928
6th Prize Rs.50/-
0279 2296 3445 5185 6345 7660 8863
0370 2332 3533 5227 6393 7768 9048
0416 2338 3564 5291 6495 7855 9123
0513 2382 3623 5489 6587 7901 9457
0537 2443 3704 5533 6629 8264 9570
0611 2841 3821 5549 6668 8283 9632
0738 2909 3892 5560 6693 8319 9688
0991 3011 4178 5769 6749 8366 9719
1370 3026 4287 5823 6887 8571 9796
1467 3091 4289 5869 7094 8575 9881
1476 3099 4410 5969 7224 8599
1533 3191 4474 5972 7400 8617
1705 3205 4509 6012 7440 8713
1872 3366 4556 6206 7452 8758
2002 3373 4645 6316 7462 8785

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 437619
2nd Prize Rs.7000/- 82037
3rd Prize Rs.3500/-
20469 41716 71739 72865 74810
77603 85531 89897 92067 95196
4th Prize Rs.200/-
2009 2631 3554 4400 4463 4913 5025
5745 7623 8709
5th Prize Rs.100/-
0081 1376 1598 2248 3195 3452 3493
5830 7614 9839
6th Prize Rs.50/-
0060 1073 2547 3626 5301 7075 8870
0135 1087 2607 4057 5351 7287 8881
0172 1228 2659 4111 5517 7359 8905
0180 1637 2700 4120 5567 7396 8934
0193 1903 2794 4160 5736 7486 9039
0271 1956 2824 4515 5893 7911 9332
0302 2089 2836 4545 5984 7973 9337
0464 2130 2885 4614 6041 8020 9652
0496 2151 2963 4720 6089 8124 9693
0688 2176 2979 4801 6233 8189 9929
0771 2222 3013 4884 6265 8210
0904 2270 3372 4963 6623 8243
0925 2302 3461 4970 6777 8324
0959 2472 3549 5028 6781 8436
0972 2477 3561 5128 6918 8714

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 344636
2nd Prize Rs.7000/- 51493
3rd Prize Rs.3500/-
03301 10359 45482 54622 63948
64793 71407 81705 93678 95270
4th Prize Rs.200/-
0193 1161 1243 1492 3211 5160 5548
5712 6333 7374
5th Prize Rs.100/-
0391 0697 0960 2410 2633 2928 3199
7077 8822 9480
6th Prize Rs.50/-
0011 1679 2961 4201 5844 7542 8891
0249 1874 3017 4326 5932 7573 8955
0273 2041 3256 4327 6130 7628 9014
0374 2196 3283 4488 6516 7673 9199
0540 2203 3328 4558 6550 7676 9303
0619 2215 3362 4629 6711 7805 9399
0838 2228 3546 4767 6804 7902 9492
0880 2261 3566 4792 6871 8023 9725
0906 2622 3606 4940 6950 8072 9812
1170 2690 3656 5007 6987 8148 9900
1314 2693 3712 5409 7155 8297
1405 2790 3739 5419 7255 8734
1443 2826 3998 5542 7283 8749
1633 2839 4143 5753 7309 8825
1650 2912 4146 5806 7450 8826

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 926267
2nd Prize Rs.7000/- 89069
3rd Prize Rs.3500/-
05369 16926 19181 32722 43913
47360 54485 59268 60829 66601
4th Prize Rs.200/-
1334 1342 2357 4025 4075 7997 8147
9510 9753 9842
5th Prize Rs.100/-
0009 0773 1814 2933 3924 4837 5589
6843 8566 8678
6th Prize Rs.50/-
0047 1912 3228 4975 6365 7392 9041
0186 2068 3289 4993 6430 7425 9113
0203 2075 3324 5025 6533 7444 9172
0292 2179 3507 5223 6624 7552 9220
0360 2225 3850 5617 6810 7752 9275
0417 2452 3922 5782 6862 7803 9424
0441 2514 3933 5812 6865 8243 9556
0695 2518 4256 5891 7047 8289 9570
0913 2544 4313 6093 7066 8403 9776
0948 2570 4433 6112 7085 8557 9906
1214 2579 4584 6151 7155 8558
1561 2581 4633 6209 7206 8631
1618 2935 4658 6224 7209 8654
1640 3019 4726 6315 7328 8749
1715 3053 4768 6329 7363 9013

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 928309
2nd Prize Rs.7000/- 35528
3rd Prize Rs.3500/-
11592 11851 12599 28399 41486
50957 55726 77902 78491 95763
4th Prize Rs.200/-
0742 1153 1249 1396 3287 3907 5175
5669 8225 9509
5th Prize Rs.100/-
1094 1116 1813 2441 4757 6492 7649
7974 8709 9525
6th Prize Rs.50/-
0033 1763 4340 5075 6427 8067 8874
0229 1907 4365 5152 6522 8149 8879
0600 2082 4402 5326 6608 8165 8887
0773 2166 4443 5649 6610 8244 9053
0819 2346 4545 5856 6715 8285 9156
0909 2589 4558 5867 6816 8301 9329
0977 2676 4566 5911 6854 8359 9338
1142 2962 4695 6100 6978 8392 9358
1200 3543 4702 6197 7163 8420 9554
1263 3861 4715 6225 7204 8555 9997
1404 3862 4732 6247 7296 8616
1510 3962 4864 6298 7541 8665
1595 3993 4892 6351 7583 8693
1633 4134 4936 6384 7756 8702
1679 4253 4944 6393 7757 8810

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 652630
2nd Prize Rs.7000/- 42200
3rd Prize Rs.3500/-
10329 16909 19429 20922 26528
31176 63196 71762 84066 88014
4th Prize Rs.200/-
0143 0641 0747 0976 1618 1640 2307
2725 2947 3183
5th Prize Rs.100/-
0726 2653 2801 2858 3214 3862 5560
7153 7518 8362
6th Prize Rs.50/-
0235 1373 2700 3755 5444 7081 8836
0347 1549 2805 3763 5499 7527 9102
0443 1686 3001 3799 5513 7625 9413
0485 1787 3003 3973 5649 7695 9443
0623 1794 3012 4431 5974 7857 9486
0682 1961 3065 4470 6153 7929 9660
0707 1984 3114 4503 6169 8037 9678
0720 2132 3137 4537 6207 8128 9804
0787 2299 3208 4550 6234 8143 9814
0907 2354 3268 4576 6287 8254 9825
1013 2393 3276 4629 6408 8287
1192 2427 3370 4744 6441 8289
1226 2520 3589 4751 6449 8316
1265 2581 3744 5167 6492 8326
1314 2693 3746 5177 6815 8342

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 948969
2nd Prize Rs.7000/- 83624
3rd Prize Rs.3500/-
15266 26190 26925 37454 48636
59509 61301 72764 83928 94502
4th Prize Rs.200/-
1113 1522 1556 3040 4473 5252 6110
6688 7097 7363
5th Prize Rs.100/-
0567 0979 2083 2869 2875 3244 4230
5339 5579 8928
6th Prize Rs.50/-
0001 1640 3174 4713 6044 8054 9120
0155 1727 3231 4778 6331 8099 9156
0477 1856 3269 4873 6474 8225 9176
0523 1859 3320 5049 6565 8230 9409
0683 1895 3510 5117 6801 8255 9555
0715 2089 3686 5366 6821 8382 9592
0828 2233 3718 5486 6847 8429 9662
0830 2279 3752 5582 6849 8470 9731
0850 2398 3833 5609 6899 8499 9862
0985 2811 3942 5763 6941 8560 9981
1157 2913 4094 5841 7059 8681
1234 2952 4216 5872 7116 8715
1286 2995 4358 5916 7199 8863
1569 3041 4571 5918 7265 8917
1637 3110 4662 6009 7457 9009

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 371421
2nd Prize Rs.7000/- 93834
3rd Prize Rs.3500/-
14503 25102 36780 47604 58249
69393 71717 82432 93677 93902
4th Prize Rs.200/-
0271 0382 0957 1756 4601 4809 5513
6372 6660 8497
5th Prize Rs.100/-
1662 2112 4780 6783 7348 8162 8226
9105 9108 9363
6th Prize Rs.50/-
0019 1496 3469 4680 6407 8053 9308
0042 1595 3509 4849 6408 8055 9374
0205 1800 3538 5320 6518 8064 9668
0299 1886 3613 5352 6610 8186 9694
0428 1973 3627 5429 7140 8239 9766
0490 1985 3630 5446 7143 8244 9814
0545 2196 3647 5746 7151 8327 9840
0804 2340 3680 5781 7168 8352 9847
0993 2493 3755 5891 7402 8479 9925
1010 2710 3861 5911 7469 8737 9928
1129 2824 4194 5960 7534 8957
1232 2960 4205 6211 7709 9064
1370 2986 4423 6231 7798 9125
1382 3046 4525 6270 7896 9165
1435 3406 4679 6323 7996 9272



ఆదివారం రాజస్థాన్‌లోని దౌసాలో రాహుల్ భారత్ జోడో యాత్ర దృశ్యం

# దౌసానుంచి కొనసాగిన రాహుల్ భారత్‌జోడో యాత్ర

**దౌసా, డిసెంబరు 18:** ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్ గాంధీచేపట్టిన భారత్‌జోడోయాత్ర రాజస్థాన్‌లోని దౌసానుంచి ప్రారంభం అయింది. రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లోత్ ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మరోసీనియర్‌నాయకుడు మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్‌కూడా కాంగ్రెస్ మాజీ చీఫ్ వెంట పక్కపక్కనే నడిచారు. కలాఖో వద్ద ఉదయం 8గంటలకే యాత్రనుప్రారంభించారు. ఉదయంనుంచే యాత్రలో రాహుల్‌కు అభివాదం తెలిపేందుకు వందలాదిమంది అక్కడకు చేరుకున్నారు.

కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్‌లు ఇరువురూ కలిసి సోమవారం ఆల్వార్‌లో ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తారు. సెప్టెంబరు 7వ తేదీ కన్యాకుమారిలో ప్రారంభించిన ఈ ర్యాలీ ఎనిమిది రాష్ట్రాలమీదుగా రాజస్థాన్‌లో కొనసాగుతోంది. తమిళ నాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో పూర్తిచేసి ఇపుడు రాజస్థాన్‌లో నడుస్తోంది. గత శుక్రవారంనాటికి వందరోజులు పూర్తిచేసుకున్న జోడోయాత్రకు ప్రజలనుంచి పార్టీకేడర్ నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈనెల 24వ తేదీ యాత్ర ఢిల్లీకి చేరుతుంది. ఆ తర్వాత ఎనిమిదిరోజుల పాటు బ్రేక్ ఇచ్చి తర్వాత ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ చివరిగా జమ్ముకాశ్మీర్‌లోనిర్వహించే యాత్రతో భారత్ జోడోయాత్ర ముగుస్తుంది.

# 28 నుంచి 'రైతుబంధు'

≫ పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ అనుకూల కార్యాచరణ దేశానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా... దేశంలో వ్యవసాయ రంగ నమూనా మార్పునకు దారి తీసిందని తెలిపింది. ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ అనుకూల,దార్శనిక నిర్ణయాలు ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపాయని పేర్కొంది. దేశ రైతాంగ సంక్షేమం, వ్యవసాయ ప్రగతికి బాటలు వేసే దిశగా ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు,కేంద్రాన్ని ప్రభావితం చేస్తున్నాయని తెలిపింది. ఈ సందర్భంగా వివిధ రూపాల్లో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన రూ.40వేల కోట్లు రాకుండా కేంద్రం తొక్కిపెట్టిందని సర్కార్ ఆరోపించింది. రాష్ట్రానికి రావాల్సి నిధులును ఇవ్వకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తూ తెలంగాణ రైతులు,ప్రజలను కష్టాల పాలు చేయాలని కేంద్రం చూస్తోందని ఆక్షేపించింది. కేంద్రం ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా... తెలంగాణ రైతుల సంక్షేమం, వ్యవసాయరంగ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా రైతులకు రైతుబంధు నిధులను టంచనుగా విడుదుల చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎలాంటి కోతలు లేకుండా, రైతులందరికీ పూర్తి స్థాయిలో సకాలంలో రైతుబంధు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ముఖ్యమంత్రి కెసిఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిఎం కెసిఆర్ తీసుకున్న ఈ నిర్ణయం... రైతాంగం,వ్యవసాయం పట్ల సిఎం కెసిఆర్ పాలనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు.

# 'కరెంటు' భారం!

≫ నుండి 2020-21 ఆర్థిక సంవత్సరాల వరకూ అంటే 15ఏళ్ల నాటి చార్జీలను ఇప్పుడు వినియోగదారుల నుండి వసూలు చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు రంగంసిద్ధం చేస్తున్నాయి. ఈ మేరకు ప్రజలపై దాదాపు 16 వేల కోట్ల రూపాయల మేర భారం వేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ భారాన్ని అంతా ఒకే సారి మోపితే ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశ్యంతో ఈ మొత్తం సొమ్మును దశల వారీగా వసూలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం 4 వేల కోట్ల రూపాయల మేర వినియోగదారులపై బాదుడు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదనలు సమర్పిం చాయి. దీనిపై జనవరి 18వ తేదీన బహిరంగ విచారణ జరపాలని విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయించింది.

## బాసర త్రిపుల్ ఐటి విద్యార్థి ఆత్మహత్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్18:** బాసరలో త్రిబుల్ ఐటీ చదువుతున్న బాను ప్రసాద్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం సాయంత్రం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. బానుప్రసాద్ ట్రిపుల్ ఐటీలో పీయుసి-2 చదువుతున్నాడు. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీలు

## ఉత్తర్వులు జారీ చేసిన నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్18:** ప్రతి విద్యాసంస్థల్లోనూ మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీ ఏర్పాటు చేయాలని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 5 జోన్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తూర్పు మండల పరిధిలోని 55 డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఐదుగురికి తగ్గకుండా సభ్యులతో కమిటీలు వేశారు. అందులో కాలేజీకి చెందిన ఇద్దరు అధ్యాపకులతో పాటు,ముగ్గురు విద్యార్థులుంటారు. కాలేజీల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించేలా నియమావళి రూపొందించారు. ఎవరైనా విద్యార్థి మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తెలియగానే వెంటనే కమిటీ దృష్టికి తీసుకెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా డ్రగ్స్ వినియోగాన్ని ఆదిలోనే అడ్డుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడికి గురై,హోదాగా భావించి,మాదక ద్రవ్యాల బారిన పడే వాళ్లు క్రమంగా అందుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వైద్యులు చెబుతున్నారు. పాఠశాలల్లోనూ మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీలు వేయించేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వాటి వల్ల కలిగే నష్టాలపై పాఠశాల దశ నుంచే విద్యార్థులకు అవగాహన ఉంటే ఆశించిన ఫలితాలుంటాయని భావిస్తున్నారు.



ఘట్‌కేసర్‌లో ఆదివారం రాత్రి జరిగిన క్రిస్‌మస్ వేడుకల్లో మాట్లాడుతున్న కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

# అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

=**ఘట్‌కేసర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** సర్వమతాల ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ కరీంగూడ రోడ్డులోని లక్ష్మీగార్డెన్‌లో ఆదివారం రాత్రి జరిగిన మెగా క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిసిడబ్ల్యుఎజిఎం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు తినిపించారు. మంత్రి మాట్లాడుతూ క్రిస్‌మస్ సందర్భంగా ప్రభుత్వం పేద క్రైస్తవులకు పండగ కానుకలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈసందర్భంగా మంత్రిని క్రైస్తవ మత పెద్దలు శాలువాతో సన్మానించారు. క్రిస్‌మస్ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, సల్లూరి నాగజ్యోతి, కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపానిధి, మైసమ్మగుట్ట ట్రస్ట్‌బోర్డు డైరక్టర్ కందకట్ల పద్మారెడ్డి, మాజీ సర్పంచులు కనపాల పెర్సీబాయి, కనపాల రాజేశ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ ఉపసర్పంచ్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోకాయుక్త పరిధిలోకి సిఎం, కేబినెట్ మంత్రులు

## మహారాష్ట్ర కేబినెట్‌లో అన్నాహజారే సిఫారసులు ఆమోదం

**ముంబయి, డిసెంబరు 17:** మహారాష్ట్ర ప్రభుత్వం కొత్తగా లోక్‌పాల్‌చట్టాన్ని రాష్ట్రంలో అమలుచేస్తోంది. ముఖ్యమంత్రి, రాష్ట్రకేబినెట్‌ను కూడా లోకాయుక్త పరిధిలోనికి చేర్చింది. సామాజిక కార్యకర్త అన్నాహజారే చేసిన సిఫారసులను ప్రభుత్వం అన్నింటినీ ఆమోదించింది. అన్నా హజారే కమిటీ



సిఫారసులప్రకారంచూస్తే లోకాయుక్తను లోక్‌పాల్‌కు సమాంతర వ్యవస్థగా మహారాష్ట్రలో అమలుచేయాలని నిర్ణయించారు. ఈ సిఫారసులను నాగ్‌పూర్‌లో జరిగే కేబినెట్‌సమావేశంలో ఆమోదించారు. ప్రభుత్వాన్ని పూర్తి పారదర్శకంగా ముందుకునడిపిస్తామని అన్నారు. అవినీతిరహిత రాష్ట్రంగా మహారాష్ట్రను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే పేర్కొన్నారు. అందువల్లనే లోకాయుక్త చట్టాన్ని రాష్ట్రంలో అమలుచేస్తున్నట్లు తెలిపారు. లోక్‌పాల్ వ్యవస్థను లోక్‌పాల్ లోకాయుక్త చట్టం 2013 పరిధిలో ఏర్పాటుచేసారు. ప్రజాజీవితంలో ఉన్నవారిపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారణచేసేందుకు ఈచట్టం ఏర్పాయింది. అసెంబ్లీ శీతాకాలసమావేశాల్లోనే ఈ లోక్‌పాల్ బిల్లును ప్రవేశపెడతామని, సామాజిక కార్యకర్త అన్నాహజారే ప్యానెల్ ఇచ్చిన సిఫారసులను పూర్తిగా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. లోకాయుక్తకు హైకోర్టు రిటైర్డ్ చీఫ్‌జస్టిస్ లేదా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి చీఫ్‌గా వ్యవహరిస్తారన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్‌సైతం లోకాయుక్తపరిధిలోకి వస్తారని ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు.

# వైద్య రంగంలో పలు కీలక సంస్కరణలు

## ● కేంద్ర సహాయమంత్రి మన్సుఖ్ మాండవీయ

**బీబీనగర్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు పలు కీలక సంస్కరణలు తీసుకువచ్చిందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి మాన్సుఖ్ మాండవీయ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఏయిమ్స్‌లో ఆజాదికి అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ సంజీవినీ, క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ టెలీకాన్సిలెన్సి అందుబాటులోకి వచ్చిందని హెల్త్ సెక్టార్‌లో డిజిటల్ సేవలు వినియోగించడం ద్వారా రోగి సమస్త సమాచారం వైద్యులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో డాక్టర్లు, నర్సులు వాళ్ల కుటుంబాలను వదిలేసి దేశప్రజల కోసం వైద్యసేవలు అందించారని ప్రశంసించారు. వైద్యరంగంలో మోడి హయాంలోనే నూతన సంస్కరణలు వచ్చాయని అన్నారు. గతంలో దేశంలో 45 వేల వైద్య సీట్లు ఉండగా ప్రస్తుతం 97 వైద్య సీట్లకు పెరిగాయన్నారు. గతంలో 300లకుపైగా వైద్య కళాశాలలు ఉండగా మోడి ప్రభుత్వం 600లకు పైగా కళాశాలలు ఏర్పడ్డాయని అన్నారు. సమాజంలో వైద్యుని పాత్ర చాలా గొప్పదని ఒకదేశం అభివృద్ధి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజల ఆరోగ్యంపై ఆదారపడి ఉంటుందన్నారు. పేషెంట్‌వేర్‌ను డిజిటలైజ్ చేయడంలో బీబీనగర్ ఎయిమ్స్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఆరోగ్య సంరక్షణ ద్వారా దేశాన్ని మంరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా వైద్యులు కృషి చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అనేవి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన చొరవ అన్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏయిమ్స్‌లో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో నిధులను విడుదల చేయడంలో జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఇటీవల ప్రధాని మోడిని కలిసి ఏయిమ్స్ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. బీబీనగర్ ఏయిమ్స్‌ను దేశంలోనే నెం.1 చేయాలని ఏయిమ్స్ అధికారులకు కోరారు. గత రెండు సంవత్సరాలుగా అకాడమీ రీసర్చ్ రోగులకు వైద్యసేవలు అందించడంలో ఏయిమ్స్ దూసుకుపోతుందని ఏయిమ్స్ పనితీరును ఆయన అభినందించారు. కేంద్ర ఆరోగ్య సహాయమంత్రి మన్సుఖ్ మాండ వీయ ముందుగా వైద్యవిద్యార్థులు, అధ్యాపకులు, నివాసితులతో మాట్లాడారు. అనంతరం ఏయిమ్స్ ఆవరణలో గల రెయింబో పార్కులో మొక్కలు నాటారు. వీరితో పాటు కొత్తగా చేరిన ఎంబిబిఎస్



విద్యార్థులు 101 మూలికామొక్కలు నాటారు. అనంతరం ఏయిమ్స్ ప్రాజెక్ట నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి ఏయిమ్స్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ బాటియా, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్‌నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# సౌర, పవన విద్యుత్‌కు ప్రాధాన్యత

**ట్రాన్స్‌మిషన్ చార్జీల మాఫీ**

**500 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం**

**కొత్త విద్యుత్ ప్రాజెక్టులకు అందలం**

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** దేశంలో ఖనిజేతర ఎనర్జీ ఆధారిత వనరుల ద్వారా 500 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్రం ప్రతిష్టాత్మకమైన ప్రణాళికను రూపొందించింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించించిన వివరాల ప్రకారం ప్రధానంగా కొత్త జల విద్యుత్ ప్రాజెక్టుల కోసం 18 ఏళ్ల పాటు వీలింగ విద్యుత్‌పై అంతరాష్ట్ర ట్రాన్స్‌మిషన్ చార్జీలను మాఫీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే సౌర (సోలార్), పవన (విండ్) విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు రుణాల మాఫీ అందుబాటులో ఉంది. ఈ ప్రణాళికలో భాగంగా వచ్చే 2030 సంవత్సరం నాటికి నాన్ ఫాసిల్ ఎనర్జీ (ఖనిజేతర ఎనర్జీ) ఆధారిత వనరుల నుండి 500 గిగావాట్ల ఉత్పత్తి సమర్థ్యం కలిగి ఉండాలని అందులో స్పష్టం చేసింది.

పునరుత్పాదక ఇంధన వనరుల నుండి విద్యుత్ అవసరాన్ని సాధించేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్త జల విద్యుత్ ప్రాజెక్టుల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రసారంపై ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టిఎస్) చార్జీలను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు సైతం జారీ చేసింది. అంతంత మాత్రంగా ఉండే సౌర, పవన విద్యుత్‌ను ఏకీకృతం చేయడానికి జల విద్యుత్ ప్రాజెక్టులు అవసరమని తెలిపింది. అయితే సౌర, పవన్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అందించిన అంతరాష్ట్ర ప్రసార చార్జీల మినహాయింపును జల విద్యుత్ ప్రాజక్టులకు విస్తరించ లేదు. ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికి, హైడ్రో ప్రాజెక్టులకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ను అందించడానికి ఇక నుండి కొత్త జల విద్యుత్ ప్రాజెక్టులకు ఐఎస్‌టిఎస్ (ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం) చార్జీల మినహాయింపును సైతం పొడిగించాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ నేపధ్యంలో చేపట్టే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణం పనులు మంజూరు చేయడంతోపాటు, వాటికి సంబంధించి 2025 జూన్ 30వ తేదీ నాటికి లేదా అంతకు ముందు వరకూ విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) కుదుర్చుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అయితే 2025 జూన్ 30వ తేదీ తర్వాత నిర్మాణ పనులు మంజూరు చేయబడిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు పిపిఎ విషయంలో సంబంధిత ప్లాంట్ల నుండి విద్యుత్ ప్రసారం కోసం ఐఎస్‌టిఎస్ చార్జీలు వివిధ దశలలో ఉన్న వాటికి నిర్ణీత విధంగా వసూలు చేయబడతాయని స్పష్టంగా పేర్కొంది.

కాగా పనులు మంజూరు చేయబడిన మరియు పిపిఎలు 2025 జూన్ 30కు జూలై 1వ తేదీకి మధ్య సంతకం చేయబడిన జల విద్యుత్ ప్రాజెక్టుల కోసం 25 శాతం వరకూ అంతరాష్ట్ర విద్యుత్ ప్రసార చార్జీలు వసూలు చేయబడతాయి. అదే విధంగా 2026 జూలై 1 నుండి 2027 జూలై 1వ తేదీ మధ్య కాలంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణ పనులు మంజూరు చేయబడి, విద్యుత్ సరఫరాకై పిపిఎ సంతకాలు చేయబడిన ప్రాజెక్టులకు 50 శాతం, 2028 జూన్ 30వ తేదీ వరకూ అయితే 75 శాతం చొప్పున ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ చార్జీలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా 2028 జూలై 1వ తేదీ నుండి హైడ్రో విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు 100 శాతం ఐఎస్‌టిఎస్ చార్జీలు వర్తిస్తాయని ప్రణాళికలో పేర్కొంది. ఇక జల విద్యుత్ కేంద్రాలను ప్రారంభించిన తేదీ నుండి 18 సంవత్సరాల కాలానికి రుణాల మాఫీ, రాయితీ చార్జీలు వర్తించనున్నాయి. ఈ మాఫీ అంతరాష్ట్ర చార్జీలకు మాత్రమే అనుమతించబడుతుందని, నష్టాలకు మాత్రం కాదని తేల్చిచెప్పింది. ఈ నూతన ప్రణాళికకు సంబంధించి వివరాలను ఇప్పటికే రాష్ట్రాలకు పంపినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలియచేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో నిలిచిన పౌష్టికాహారం

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం పూర్తి స్థాయిలో సరఫరా కావడం లేదు. పౌష్టికాహారం కింద ప్రధానంగా కంది పప్పు సరఫరా నిలిచిపోయింది. కొందరు ఐసిడిఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారానికి దూరమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రాలకు పాలు, కోడిగుడ్లు, నిత్యావసర వస్తువులు సరఫరా అవుతున్నాయా లేదా అనేదానిపై కొందరు అధికారులు తగిన శ్రద్ధ తీసుకోవడం లేదు. ఫలితంగా పలు అంగన్వాడీ కేంద్రాల్లో గత రెండు నెలలుగా కంది పప్పు సరఫరా నిలిచిపోయిందని సంబంధిత సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే టీచర్లు, ఆయాలు తమ సొంత డబ్బులతో వేరే పప్పులు తీసుకొచ్చి అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్నారు. ఈ విధంగానే భద్రాచలం తదితర ప్రాంతాల్లో కందిపప్పు సరఫరా చేసేందుకు టెండర్ల ద్వారా కాంట్రాక్టు పొందినా సకాలంలో అందించ లేకపోతున్నట్లు పలువురు చెబుతున్నారు. దీంతో రోజూ అంగన్వాడీ కేంద్రాల్లో టమాటా పప్పు, ఆకుకూర పప్పు, దోసకాయ పప్పు ఇలా ఎదో ఒక రూపంలో పప్పు వండి పెట్టాల్సి ఉండగా, సరఫరా బంద్ కావడంతో పలు కేంద్రాల్లో పౌష్టికాహారం అందడం లేదని అంటున్నారు.



# ప్రారంభోత్సవానికి ముందే కూలిపోయిన గండక్ నది వంతెన

**పాట్నా,డిసెంబరు 18:** రాష్ట్రంలోని బెగూసరాయ్‌వద్ద గండకి నదిపై కొత్తగా నిర్మించిన వంతెన ప్రారంభోత్సవానికి ముందే కూలిపోయింది. రూ.13 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ వంటెన గండక్ నదిపై 206 మీటర్ల పొడవున నిర్మించారు. వంతెన ముందుభాగం ఆదివారం ఆకస్మికంగా కుప్పకూలిపోవడంతో పరిసరవాసులు ఆందోళన చెందారు. ముఖ్యమంత్రి నాబార్డ్ పథకం కింద ఈ వంతెనను నిర్మించారు. వంతెనకు అనుసంధానంగా రోడ్డుమార్గం లేకపోవడంతో ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ఇటీవలే వంతెన ముందుభాగంలో పగుళ్లను కూడా గుర్తించారు. ఆ తర్వాత ఈ పగుళ్లపై అధికారులకు లేఖలు కూడా రాసారు. 2016లో ప్రారంభించిన ఈ వంతెన నిర్మాణం 2017లో పూర్తిచేసారు. సర్వీసురోడ్డు లేకపోవడంవల్ల ఈ వంతెనపై ట్రాఫిక్ రాకపోకలు అనుమతించలేదు. ఆకృతి తోలా చౌకీ, బిషన్‌పూర్ మద్య ఈ వంతెనను నిర్మించారు. అహోక్ గండక్‌ఘాట్‌వైపు ఈ వంతెన ముందుభాగం ఉంది. గతనెలలోనే ఒక కార్మికుడు మృతిచెందాడు. బీహార్‌లోని నలందా జిల్లాలో ఒక నిర్మాణంలో ఉన్న వంతెన కూలి కార్మికుడు చనిపోయారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కార్మికుడి మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## నాపై ఆరోపణలను బిజెపి నాయకులు రుజువుచేస్తే

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: పైలట్ రోహిత్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 18, ప్రభాతవార్త:** బిజెపి నాయకులు తనపై చేస్తున్న ఆరోపణలను రుజువుచేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయటానికి తాను సిద్దంగా ఉన్నానని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం వద్ద శనివారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌కు సవాళ్లు విసిరిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రెండోరోజు ఆదివారం కూడ భాగ్య లక్ష్మీ మందిరానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ నా సవాల్‌ను స్వీకరించ లేదని, బండి సంజయ్ చేసిన ఆరోపణలు తప్పుని ప్రజలకు అర్థం అయ్యిందని ఆయన తెలియజేశారు. బిజెపి నాయకులు అధికారి దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, బండి సంజయ్ మతం పేరుతో రెచ్చ గొడుతూ యువతని తప్పుతోవ పట్టిస్తున్నాడని ఆయన తెలిపారు. బిజెపి నాయకులకు అబద్దాలు చెప్పటం అబద్దంగా మారిందని, ఇడి, సిబిఐ, ఐటిలను బిజెపి నాయకులు వాడుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ఈడి నోటీసుల విషయంలో న్యాయవాదులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే రఘునందన్ ఒక పెద్ద సుద్ద పూస అని పఠాన్ చెరులో పరిశ్రమల నుంచి వసూళ్ల చేయలేదా వందల కోట్లకు ఎలా ఎదిగారని అన్ని ఆయన ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో నిర్మాతలు, నటీ నటులు తరుపున రఘునందన్ ఒకల్తా పుచ్చుకోలేదా ఒట్టి సుద్ద పూసవా అని ఆయన విమర్శించారు. బండి సంజయ్, రఘునందన్‌లు నాపై చేస్తున్న ఆరోపణలకు ఎక్కడికి రమ్మన్న వస్తాను. వేముల వాడ లేదా తాండూరు బద్రేశ్వర స్వామి దేవాలయాలకు మీరు వచ్చిన నేను అందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో బిఆర్‌ఎస్ రాబోతున్నదని, బిఆర్‌ఎస్‌తోనే భారత దేశం అన్ని రంగాలలోను అభివృద్ధి సాధ్యమ వుతుందని ఆయన ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం వద్ద మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

# అర్ధరాత్రి 1 గం. దాకా న్యూఇయర్ వేడుకలకు అనుమతి

**డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి దొరికితే**

**రూ.10,000 జరిమానా**

**వేడుకల్లో శబ్దతీవ్రత 45 డెసిబెల్స్ మించకూడదు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** న్యూ ఇయర్ వచ్చేస్తోంది. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు నగర ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇందుకు తగ్గట్లుగానే ప్రత్యేకంగా వేడుకల కోసం నిర్వాహకులు, యాజమాన్యాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. అయితే నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు డిసెంబర్ 31/జనవరి 1, 2023 అర్ధరాత్రి న్యూ ఇయర్ వేడుకలకు హైదరాబాద్ పోలీసులు నిబంధనలు విధించారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదివారం త్రీస్టార్, అంతకు మించిన స్టార్స్ ఉన్న హోటల్స్, క్లబ్స్, పబ్స్ యాజమాన్యాలకు మార్గదర్శకాలు జారీ చేశారు. అర్ధరాత్రి 1:00 గంట వరకు ఈవెంట్స్/ప్రోగ్రామ్స్ నిర్వహించే త్రీస్టార్స్, ఆపైన స్టార్స్ ఉన్న హోటల్స్, క్లబ్స్, పబ్స్ మేనేజ్‌మెంట్ అనుమతి కోసం దరఖాస్తు పెట్టుకోవాలి, అది కూడా అడ్వాన్స్‌గా అంటే కనీసం 10 రోజుల ముందే దరఖాస్తు పెట్టుకోవాలి. ఏపీ పబ్లిక్ సేఫ్టీ(మెజర్స్) ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2013 ప్రకారం ఆర్గనైజర్లు సీసీటీవీ కెమెరాలను రికార్డింగ్ సదుపాయాలతో ఏర్పాటు చేయాలి. వాటిని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో ఏర్పాటు చేయాలి. ఎపార్కింగ్ ప్రదేశాలలో కూడా సీసీటీవీలను ఏర్పాటు చేయాలి. దుస్తులు, డ్యాన్స్‌లు, ఉపయోగించే పదాలు డీసెంట్‌గా, మర్యాదపూర్వకంగా ఉండేలా నిర్వాహకులు చూడాలి. కార్యక్రమాలలో ఎలాంటి అశ్లీత, దిగంబరత్వానికి తావివ్వకూడదు. ధ్వని స్థాయి(సౌండ్ లెవల్స్) 45 డెసిబెల్స్ లేక అంతకన్నా తక్కువ ఉండేలా చూడాలని పోలీసులు పేర్కొన్నారు. మారణాయుధాలను వేడుకల ప్రాంతాల్లోకి అనుమతించకూడదని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలని సూచించారు. ఈవెంట్లు జరిగే ప్రదేశాల్లో పటాసులు అనుమతించరాదని ఆర్గనైజర్లను హెచ్చరించారు. కెపాసిటీకి మించి పాసులు, టిక్కెట్లు, కూపన్లు నిర్వాహకులు ఇవ్వరాదు, కెపాసిటీకి మించి ఇస్తే అది శాంతి, భద్రతల సమస్యగా మారే అవకాశం ఉంటుంది. ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లను ఆర్గనైజర్లు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. తద్వారా ట్రాఫిక్ ఫ్లోకు అంతరాయం ఏర్పడకుండా చూడాలి. పబ్స్, బార్స్‌లో జంటలకు ఏర్పాటు చేసిన ప్రోగ్రామ్‌లలో మైనర్లను అనుమతించకూడదు. ప్రోగ్రామ్స్ ఆర్గనైజర్లు ఎవరినీ డ్రగ్స్, నార్కోటిక్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ వంటివి తీసుకోవడానికి అనుమతించరాదు. ఒకవేళ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. ప్రాంగణంలో పార్కింగ్ పద్దతి ప్రకారం జరిగేలా చూడాలి. ఎక్సైజ్ శాఖ అనుమతించిన సమయం తర్వాత ఎవరికీ మద్యపానీయాలు ఇవ్వకూడదు. బాగా తాగి మత్తులో ఉండే వ్యక్తులు సురక్షితంగా వారి గమ్యస్థానానికి వెళ్లేందుకు డ్రైవర్లు/క్యాబ్స్ ఏర్పాటు చేయాలి. టాపాసులు కాల్చేలా, ప్రదర్శించేలా ఎవరినీ అనుమతించరాదు. జిల్లా ఫైర్ ఆఫీసర్/రీజియల్ ఫైర్ ఆఫీసర్ సూచనలను పాటించాలి. ఏదైనా నష్టం, న్యూసెన్స్ వంటివి జరిగి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగితే దరఖాస్తు చేసుకున్న సంస్థే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మోటారు వాహనాల చట్టం 185వ సెక్షన్ ప్రకారం మద్యం తాగి వాహనాలు నడిపించడం నేరం. అనుమతించిన అల్కాహాల్ పరిమితి 30 మిగ్రా./100 మిగ్రా. అనగా 30 మైక్రోగాములు/100 మిల్లీగ్రాముల మేరకే అనుమతి ఉంది. బ్రీత్ అనలైజర్స్‌లో ఆ పరిమితికి మించి రికార్డయితే అది చట్ట ఉల్లంఘన కిందే లెక్క. ఎవరైనా తాగిన మత్తులో వాహనం నడుపుతూ దొరికితే వారి వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుంది. అది కూడా తాత్కాలిక కస్టడీలోకి తీసుకుంటారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్‌కు రూ.10000 లేక 6 నెలల జైలు శిక్ష ఉంటుంది. నియమాలు ఉల్లంఘించిన వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను 3 నెలలు, అంతకు మించి లేక శాశ్వతంగా సస్పెండ్ చేయొచ్చునని తెలిపారు. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తొలగించరాదు, శబ్దకాలుష్యం లేకుండా చూడాలి. ఓవర్‌స్పీడ్ డ్రైవింగ్ చేసేవారిని మోటారు వాహన చట్టం 183,184 సెక్షన్ల కింద శిక్షిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషరేట్ తెలిపింది.



## హిజాబ్ వ్యతిరేక ఆందోళనకు మద్దతు తెలిపిన

# ఆస్కార్ అవార్డు నటి తరనేహ్

## అరెస్ట్ చేసిన ఇరాన్ ప్రభుత్వం

**టెహ్రాన్, డిసెంబరు 18:** ఇరాన్‌లో హిజాబ్ వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొంటున్న వారితో పాటు వారికి మద్దతు తెలుపుతున్న వారిపైనా ఉక్కుపాదం మోపుతోంది అక్కడి ప్రభుత్వం. ఇప్పటికే వందల మందిని అరెస్ట్ చేసి జైళ్లలో వేసింది. పలువురిని బహిరంగంగానే ఉరి తీసిన సంఘటనలు, ఉన్నాయి. తాజాగా హిజాబ్ వ్యతిరేక ఆందోళనలకు మద్దతు తెలిపినందుకు ప్రముఖ సినీ నటి, ఆస్కార్ అవార్డు గెలుచుకున్న మూవీలో నటించిన తరనేహ్ అలిదూస్తి (38)ను అరెస్ట్ చేసింది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ అల్లర్లు సృష్టించేందుకు కారణమవుతున్నారన్న ఆరోపణలతో ఈ చర్యలు తీసుకున్నట్లు తస్నిమ్ న్యూస్ నివేదించింది. 2016లో ఆస్కార్ అవార్డు అందుకున్న ద సేల్స్‌మాన్ ద్వారా నటి తరనేహ్ అలిదూస్తి అందరి దృష్టిని ఆకర్షించారు. డిసెంబరు 8న హిజాబ్ వ్యతిరేక ఆందోళనలకు మద్దతు తెలుపుతున్నట్లు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు అలిదూస్తి. అదే రోజు మొహ్‌సెన్ షేకారి (23) అనే యువకుడిని ఇరాన్ బహిరంగంగానే ఉరి తీయటం ప్రాధాన్యం సంతరించుకుంది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. మీరు మౌనంగా ఉండడం అంటే అణచివేత, అణచివేతదారులకు మద్దతుగా నిలిచినట్లే. ఇలాంటి రక్తపాతాన్ని చూసి ఎలాంటి చర్యలు తీసుకోని అంతర్జాతీయ సంస్థలు ఉండడం మానవత్వానికి అవమానకరం అని రాసుకొచ్చారు నటి తరనేహ్ అలిదూస్తి. టీనేజ్ నుంచి ఇరాన్ సినిమాలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు నటి తరనేహ్ అలిదూస్తి. ఇటీవల విడుదలైన లైలా బ్రదర్స్ అనే సినిమాలో నటించారు. ఆ మూవీ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు.

వార్త


మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.

–బాబా సాహెబ్

# పుతిన్‌లో పెరుగుతున్న 'అణు'కాంక్ష!

ఉక్రెయిన్‌పై కొనసాగిస్తున్న దండయాత్రలో ఆదేశం రష్యాకు కొరకరాని కొయ్యగా మారడంతో అధ్యక్షుడు పుతిన్‌కు అసహనం పెరుగుతోంది. నగరాలకు నగరాలే ధ్వంసం అయ్యాయి. కీలక నగరాలు కొన్నింటినీ రష్యా స్వాధీనం చేసుకున్నప్పటికీ తిరిగిప్రతిదాడుల్లో ఉక్రెయిన్ తన పరం చేసుకుంటున్నది. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీనుంచి ప్రారంభించిన ఈ యుద్ధకాండ ఎప్పటికి ముగుస్తుందో ఎవ్వరికీ తెలియకుండాఉంది. ఆధునిక నియంత పోకడలతో ఉన్నపుతిన్ తక్షణమే యుద్ధాన్ని విరమించాలని, యూరోపియన్ యూనియన్ దేశాలు, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి రాజ్యాలు ముక్తకంఠంతో డిమాండ్‌చేస్తున్నా రష్యా తన పట్టును మాత్రం వీడటంలేదు. ఇప్పటికే మారియోపోల్, మెలిటోపోల్, క్రిమియా, డాన్‌బాస్, డొనెట్స్క్, లుహాన్స్క్, ఖెర్సన్, సుమి, ఒడెస్సా, చెర్నిహివ్ వంటి నగరాలను రష్యా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. రాజధాని క్యీవ్‌ను అదుపులోకి తీసుకునేందుకు రష్యా బలగాలు యత్నిస్తున్నా ఉక్రెయిన్‌దళాలు శక్తివంచన లేకుండాపోరాడుతున్నాయి. ఈక్రమంలోనే అనారోగ్యంతో బాధపడుతూ బంకర్లలోకి వెళుతున్నట్లు వెలువడుతున్న వార్తలు ఒకింత పుతిన్‌కు అసహనం పెంచుతున్నాయి. గడచిన పదినెలలుగా కొనసాగుతున్న యుద్ధం ఇప్పటికీ ఒక కొలిక్కిరాకపోవడం, ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకోలేకపోవడం వంటి అంశాలు అంతర్జాతీయంగా తన ప్రతిష్టకు భంగకరం అనిభావించారోఏమోకానీ పుతిన్ ఇపుడు ఏకంగా అణ్వాయుధాన్ని బయటకు తీస్తున్నట్లు విశ్వసనీయ కథనాలు వెలువడుతున్నాయి. ఉక్రెయిన్‌లో కొన్ని నగరాలు తమ చేతికివచ్చినట్లే వచ్చి చేజారిపోవడం కూడా పుతిన్‌లో ఆగ్రహాన్ని, కసిని పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉక్రెయిన్ యుద్ధం పర్యవేక్షిస్తున్న సైనికాధికారిని కూడా మార్చివేసిన పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనంకోసం అవసరమైతే తనవద్ద ఉన్న అత్యంతశక్తివంతమైన అణ్వాయుధాన్ని ప్రయోగించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ క్షిపణి 1945 మధ్య కాలంలో జరిగిన రెండోప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యం జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై విడిచిన అణుబాంబుకంటే 12 రెట్లు శక్తివంతమైన అణుక్షిపణిని ప్రయోగించాలని చూస్తున్నట్లు అమెరికా, ఇతర పాశ్చాత్యదేశాల నిఘా వేగులు సమాచారం అందించారు. 1945 ఆగస్టు 6వ తేదీ బి29 బాంబర్ యుద్ధవిమానం ద్వారా హిరోషిమాపై ఈ బాంబును ఆనాడు అమెరికా సైనికులు వదిలారు. 35వేలమంది అక్కడికక్కడే మరణించగా మరో 70వేల మంది అణుప్రభావానికి గురై చిత్రవధనుఅనుభవిస్తూ మరణించినట్లు నాటి నివేదికలే చెపుతున్నాయి. ఇపుడు కేవలం ఒక చిన్న దేశం స్వాధీనంకోసం రష్యా అధ్యక్షుడు పడుతున్న తాపత్రయం కొలిక్కిరాకపోవడంతో ఆయనలో అనారోగ్యంతోపాటు అసహనం, ఆగ్రహాన్ని పెంచుతున్నట్లు తెలుస్తోంది. రష్యా అణుక్షిపణి బరువు 46వేల టన్నులయితే12వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదిస్తుంది. అంటే రష్యాకనుక ఈ క్షిపణి ప్రయోగిస్తే మొత్తంయూరోపియన్ యూనియన్‌లోని అన్ని దేశాలకు ఈప్రభావం ఉంటుంది. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిపేలోడ్ 500 కిలోటన్నులు. ఇపుడున్న క్షిపణిని ప్రయోగించే సామర్థ్యంతో ఉంటుంది. ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో ఊహించని సవాళ్లు ఎదుర్కొన్న రష్యా అధ్యక్షుడు ఒకేసారి ఈ క్షిపణిని ప్రయోగించి ధ్వంసంచేసే వ్యూహాలకు పదునుపెడుతున్నట్లు సమాచారం. రష్యావద్ద ఇప్పటివరకూ ఆరువేలవరకూ అణువార్‌హెడ్‌లున్నాయి. వాటిలో 1246వరకూ వినియోగించినా మరిన్ని శక్తివంతమైన అణువార్ హెడ్‌లున్నాయి. అణుశక్తితో నడిచే ఆయుధ సంపత్తి రష్యా సొంతం అందుకే నాటోదేశాల కూటమి మొత్తం ఏకమై రష్యాను వ్యతిరేకించినా పుతిన్ ఎక్కడా ఒక్క అడుగుకూడా వెనక్కివేయడంలేదు. అనారోగ్యకారణాలతో రష్యాలోని ఉరల్‌పర్వతాల్లోని తూర్పుప్రాంతంలో ఏర్పాటుచేసిన విశాలమైన బంకర్‌లో గడిపేందుకు నిర్ణయించుకున్న పుతిన్‌ఆరోగ్యమాచారం గోప్యంగాఉంచారు. నిజానికి ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించినప్పటినుంచీ పుతిన్‌ఆరోగ్యం క్షీణిస్తోందన్న మాటనిజమే. ప్రముఖులతో భేటీ సమయంలో ఆయన చేతులు కూడా వణుకుతున్నట్లు అంతర్జాతీయ నిఘాసంస్థలు పసిగట్టాయి. వీటన్నింటిని పుకార్లుగానే కొట్టిపారేసిన రష్యా అధ్యక్షభవనం అధికారులు పుతిన్ బంకర్‌లోకి వెళ్లే అంశాన్ని కూడా గోప్యంగానే ఉంచుతున్నారు. రానురాను ఉత్కంఠ పెంచుకుని, అసహనం పెరుగుతుండటంతోనే అనారోగ్యం పెరుగుతున్నదని గుర్తించిన పుతిన్‌సత్వరమే తానుఉక్రెయిన్‌యుద్ధానికి ముగింపు పలకాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఏకంగా అత్యంత శక్తివంతమైన అణుక్షిపణిని ప్రయోగించి ఒకేసారి ఉక్రెయిన్‌ను ధ్వంసం చేసి తన గుప్పెట్లోకి తీసుకోవడమే అన్న భావనతో ఉన్న పుతిన్‌కార్యాచరణను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతరయూరోపియన్ దేశాలు ఏస్థాయిలో ప్రతిఘటిస్తాయో అంచనాలకు కూడా కష్టమే. ఇప్పటివరకూ ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోయినా నాటో, ఇతర అగ్రరాజ్యాల వైఖరి అణుశక్తి వినియోగాన్ని రెచ్చగొట్టేవిధంగా ఉందని ఇటీవల రష్యా మంత్రులు చూచాయగా సంకేతాలిచ్చారు. అందుకు అనుగుణంగా పుతిన్‌ఆలోచనలు కూడా అలాగే ఉన్నాయి. అదేజరిగితే కేవలం ఉక్రెయిన్‌కే కాదు మొత్తంఐరోపాకూటమిలో ఉన్న అన్నిదేశాలకు ఈ అణుశక్తిప్రభావం వ్యాప్తి చెందే ప్రమాదం లేకపోలేదు. చర్చలు, దౌత్యపరంగా పరిష్కరించుకోవాలని సూక్తులు చెపుతున్న దేశాలిప్పుడు భవిష్యత్తులో రష్యా అనుసరించే వ్యూహాలపై కన్నేసి ఆ నిర్ణయాన్ని ఉపసంహరింపచేయకపోతే మరో ప్రపంచ వినాశనానికి దారితీస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

> ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిస్సా

> ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం, ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

## ప్రజావాక్కు



### మద్దతు ఎలా ఇచ్చారు?

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని సరిగా తయారు చేయని కారణంగా అనేకప్రశ్నలు సమాధానం లేనివిగా మిగిలిపోయయాని కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ రాజ్యసభలో వ్యాఖ్యానించారు. మరి అంత లోపభూయిష్టంగా తయారు చేసిన బిల్లుకు బిజెపి ఎలా మద్దతు ఇచ్చింది? గత తొమ్మిది సంవత్సరాలుగా ఆ లోపాలను సరిదిద్దకుండా ఇప్పుడు నంగనాచి కబుర్లు చెప్పడం సిగ్గుచేటు కాదా. లోపాలు సరే, ఇచ్చిన హామీలు మాటేమిటి? రాజధాని విషయంలోనూ కేంద్రం వైఖరి పూర్తిగా బాధ్యతారాహిత్యంగాఉంది. విభజనపైనా, విభజన అంశాలపైనా సుప్రీం కోర్టులో పిటిషన్లు విచారణ దశలో ఉన్నాయి. పార్లమెంట్‌లో చెప్పినవిధంగానే సుప్రీంకోర్టుకు చెప్పగలరా? విభజన అంశం, ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టం విషయంలో ప్రధానమంత్రి నుంచి ప్రతి బిజెపి నాయకుడు బూటకపు వాగ్దానాలు, దాటవేత సమాధానాలు తప్పితే జరిగిన నష్టాన్ని సరిదిద్దే చిత్తశుద్ధి లేశమాత్రం కానరావడం లేదు.

–గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అసంబద్ధ వ్యాఖ్యలు!

రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమైక్య రాష్ట్రం మా విధానమంటూ మీడియా ముందుకు రావడంసరికాదు. వారు కేవలం ప్రభుత్వానికి సలహాదారు మాత్రమే! విభజన హామీలు, నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమై కొత్త కొత్త వివాదాలు అసంబద్ధ అసందర్భ వ్యాఖ్యలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. వారు ఏ హోదాతో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు? ప్రభుత్వం న్యాయస్థానాలకు ఒక విధంగా చెప్పడం, మరల మీడియా ముందుకు వచ్చి పొంతనలేని వ్యాఖ్యలు, వితండ వాదన చేయడం విచిత్రంగా ఉంది. వీరు ప్రభుత్వ ప్రతినిధా లేక వైకాపా ప్రతినిధా? ప్రజలకు న్యాయస్థానాలకు జవాబుదారీ ఎవరు? సజ్జల గారి వ్యాఖ్యలపై గవర్నర్ ప్రభుత్వం నుంచి వివరణ కోరాలి!.

–కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రజలపై భారం ?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలు చేయలేదు సరికదా. ప్రజలపై పలురకాల పన్నులు విధించి మోయలేని భారం మోపారు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్‌ఛార్జీలు, ఇంటి పన్నులతోసహా అన్నీ పెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాల కంటే చాలా అధికంగా ఉంది.

–ఎన్.సయ్యద్, భూపాలపల్లిజిల్లా

### మానవీయ కోణం ఏది?

రాష్ట్రంలో ముఖ్యమంత్రి అధికార పార్టీ సభలకు సుదూర ప్రాంతాల నుంచి ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారు. రాకుంటే అలా రానివారికి సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని మరీ బెదిరిస్తున్నారు. తీరాఆయా సభలకు వచ్చిన వారికి సరైన భోజనం కాదు కదా కనీసం మంచినీళ్లు కూడా సమకూర్చడం లేదు. అలా సభలకు వచ్చిన వారి కుటుంబాల్లో పిల్లలు, వృద్ధుల ఆలనా, పాలనా చూసే వాళ్లు ఉండరు. ఈ సభలకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తాన్ని పురమాయిస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఖర్చుకు లెక్క లేదు. జవాబుదారీ ఎవరో తెలియదు! ప్రజలకు మంచి చేస్తే వాళ్లే తరలివస్తారు! ఇలా బలవంతంగా తరలించితే మొదటికే మోసం వస్తుంది!

–జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### గుజరాత్‌లో స్పీడ్, హిమాచల్‌లో బ్రేకు

గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీఎన్నికల ఫలితాలు ఊహించినట్టే ఉన్నాయి. కానీ గెలుపు స్థాయి ఎవరూ ఊహించలేనిది. గుజరాత్‌లో ఆరుసార్లు వరుస విజయాలు నమోదు చేసి అధికారం కొనసాగిస్తున్న బిజెపికి ఏడోసారి కూడా పీఠం ఖాయం అని తెలుస్తూనే ఉన్నా ఇంత ఘన విజయం సాధిస్తుందని బహుశా ఆపార్టీ నేతలు కూడా ఊహించిఉండరు. 182 సీట్లకు 156 సీట్లు కైవసం చేసుకోవడం ఆరాష్ట్ర చరిత్రలోనే తొలిసారి. ప్రధాని మోడీ పట్ల ఆ రాష్ట్ర ప్రజలు చూపిన ఆదరణ. తమ బిడ్డ ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నాడని తమ గ్రామస్తులంతా గంపగుత్తుగా ఓట్లేసిన రీతిలో ప్రధాని వెనుక ఆ రాష్ట్రం బలంగా నిలిచింది. దానికితోడు కాంగ్రెస్ పార్టీ మొదటే చేతులెత్తేసింది. ప్రచారంలో, ఎన్నికల నిర్వహణలోఎక్కడా ప్రభావం చూపలేదు.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### గణాంకాలు వెల్లడించాలి

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒక లక్ష మూడువేల కుటుంబాల్లో 80వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లు గణాంకాలు వెల్లడించారు. నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారు లబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షా మూడువేల కుటుంబాలపైన పడింది. ప్రజలకు ఇస్తున్న ఉచితాల కంటే ప్రజల నుంచి వసూలుచేస్తున్న పన్నుల భారం రెట్టింపు పైమాటే. ముఖ్యమంత్రి గారు ఆ గణాంకాలు కూడా వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

–జి.అరవింద్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నత్తనడకలో 'మన ఊరు-మన బడి'

**రాష్ట్ర ప్రభుత్వం సర్కారీ బడుల రూపురేఖలు మార్చాలనుకున్న గొప్ప ఆశయం, సంకల్పం అద్భుతం. కానీ ఆచరణలోకి వచ్చేసరికి క్షేత్రస్థాయిలో పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈపథకానికి ప్రభుత్వం కల్పించిన ప్రచార స్థాయిలో పనులు జరగకపోవడంతో విద్యార్థుల విలువైన బోధన కాలాన్ని సద్వినియోగం చేయడానికి ఆటంకంగా మారింది. వేసవి సెలవుల్లో పనిచేయకపోవడం భావ్యమా! కనీసం ఇప్పటికైనా ఆ బృహత్తర పథకం నత్తనడకన సాగడానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా ప్రభుత్వం సమీక్షలు జరిపి నిధులను విడుదల చేయాలి. సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తపరచాలి. ఎక్కడ అవినీతికి తావులేకుండా పనుల్లో నాణ్యతను పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు ధీటుగా మెరుగులుదిద్ది లక్ష్యాన్ని చేర్చాలి. ప్రభుత్వబడుల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థుల వారి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.**



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రం పాఠశాల విద్యలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్ది మరింత ప్రగతి సాధించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా 'మన ఊరు- మనబడి' కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం 2021 మార్చి బడ్జెట్ సమావేశాల సందర్భంగా దీనిని ప్రకటించింది. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో మన ఊరు, మన బడిగాను, పట్టణ ప్రాంతాల్లో మన బస్తీ, మనబడిగాను రూపొందించబడింది. ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తూ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. గత కొన్ని దశాబ్దాలుగా ప్రభుత్వపాఠశాల విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్న అనేక సమస్యలు పరిష్కారం చేయడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందనేలా ప్రాచుర్యం కల్పించారు. విద్యావ్యవస్థలో అరకొరగా ఉన్న మౌలిక వసతులు, వనరులను సంపూర్ణంగా అందించడం, పాఠశాల భవనాలు, తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం, విద్యార్థుల అన్ని అవసరాలను తీర్చినప్పుడే విద్యావ్యవస్థ బలోపేతమవుతుందనేది వాస్తవం. అలా సర్వతోముఖాభివృద్ధితో పాఠశాలలో ఆకర్షణీయ వాతావరణం కల్పిస్తే విద్యార్థులను బడివైపు రప్పించుకోవడానికి తోడ్పడతాయని ప్రభుత్వం భావిస్తుంది. అభ్యసన ప్రగతికి, చదువుల్లో మెరుగైన ప్రమాణాలు సాధించుటకు ఇవి ఎంతగానో తోడ్పడతాయని విశ్వసిస్తుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మూడుదశల్లో చేపట్టి, మూడు సంవత్సరాలకు గాను రూ.7,289.62 కోట్ల ఖర్చుతో ఆధునీకరించడానికి నిధులను కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అలా మొదటి విడతలో 2021-22 సంవత్సరంలో ప్రతి మండలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలనుండి అధిక విద్యార్థుల నమోదు కలిగిన 9123 (35 శాతం) పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.3,497.62 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. అదే విధంగా మిగిలిన పాఠశాలలో రెండు, మూడవ విడతలలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలనుకుంది. ఈ అభివృద్ధి పనులను పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్.ఎం.సి) చేపట్టాల్సి ఉంది. ఈ పథకం కింద చేయాల్సిన పనులు 12రకాలు అవి నిరంతర నీటి సరఫరాతో మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుదీకరణ, తాగునీరు, ఫర్నీచర్, రంగులువేయడం, పెద్ద, చిన్న తరహా మరమ్మత్తులు చేయడం, గ్రీన్‌బోర్డులు, ప్రహరీ గోడలు, వంటగదుల నిర్మాణం, శిథిల భవనాల స్థానంలో నూతన గదులు, భోజనశాలలు, డిజిటల్ సౌకర్యాలు. ఈ కార్యక్రమం లక్ష్యం 26,065 ప్రభుత్వ బడుల్లో వసతులు మెరుగుపరచడం. తొలివిడతలో ఎంపిక చేసిన పాఠశాలలు 9,123. అందులో కలెక్టర్లు పరిపాలన అనుమతులు ఇచ్చినవి 8,823 (96.8) శాతం పనులు ప్రారంభమైనవి 7,211. పనులు పూర్తి చేసినవి 1200. వీటిని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ శాఖలు పంచాయతీరాజ్, ఆర్అండ్ బి, టిఎస్ఈడబ్ల్యు, ఐటిడిఎస్, మున్సిపాలిటీ, సాగునీటి పారుదల శాఖలు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు, మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ కార్యక్రమం ప్రకటించిన నాడు అంటే మార్చిలో ఆ వేసవి సెలవులలో పనులు పూర్తిచేసి, విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి అందించాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరకపోవడం చూస్తుంటిమి. అంతేకాకుండా వచ్చే ఏడాది కూడా సంపూర్ణంగా పనులు పూర్తి చేసే పరిస్థితులు



కనుచూపు మేరలో కనిపించడం లేదు. తక్కువ వ్యయంతో చేసే విద్యుత్ పనులే రాష్ట్రంలో ఎక్కువ చోట్ల పూర్తవుతున్నాయి. ఆ తర్వాత క్రమంలో చిన్న మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. మరుగుదొడ్లు, వంటగదులు, ప్రహరీగోడల నిర్మాణ పనులు ఎక్కువ చోట్ల మొదలే కాలేదు. శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదుల స్థానంలో కొత్తవి వస్తాయని ఆశించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవస్థలు తీరకపోవడంతో నిరాశ తప్పడం లేదు. ఏ ఒక్కచోట పెద్దతరహా పనులు ప్రారంభం కాలేదని తెలుస్తుంది. మన ఊరు, మనబడి అంచనా వ్యయం రూ.30 లక్షల లోపు ఉన్న పాఠశాలలో ఎక్కువ చోట్ల ఏదో ఒక పని మొదలుకావడమో లేదా ఆ ప్రయత్నంలో ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ పనులను పాఠశాల విద్యాకమిటీ చైర్మన్లు లేదా కమిటీ తీర్మానించిన వారికి అప్పగించడం జరుగుతుంది. ఈ పథకం కింద రూ 30 లక్షలకు మించితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్లు పిలవాలి. ఇలాంటి పనులు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండువేల వరకు ఉన్నట్లు తెలుస్తుంది. వాటికి కాంట్రాక్టర్లను పిలిచినా ముందుకు రావడం లేదని తెలుస్తుంది. ఇలా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడానికి కారణాన్ని పరిశీలిస్తే చేసిన పనులకు సకాలంలో బిల్లులు ఇస్తారో, లేదోనని వెనుకాడుతున్నట్లుగా కనిపిస్తుంది. మరోవైపు ప్రభుత్వం, అధికారులు నిధుల కొరత లేదని చెప్పున్నా నష్టపోతామనే ఆలోచనలో పడ్డట్టుగా తెలుస్తుంది. ఒక్కో జిల్లాకు రూ.5 కోట్ల నుంచి రూ.10కోట్ల మేరకు నిధులు వచ్చినట్లు తెలుస్తుంది. మార్చి 9న వనపర్తిలో ఈపథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ప్రచార ప్రకటనల తీరుచూస్తే వేసవి సెలవుల్లో పనులు పూర్తి చేసి జూన్‌లో పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి అందిస్తారని అందరూ భావించారు. కానీ ఈ విద్యాసంవత్సరం 2022-23 ఏప్రిల్‌లో ముగిసే నాటికి కూడా ఈ పథకంలోని పనులు పూర్తి అయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. రాష్ట్రంలోని కొన్ని చోట్ల పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. టెండర్లు ఖరారు కాకపోవడంతో పనులు మొదలు కాకపోవడంతో చెట్ల కింద తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే చిన్నతరహా పనులైన రిపేర్లు, బండలు పరవడంలాంటి పనులు మూలంగా తరగతుల నిర్వహణకు, బోధనకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదిలావుంటే ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ కృత్యాధార బోధన గుణాత్మక విద్యకోసం తరగతి గదుల అవసరం తప్పనిసరి అయి నప్పటికీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఈ పథకం కింద ఎంపికచేసిన పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్, ప్రధానోపాధ్యాయులచే బ్యాంకులో రెండు ఖాతాలను తీయించారు. ఒకటి ప్రభుత్వ నిధుల నిర్వహణకు, రెండవది ప్రజల భాగస్వామ్యం కల్పించడం కోసం దాతలుఇచ్చే నిధులకోసం తెరిపించారు. కానీ ఎక్కడ కూడా దాతలు ముందుకు వచ్చిన దాఖలాలు లేవు. అంతే కాక బడులకు తమ పూర్వీకుల, తల్లిదండ్రుల పేరు పెట్టుకోవడానికి అవసరమైన విరాళాలు లేదా స్థలాలను ఇచ్చే జీవోకు స్పందన కరువైంది. కేవలం ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 10 దరఖాస్తులు మాత్రమే విద్యాశాఖకు అందాయి. ఇందుకోసం పాత జీవో ప్రకా రం రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలుగా ఉన్న దానిని సవరించిన జీవో 2 మేరకు రూ.25లక్షల నుంచి కోటిరూపాయల వరకు పెంచడంతో పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కల్పించాలనే సత్సంకల్పానికి, దాతల ఉత్సాహంపై నీళ్లుచల్లినట్లు అయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారీ బడుల రూపురేఖలు మార్చాలనుకున్న గొప్ప ఆశయం, సంకల్పం అద్భుతం. కానీ ఆచరణలోకి వచ్చేసరికి క్షేత్రస్థాయిలో పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈపథకానికి ప్రభుత్వం కల్పించిన ప్రచార స్థాయిలో పనులు జరగకపోవడంతో విద్యార్థుల విలువైన బోధన కాలాన్ని సద్వినియోగం చేయడానికి ఆటంకంగా మారింది. వేసవి సెలవుల్లో పనిచేయకపోవడం భావ్యమా! కనీసం ఇప్పటికైనా ఆ బృహత్తర పథకం నత్తనడకన సాగడానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా ప్రభుత్వం సమీక్షలు జరిపి నిధులను విడుదల చేయాలి. సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తపరచాలి. ఎక్కడ అవినీతికి తావులేకుండా పనుల్లో నాణ్యతను పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రభుత్వ బడులను కార్పొరేట్‌కు ధీటుగా మెరుగులు దిద్ది లక్ష్యాన్ని చేర్చాలి. ప్రభుత్వ బడుల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థుల వారి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

# రైల్వే రాయితీల పునరుద్ధరణకై పునరాలోచన!


**చెన్నుపాటి రామారావు**

భారతీయ రైల్వేలు ప్రయాణ ప్రగతికి మార్గాలు కాదనలేని నానుడి. అయితే తాజాగా కేంద్రప్రభుత్వ ప్రకటన ప్రధానంగా వయోవృద్ధులను తీవ్రంగా కలచివేసింది. గతంలో అమలైన సీనియర్ సిటిజన్స్ రాయితీలను కొనసాగించలేమని, ఇప్పట్లో సాధ్యంకాదని పార్లమెంటు సాక్షిగా ప్రభుత్వం వెల్లడించింది. ప్రజాక్షేమమే పరమావధిగా ప్రకటిస్తూ, ముందుకెళ్తున్న పాలకులు ఈతరహా రాయితీల విషయమై పట్టించుకోకపోవడంతో సకల జనులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సాధారణ ప్రజానీకానికి ప్రయాణ వాహన నౌకగా కీర్తించబడే రైళ్లలో సీనియర్ సిటిజన్లకు రాయితీలు ఎత్తేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దూరాన్ని, ప్రయాణానుభూతి చౌకగా లభించే సౌకర్యం చేజారటం నివ్వెరపరచింది. సమాజంలోని రకరకాల వర్గాలకు ఎన్నెన్నో మార్గాల్లో రాయితీలు కల్పిస్తున్న ప్రభుత్వం ప్రజలందరికీ ఉపయుక్తమైన చర్యలను నిలిపివేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. రైళ్లలో గతంలో సాధారణ ప్రయాణికుల్ని దృష్టిలో ఉంచుకుని 58ఏళ్లు నిండిన మహిళలకు 50శాతం, 60ఏళ్లు నిండిన పురుషులకు 40శాతం రాయితీలు ఇస్తున్నారు. ఈ సౌకర్యం ఎన్నోఏళ్ల నుంచి అమలవుతోంది. కరోనా పుణ్యమాని సీనియర్ సిటిజన్స్ రాయితీలను నిలిపివేశారు. ఆ పిమ్మట అంతటా సాధారణ పరిస్థితులు నెలకొన్నా రాయితీల పునరుద్ధరణ జరగలేదు. ఇక ఈ రాయితీలవల్ల ప్రభుత్వానికి ఎంతో భారమవుతోందంటూ నిన్నటికి నిన్న రైల్వే మంత్రి సెలవచ్చారు. అయితే ఈభారం కరోనా ముందు కూడా ఉన్నదే అంటూ వయోవృద్ధులు పేర్కొంటున్నారు. ప్రతిమనిషీ ఏదో ఒకరోజున సీనియర్ సిటిజన్ కావడం తప్పదంటున్నారు. ప్రయాణికుల సేవల కోసం ప్రభుత్వం గత యేడాది రూ.59వేల కోట్లు రాయితీ ఇచ్చిందని కేంద్రం చెబుతోంది. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త సదుపాయాలు సమకూరుస్తున్నట్లు రైల్వేశాఖ వివరిస్తోంది. అయితే రాయితీల అంశం ప్రయాణికుల సదుపాయాల్లోకి రాకపోవడం శోచనీయమని సీనియర్ సిటిజన్ల సంఘాలు నివేదిస్తున్నాయి. అంతులేని, హద్దుల్లేని కోట్లాది రూపాయలు వెచ్చించి తీసుకొచ్చే ఉచితపథకాల కన్నా ప్రజా బాహుళ్యాన్ని ఆకట్టుకునే, ఆదరించే రాయితీకల్పన మేలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలకు లభిస్తున్న రాయితీలు పూర్తిగా రద్దుచేస్తే ప్రజలు ఏం కోల్పోతారో మనకు స్పష్టమవుతోంది. సగటు జీవికి అందుతున్న రైల్వే రాయితీలు భారమవుతున్నాయంటున్న పాలకులు కార్పొరేట్లు, బహుళజాతి సంస్థలకు దేశ సంపదను అప్పనంగా కట్టబెట్టడం లేదా? అనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. దీన్ని మేధావులు, మీడియా తులనాత్మకంగా ప్రస్తావించకపోవడం దురదృష్టకరమన్న వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి. గరీబ్ రథ్ పేరిట అప్పట్లో సరికొత్త రైళ్లను సాధారణ, మధ్యతరగతి ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టారు. ఎసి బోగీల్లో ప్రయాణిస్తూ చౌకగా గమ్యాలను చేరుకునేలా ప్రణాళికలు రూపొందించారు. జనం కూడా కాస్తంత తక్కువ ధరలోనే టిక్కెట్లుకొని ప్రయాణ అనుభూతిని పొందారు. ఈ తరహాలో వయోవృద్ధులకు రాయితీలిచ్చే సమగ్ర ప్రణాళికను రూపొందించాల్సిన ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇటీవలే వందే భారత్ రైళ్లను దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రధాన మార్గాల్లో ప్రవేశపెట్టింది. రోజూ నడిచే వందలాది రైళ్లలో లక్షలాది మంది సీనియర్ సిటిజన్లు ఉంటారు. అందుకేవారికి దక్కే రాయితీలకోసం ఎదురుచూస్తున్నారు. కరోనా అనంతరం ఈరాయితీల పునరుద్ధరణ కోసం అందరూ డిమాండ్ చేస్తున్నారు. ఆ మధ్య రాయితీల ప్రకటనపై తర్జన భర్జనలు జరు గుతున్నాయని వార్తలొచ్చాయి. వయోపరిమితిని 60 నుంచి 70 ఏళ్లకుపెంచడం, జనరల్ క్లాస్, స్లీపర్ క్లాస్‌లకు మాత్రమే వర్తించేలా ప్రకటన రావచ్చంటూ ఊదరకొట్టారు. అయితే వారం లోనే సీనియర్ సిటిజన్ల రాయితీ ఇప్పట్లో లేదని రైల్వే మంత్రి ప్రకటనలోస్పష్టత ఇచ్చారు. ఏతావాతా పలువురికి ఉపకరించే సీనియర్ సిటిజన్స్ రాయితీల పునరుద్ధరణపై కేంద్రం పెద్ద మనసుతో వ్యవహరించాలి. ●

# మహిళా బిల్లుకు మోక్షం ఎప్పుడు?

**ఆడపా నాగ దుర్గారావు**

ఆజాదీ కా అమృత్ మహోత్సవం భారతావని కీర్తి చాటుతుంటే ఆకాశంలో సగమైనా అతివలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్న తీరును ప్రభుత్వాలు, పార్టీలు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాయి. లింగ వివక్షకు తావులేకుండా మహిళలకు సమాన హక్కులు కల్పించాల్సిన చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లును దశాబ్దాల తరబడి కుహనా పార్టీలు అడ్డుకోవడం ఆజాదీ అమృత్ మహోత్సవం వేళ చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 17వ లోక్‌సభ శీతాకాల సమావేశాల్లోనైనా మహిళా రిజర్వేషన్ బిల్లు చర్చకు వస్తుందా? ఆమోదం పొందుతుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. దేశంలోని శతాబ్దాల సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతున్న ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఈ బిల్లుపై ఎందుకు ఏకాభిప్రాయం తీసుకురాలేకపోతుందో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. మళ్లీ మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొస్తే మద్దతు ఇస్తామని బలమైన ప్రతిపక్ష పార్టీలు గొంతు విప్పుతున్న వేళ ఆశలు చిగురిస్తున్నాయి. 1952 నుండి నేటి వరకు 17లోక్‌సభ ఎన్నికలు పూర్తి చేసుకొని ఘనంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్న భారతీయ ప్రజాస్వామ్యంలో మహిళలకు అన్ని రంగాల్లో ఎదురవుతున్న వివక్ష మాదిరిగానే రాజకీయాల్లో మరింత వివక్షను ఎదుర్కొనేలా చేస్తున్నాయి. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిగా మహిళలకు పార్లమెంట్, రాష్ట్రశాసన సభల్లో 33.3 శాతం సీట్లు రిజర్వ్ చేయడానికి ప్రతిపాదిత చట్టం రూపొందించింది. ఈ బిల్లును 12 సెప్టెంబర్ 1996న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అప్పటి నుండి మొదలైన కథ రాజకీయ ఏకాభిప్రాయం లేక అనేకసార్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన మోక్షం కలగలేదు. 2010లో ఎట్టకేలకు రాజ్యసభలో ఆమోదం పొందింది. 15వ లోక్‌సభ కాలపరిమితి ముగిసిపోవడంతో ఆ బిల్లు మనగడలో లేదని చెబుతున్నారు. అయితే 11 ఏళ్ల క్రితం రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లు అప్పటి నుండి రాజ్యసభ రద్దు కానందున మనగడలోనే ఉందని లోక్‌సభలో ప్రవేశపెడితే తాము మద్దుతు ఇస్తామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేష్ ప్రకటించారు. గతంలో ఈ బిల్లును వ్యతిరేకించిన కొన్ని పార్టీలు తమవైఖరిలో మార్పు తీసుకోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు. సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నేతలు కూడా మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో వ్యతిరేకించగా వారి వైఖరిలో సానుకూలత రావడంతో బిల్లు ముందడుగు వేయడానికి దోహదం కలిగే అవకాశం కనిపిస్తోంది. మొదటి లోక్‌సభ కాలంలో మొత్తం 474మంది సభ్యులలో 24 మంది మహిళ సభ్యులు (5 శాతం మాత్రమే ) ఉంటే 15వ లోక్‌సభ-2009 నాటికి 58 మంది మహిళలు ప్రాతినిధ్యం వహించారు. అంటే పెరుగుదల 10.68 శాతం మాత్రమే. దాదాపు ఐదు దశాబ్దాలు దాటిన తర్వాత కానీ లోక్‌సభలో వారిప్రాతినిధ్యం రెట్టింపు కాలేదు. కారణం రాజకీయంగా మహిళలకు రిజర్వేషన్లు లేకపోవడం. మన పార్లమెంట్ ఉభయసభల్లో మహిళా 15 శాతం లోపు ఉంటే అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల సగటు సంఖ్య 8



శాతం లోపు మాత్రమే. ఇటీవల జరిగిన గుజరాత్ ఎన్నికల్లో కేవలం 139 మంది మహిళ అభ్యర్థులు బరిలోకి దిగితే వీరిలో మూడు ప్రధాన పార్టీల నుంచి 38 మందికే టికెట్లు కేటాయించారు. వీరిలో 14 మంది మాత్రమే గెలవగా హిమాచల్‌ప్రదేశ్ ఒకే ఒక్క మహిళ ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. జనాభాలోనూ, ఓటర్ల సంఖ్యలోను సగం దరిదాపు వరకు ఉన్న మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే మరింతగా చట్టసభల్లో వారి ప్రాధాన్యం పడిపోయే అవకాశం ఉంది. మనదేశంలో పాతుకుపోయిన పితృస్వామిక వ్యవస్థ మూలాలు మహిళా బిల్లు గ్రహణానానికి కారణాలుగా కూడా కనిపిస్తుంది. రిజర్వేషన్ల రొటేషన్ విధానాన్ని అవలంభిస్తే పురుష ఎంపిలు తర్వాత పోటీచేయరు. కాబట్టి నియోజకవర్గాల్లో అభివృద్ధిపై దృష్టిసారించరని ఈ బిల్లు వ్యతిరేకులవాదన. మహిళా బిల్లు వలన ఉన్నత వర్గాలకు చెందిన మహిళలు సీట్లు పొందేందుకు దోహదం చేస్తుందని దీనితో పేద, వెనుకబడిన వర్గాల తరగతులు మరింత వివక్షకు గురవుతారనే వాదనలు బలంగా కొందరు వినిపిస్తూ వస్తున్నారు. అయితే అంతిమంగా ఏబిల్లు అయినా చట్టమైనా మెజారిటీ శాతంగా సమాజానికి జరిగే లాభాన్ని అంచనా వేసుకోవాలి. ఆ దిశగా ఆలోచిస్తే మహిళా రిజర్వేషన్ బిల్లు భారతీయ ప్రజాస్వామ్యానికి శోభను చేకూరుస్తుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2021 నాటి జెండర్ గ్యాప్ ఇండెక్స్‌లో 156దేశాల్లో మనదేశం 140వ స్థానంలోఉంది. మహిళా మంత్రుల వాటా 9.1 శాతానికి తగ్గిపోయింది. ఇంటర్‌పార్లమెంట్ యూనియన్ లెక్కల ప్రకారం ప్రపంచంలో మూడు దేశాల్లో మాత్రమే జాతీయ అసెంబ్లీలో కనీసం 50శాతం మంది మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనదేశానికి ఆను కొని ఉన్న నేపాల్‌లో 34శాతం, పాకిస్థాన్‌లో 20 శాతంలోపు, బంగ్లాదేశ్‌లో 21 శాతం, భూటాన్‌లో 17 శాతం జాతీయ పార్లమెంట్‌లో మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అఖండ భారతావనిగా ఘనంగా చెప్పుకొనే మనం మహిళకు చిన్నదేశాలకు ఇస్తున్న కనీసం ప్రాతినిధ్యంకూడా ఇవ్వలేకపోవడం శోచనీయం. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలపాలి. అవసరమైతే బిల్లుతో సంబంధం లేకుండా చట్టసభల్లో రిజర్వేషన్ల బదులు స్వచ్ఛందంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. దక్షిణాఫ్రికా లాంటి దేశంలో పార్టీలు చట్టా లతో సంబంధం లేకుండా నైతిక బాధ్యతను గుర్తెరిగి సగానికి పైగా మహిళలకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ విషయంలో దేశానికి ఎపి రోల్ మోడల్‌గా నిలుస్తుంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనమండలి, స్థానిక సంస్థలు, దేవాలయ కమిటీలతోపాటు నామినేటెడ్ పనుల్లో సగానికిపైగా మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం హర్షణీయ పరిణామం. వీటిలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ మహిళలకు సింహభాగం కేటాయిస్తూ నామినేటెడ్ పదవులు, ఇతర అవకా శాలు దక్కేలా ముఖ్యమంత్రి జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అవని నుండి ఆకాశం వరకు అన్నింటా వార్డుమెంబర్ నుండి రాష్ట్రపతి వరకు మహిళలు తమ ప్రతిభ కనబరుస్తుంటే ఇంకా మహిళా రాజకీయ రిజర్వేషన్ల బిల్లుపై మీనమేషాలు లెక్కించడం భారతావనికి శోభాయమానం కాదు. క్షేమకరం అంతకంటే కాదు. ●

# ఒకేరోజు 76 క్షిపణులతో ఉక్రెయిన్‌పై రష్యా భీకరదాడి

**కీవ్, డిసెంబరు 18:** ఉక్రెయిన్‌పై రష్యా భీకరదాడితో దమనకాండను కొనసాగిస్తోంది. మాస్కో దాడులతో ఉక్రెయిన్ ధ్వంసం అవుతోంది. క్రెమ్లిన్ యుద్ధోన్మాద చర్యలనుంచి తమదేశాన్ని పరిరక్షించుకునేందుకు ఉక్రెయిన్‌సైనికులు తీవ్రంగాపోరాడుతున్నారు. రెండురోజులనుంచి ఉక్రెయిన్‌రాజధాని కీవ్‌పై రష్యా భీకరదాడులుచేస్తోంది. కీవ్‌లక్ష్యంగా తెల్లవారుజామునుంచి క్షిపణులతో రష్యా సైన్యం విరుచుకుపడుతోంది. 70కిపైగా క్షిపణులుప్రయోగించింది. ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలైన తర్వాత ఇంతటి భారీ స్థాయిలో క్షిపణిదాడులు ఇదే మొదటిసారి. రష్యా చర్యలతోకీవ్‌లో మౌలికసదుపాయాలు దెబ్బతిన్నాయి. నీటిసరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మెట్రోసర్వీసులనునిలిపివేసి స్టేషన్లను షెల్టర్లుగా వినియోగించుకునేందుకు



ప్రజలకు పిలుపునిచ్చారు. కీవ్‌లోని సెంట్రల్ జిల్లాలు, డెస్న్యాన్‌జిల్లాలో పేలుళ్ల మోతమోగుతున్నాయి. దేశం మొత్తంగా విద్యుత్‌సరఫరానిలిచిపోయింది. ఉక్రెయిన్ నివాసితప్రాంతాలపై రష్యా క్షిపణిదాడుల్లోప్రాణాలు కోల్పోయిన వారిలో ఏడాదిన్నరవున్నారికూడా ఉన్నట్లు బలగాలు గుర్తించాయి. క్రివీరీ నగరంలో ఇళ్లశిథిలాలకింద అత్యవసర బృందాలు గాలిస్తుండగా శిశువుతోపాటుమూడు మృతదేహాలు లభించాయి. రష్యా ప్రయోగించిన 76 క్షిపణుల్లో 16 తమ గగన తలరక్షణ వ్యవస్థల్ని తప్పించుకుని రాగలిగాయని, మిగిలినవాటిని అడ్డుకున్నట్లు ఉక్రెయిన్ రక్షణ దళాలు వెల్లడించాయి. నివాసభవనాలు, విద్యుత్ సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నట్లు తెలిపారు. క్యీవ్‌పై ప్రయోగించిన 40 క్షిపణుల్లో 37 క్షిపణులను ఉక్రెయిన్ కూల్చివేసిందని కీవ్ మిలిటరీ ప్రతినిధి మైఖైలో షమనోవ్ తెలిపారు. రష్యాదాడులు అత్యంత హేయకరమని రష్యన్‌సామ్రాజ్య లక్ష్యం ఉక్రెయిన్యన్లను నిరంతరం ఒత్తిడిలో ఉంచడమేనని ఆర్థికమంత్రియులియా స్విరిడెంకో సోషల్‌మీడియా పోస్ట్‌లో రాసారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వీడియోసందేశం విడుదలచేసారు. రష్యా తదుపరిదాడులకోసం ఇంకా అనేక క్షిపణులను నిల్వచేసుకుందని, కీవ్‌కు మరింత మెరుగైన గగనతల రక్షణ వ్యవస్థలను సరఫరాచేయాలని పాశ్చాత్యమిత్రదేశాలను అభ్యర్థించారు. ఉక్రెయిన్ తిరిగిపుంజుకునేంత బలంగా ఉందని జెలెన్స్కీ వెల్లడించారు. మాస్కో రాకెట్ ఆధారకులు దేనిపై ఆధారపడుతున్నారో అది ఎప్పటికీ ఈ యుద్ధంలో శక్తి సమతుల్యతను మార్చలేదని ఆయన అన్నారు. రష్యా ఆక్రమిత నగరంలో ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో 12 మంది మాస్కో అధికారులు హతమయ్యారు. ఉక్రెయిన్‌పై రష్యా 76 క్షిపణులతో దాడులు జరిపింది. విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని రష్యా చేసిన దాడులతో పలు నగరాలు అంధకారంలో మగ్గిపోయాయి. గడ్డకట్టించే చలిలో విద్యుత్ సదుపాయం లేకుండా చేస్తే ఆ చలిని తట్టుకోలేక సైనికులు, పౌరులు ఉక్రెయిన్ వీడి వెళ్లిపోతారన్న వ్యూహంతో రష్యా ఈ దాడులకు దిగింది. 76 క్షిపణుల్లో ఎన్నింటిని ఉక్రెయిన్ వాయుసేన అడ్డుకోగలిగిందన్న స్పష్టమైన అంచనాలు లేవు. క్రీవీ రియా ప్రాంతంలో రాకెట్ దాడితో ఒక ఇల్లు పూర్తిగా ధ్వంసం కావడంతో అందులో ఉన్న కుటుంబసభ్యులు నలుగురు మరణించారు. వారిలో ఏడాదిన్నర వయసున్న బాలుడు ఉండడం అందరినీ కంటతడిపెట్టిస్తోంది. నికోపోల్, మార్గానెట్స్, చెర్వోనోహ్రిహెవ్కా వంటి నగరాల్లో విద్యుత్ లైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. చాలా నగరాల్లో జీరో కంటే తక్కువకి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. విపరీతమైన చలి వణికిస్తూ ఉన్న సమయంలో విద్యుత్ లేకపోవడంతో హీటర్లు పనిచేయక ప్రజలు గడ్డకట్టుకుపోతున్నారు. ప్రస్తుతం అధికారులు విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. మరోవైపు రష్యా మరిన్ని క్షిపణి దాడులు చేస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెప్పారు.

# ఎనిమిదేళ్ల అవినీతి, అశాంతిని కట్టడి చేసాం



## ఈశాన్య భారత్ పర్యటనలో ప్రధాని మోడీ

**షిల్లాంగ్(మేఘాలయ), డిసెంబరు 18:** ఈశాన్యభారత్‌లో ఎనిమిదేళ్లుగా అశాంతికి కాలం చెల్లిందని, అవినీతినికూడా కట్టడిచేసి అభివృద్ధివైపు నడిపించామని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఈశాన్యమండలి స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రసంగించిన మోడీ ఈశాన్యభారత్‌లో ఎదుర యిన అన్ని అడ్డంకులకు రెడ్‌కార్డ్‌వేసామని అవినీతి, అ శాంతి, రాజకీయ అభిమానాలకు తావులేకుండా నిష్ప క్షపాతమైన అభివృద్ధికి బాటలువేసినట్లు తెలిపారు. ఫుట్ బాల్‌గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన సభలో ప్రధాని మాట్లాడుతూ ఫుట్‌బాల్‌లో అయితే కొందరు క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఆడతారని వారికి రెడ్‌కార్డువేసి బయటికి పంపించేస్తారని, అదేవిధంగా ఈశాన్యంలో గడచిన ఎని మిదేళ్లుగా ఉన్న అవినీతి, అశాంతికి రెడ్‌కార్డ్‌వేసామని, అభివృద్ధికి విగాతంగా ఉన్న అన్ని అడ్డంకులకు రెడ్‌కార్డ్‌వేసి అభివృద్ధిని పరుగులుపెట్టించామన్నారు. ఈశాన్యప్రాంతంలోక్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. దేశంలోని మొట్టమొదటి క్రీడా యూనివర్సిటీ ఏర్పాటయిందని, 90 ప్రధాన క్రీడా ప్రాజెక్టులు ఈప్రాంతంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈరోజు ఖతార్‌లో ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఫైనల్స్ జరుగు తున్నాయని, తానుసైతం ఆదివారం షిల్లాంగ్‌లో ఒక ఫుట్‌బాల్ క్షేత్రంలో ఉన్నానని అన్నారు. అక్కడ ఫుట్‌బాల్ ఫైనల్‌పోటీలు జరుగుతుంటే ఇక్కడ మనం అభివృద్ధిలో పోటీపడుతున్నామని అన్నారు. నేడు ఖతార్‌లో ప్రపంచకప్ కొనసాగుతోందని, విదేశీ టీమ్‌లను అభినం దిస్తున్నామన్నారు. త్వరలోనే భారత్‌కూడా అలాంటి ప్రపంచస్థాయి క్రీడా ఈవెంట్లను నిర్వహించేస్థాయికి వస్తామని, మన మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేస్తామని అన్నారు. మనం మన సొంత టీమ్‌లను సొంత గడ్డపైనేఅభినందించుకునే రోజులు వస్తాయన్నారు. ఈశా న్య ప్రాంతాన్ని మొత్తం దేశంతో కనెక్టివిటీని పెంచా మన్నారు. 2014కు ముందు వారానికి 900 విమాన సర్వీసులు ఉండేవని ఇపుడు 1900 విమానసర్వీసులు నడుస్తున్నాయన్నారు. కృషి ఉడాన్ యోజన కింద ఈశా న్యంలోని రైతులకు ఈ విమానయానం సులువ యిందన్నారు. 2020 ఆగస్టులోప్రారంభించిన కృషి ఉడాన్‌యోజన స్కీం రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల రవ ాణలో ఉపయోగపడుతుందన్నారు.జాతీయ అంతర్జాతీయ రూట్లలో సరుకురవాణాకు కృషి ఉడాన్ యోజన ఎంతో మేలయిందిగా నిలిచిందన్నారు. ఈశాన్యప్రాంతంలో ఇపుడు ఆరువేల మొబైల్ టవర్లను ఏర్పాటుచేసామని, సుమారు ఐదువేల కోట్లు ఇందుకోసం ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. ఈప్రాంతంలో 150 ఏకలవ్య మోడల్ స్కూళ్లు రానున్నాయన్నారు. పర్వత్‌మాలా స్కీం, పిఎం దేవ్‌ఐఎన్ఇ ప్రాజెక్టు వంటివి ఈశాన్యంలో త్వరలోనే అమలుకువస్తాయన్నారు. ఈశాన్యప్రాంతంలో విభజించి పాలించేపద్ధతిని గత ప్రభుత్వాలు అనుసరించాయని ఈ ప్రాంతాన్ని దేశంనుంచే వేరుచేసాయని విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ప్రభుత్వం శాంతి, అభివృద్ధివైపే అడుగులు వేస్తున్నదన్నారు. ఈశాన్యప్రాంతంలోని సరిహద్దుప్రాంతాలు చివరిమైలు కాదని, మనకు ప్రధాన పిల్లర్లని గుర్తించాలన్నారు. ప్రస్తుతం కేంద్రం సరిహద్దుగ్రామాల ప్రాజెక్టును చేపట్టిందన్నారు. గతప్రభుత్వాలుచేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు పొరుగుదేశం ప్రభుత్వాలకు మేలుజరుగుతున్నదన్నారు. ఇపుడు సరిహద్దు గ్రామాల్లో మంచి కనెక్టివిటీకి ప్రాధాన్యం ఇస్తున్నామని, రోడ్లు, రైలు, విమానసర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. గత ఏడాది తాను వాటికన్ నగరాన్ని సందర్శించానని, పోప్‌ను భారత్‌కు రావాలని ఆహ్వానించానన్నారు. ఆ నాటి భేటి తనపై ఎంతోప్రభావం ఉందని, జీవనశైలిలో మానవాళి ఐక్యత ఎంతముఖ్యమో తనకు తెలిసివచ్చిందన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా, ఎనిమిది ఈశాన్యరాష్ట్రా మంత్రులు, గవర్నర్లు హాజరయ్యారు. 1972లో ఏర్పాటయి ఈశాన్య ఆర్థిక మండలి ఎనిమిది రాష్ట్రాల్లోని అభివృద్ధి పనులనుపర్యవేక్షిస్తుంది. షిల్లాంగ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోప్రధాని అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారు. సుమారు 2450 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆయన భూమిపూజచేసారు. షిల్లాంగ్‌నుంచి ప్రధాని త్రిపుర అగర్తలకు వెళ్లారు. త్రిపురలోకూడా 4350 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనచేసారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద గృహ్‌ప్రవేశ్ పథకాన్ని కూడా ప్రారంభించి లబ్దిదారులకు ఇళ్లతాళాలను అందచేసారు. ఈ గృహాపథకం 3400 కోట్లతో నిర్మించామని, రెండు లక్షల కుటుంబాలకు మేలుజరుగుతున్నదని పేర్కొన్నారు. అలాగే త్రిపురలోని అగర్తలా బైపాస్‌రోడ్డును ప్రారం భించారు. ఎన్‌హెచ్08 ప్రారంభం వల్ల అగర్తల నగరం లోని ట్రాఫిక్ తగ్గుతుందని మోడీ,అమిత్‌షా పేర్కొన్నారు.

# మాజీ టెన్నిస్ సూపర్‌స్టార్‌కు జైలు నుంచి విముక్తి



**లండన్, డిసెంబరు 18:** మాజీ టెన్నిస్ సూపర్‌స్టార్ బోరిస్ బెకర్‌ను లండన్‌జైలునుంచి విడుదలచేసారు. 2017లోని దివాలా కేసుకు సంబంధించి ఆయన జైలుశిక్ష అనుభవించిన సంగతి తెలిసిందే. 55 ఏళ్ల జర్మన్ అయిన బోరిస్ బెకర్ ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌గా నిలిచారు. జైలునుంచి విడుదలయిన తర్వాత ఆతడిని బ్రిటన్‌నుంచి జర్మనీకి అప్పగిస్తారు. రుణాలు చెల్లించడాన్ని ఎగవేసేందుకుగాను బెకర్ 2.5 మిలియన్ పౌండ్లు అంటే 3.1 మిలియన్ డాలర్ల ఆస్తులు, ఇతర రుణాల వివరాలను దాచిపెట్టారని అభియోగాలునమోదయ్యాయి. విచారణలో రుజువు కావడంతో బోరిస్‌బెకర్‌కు రెండున్నరేళ్లపాటు జైలుశిక్షను విధించారు. 2017లో ఆయన దివాలా తీసినట్లు ప్రకటించారు. రుణదాతలకు 50 మిలియన్ పౌండ్ల రుణాలు బకాయిలుపడ్డారు. మజోర్కాలోని స్పానిష్ దీవుల ఎస్టేట్‌పై ఉన్న రుణాన్ని కూడా చెల్లించలేదని తేలింది. దక్షిణ లండన్‌లోని సౌత్‌వార్క్‌కోర్టు జడ్జి సగం శిక్షను జైలులో అనుభవించారని 2012నుంచి బ్రిటన్‌లోనే ఉంటున్న బోరిస్ శిక్షాకాలం సగం పూర్తిచేసినట్లు ప్రకటించారు. రెండురోజుల క్రితమే ఆయన్ను విడుదలచేసారు. ఆయన్ను జర్మనీకి అప్పగిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. నైరుతి లండన్‌లోని వాండ్స్‌వర్త్‌జైలులో తొలినాళ్లలో శిక్షను అనుభవించారు. అక్కడికి సమీపంలోనే ఉన్న ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లోని వింబుల్డన్ మైదానంలోనే మూడుసార్లు ఆయన వింబుల్డన్ టైటిళ్లు గెలిచారు. ఆ తర్వాత తక్కువ సెక్యూరిటీ ఉన్న హంటర్‌కోంబ్ జైలుకు తరలించారు. దక్షిణ ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ సమీపంలో ఈ జైలు ఉంది. నేరస్తుల కింద వివిధ దేశాలకు అప్పగించే నేరగాళ్లను ఇక్కడకు తరలిస్తారు.

# అబ్‌కీ బార్ 200 పార్

## మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి నినాదం

**భోపాల్, డిసెంబరు 18:** గుజరాత్‌లో వచ్చిన అనూహ్యవిజయంతో భారతీయ జనతాపార్టీ పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లో ఈసారి మరింతగా విజయం సాధించే కసరత్తులు ఇప్పటినుంచే మొదలుపెట్టింది. మధ్యప్రదేశ్‌లో 2023లో జరిగే అసెంబ్లీఎన్నికలకు పార్టీ నినాదాన్ని కూడా సిద్ధంచేసుకుంది. అబ్‌కీబార్ 200 పార్ అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లాలనినిర్ణయించింది. 230 మంది సభ్యులున్న అసెంబ్లీలో 200కిపైగా స్థానాలు సాధించే లక్ష్యంతో ఉండాలని పార్టీ హైకమాండ్ ఇప్పటికే రాష్ట్రానికి సంకేతాలిచ్చింది. 20ఏళ్లుగా మధ్యప్రదేశ్‌లో కాషాయం పార్టీ అధికారంలో ఉంది. ఈసారి 51శాతం ఓట్లను సాధించాలని నిర్ణయించింది. 51శాతం ఓట్లవాటాతోపాటు 200స్థానాలు గెలుచుకోవాలనినిర్ణయించినట్లు రాష్ట్ర బిజెపి చీఫ్ విడిశర్మ మీడియాకు తెలిపారు. పార్టీ ఎగ్జిక్యూటివ్‌కమిటీ సమావేశం కాంతిజిల్లాలో జరిగిన తర్వాత ఆయన మీడియాతోమాట్లాడుతూ అబ్‌కీబార్200పార్ అన్న ఎన్నికల నినాదంతో



వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతామని ఆయన అన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 53శాతం ఓటుబ్యాంకును సాధించామని మధ్యప్రదేశ్‌లో ఈసారి 51శాతం ఓట్లుసాధిస్తామని ఆయన ధీమా వ్యక్తంచేసారు. కార్యవర్గసమావేశంలో ఎంపి ముఖ్యమంత్రిశివరాజ్‌సింగ్ చౌహాన్ ఇతర సీనియర్‌నాయకులు అందరూ పాల్గొన్నారు. 15ఏళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కమల్‌నాథ్ ఆధ్వర్యంలో స్వతంత్రు మద్దతు, సమాజ్‌వాదిపార్టీ, బహుజన్‌సమాజ్‌పార్టీ ఎమ్మెల్యేలతో ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయితే జ్యోతిరాదిత్యసింధియాకు విధేయులైన 24మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటుచేయడంతో బిజెపి మళ్లీ అధికారంలోకి వచ్చింది. శివరాజ్‌సింగ్‌చౌహాన్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. 2018 ఎన్నికల్లో కాషాయం పార్టీకి 41.02 శాతం ఓట్లు వచ్చాయి.కాంగ్రెస్‌పార్టీ 40. 89శాతం ఓట్లుసాధించింది. 15నెలలపాటు బిజెపి విపక్షంలోనే ఉంది. తర్వాత 22 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సింధియాతోసహా తిరుగుబాటుప్రకటించి కూటమిగా బిజెపికి మద్దతుపలకడంతో మళ్లీ అధికారంలోకి రాగలిగింది.

# ఫిలిప్పీన్స్ మావోయిస్టు ఉద్యమనేత సిసాన్ కన్నుమూత

**మనీలా, డిసెంబరు 18:** ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలంపాటు మావోయిస్టు కల్లోలిత ఉద్య మనిర్వహించిన కీలక ఫిలిప్పీన్స్‌నేత జోస్ మారియా సిసన్ తన 83వ ఏట తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం ఆయన ఆశ్రయం పొందుతున్న నెదర్లాండ్స్‌లో అంతిమశ్వాస విడిచినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్‌కూడా అయిన సిసాన్ ఫిలిప్పీన్స్‌లో సుదీర్ఘకాలం పాటు మావోయిస్టు ఉద్యమాన్ని కొనసాగించారు. 1987లో శాంతిచర్చలు విఫలం అయనప్పటినుంచి సిసాన్ నెదర్లాండ్స్‌లోనే నివసిస్తున్నారు. పిలిప్పీన్స్ కాలమానం ప్రకారంరాత్రి 8.40 గంటలకు చనిపోయినట్లు తేలింది. ఉట్రెచ్‌లోని ఆసుపత్రిలో రెండువారాలపాటు చికిత్స పొందిన జోస్‌మారియా చివరకు కన్నుమూసారు. ఆయన మరణంపై ఫిలిప్పీన్స్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటన విడుదలచేసింది. జోస్‌మారియా మరణంతో ఫిలిప్పీన్స్‌లో హింసకు ముగింపుపలికినట్లయిందని, శాంతిచర్చలకు ప్రధాన అడ్డంకి జోస్‌మారియా మాత్రమేనని ప్రకటించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో వారసత్వాన్ని కూడా సిసాన్ మరణంతో తుడిచేసిందని పిలిప్పీన్స్ ప్రభుత్వంప్రకటించింది. ఇపుడు ఫిలిప్పీన్స్‌లో సిసాన్‌లేని కొత్తయుగం నడుస్తుందని శాంతికాముక దేశంగా కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. అమెరికా సామ్యవాద పాలనను అంతంచేసేందుకు సిసాన్ సుదీర్ఘ కాలంపాటు మావోయిస్టు ఉద్యమం నిర్వహించారు. అమెరికా అధీనంలోని ప్రభుత్వాన్ని కూలదోసి మావోయిస్టు ప్రభుత్వ స్థాపనకు అహరహం శ్రమించారు. అయితే అమెరికా సిసాన్‌తోపాటు ఆయన నాయకత్వంలోని కమ్యూ నిస్టు పార్టీని విదేశీ ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది. ఫిలిప్పీన్స్‌లో సాయుధ తిరుగుబాటు 1969నుంచి ప్రారంభం అయింది. ఫెర్డినాండ్‌మార్కోస్ ప్రభుత్వం పతనానికి కారణమయ్యే స్థాయికి సాయుధ కమ్యూనిస్టు తిరుగుబాటు నడిచింది. 1980లో పతాకస్థాయికి ఉద్యమం నడిచేసమయానికి ఈ గ్రూప్‌లో 26వేల మంది సాయుధ పోరాటయోధులు తయారయ్యారు. ఆసంఖ్య రానురాను అణిచివేతతో అతితక్కువమందికి తగ్గిపోయింది. 1986నుంచి ఫిలిప్పీన్స్ నెదర్లాండ్స్ కేంద్రంగా ఉన్న ఎన్‌డిఎఫ్‌తో



శాంతిచర్చలు కొన సాగిస్తూనే ఉంది. ఒకప్పటి సిసాన్ విద్యార్థి అయిన రోడ్రిగో డ్యుటరెట్టీ 2016లో అధికారంలోకి వచ్చినతర్వాత తనకుతాను సోషలిస్టు నేతగా ప్రకటించుకుని శాంతి చర్చలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. తర్వాత చర్చలు రానురాను హెచ్చరికలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకునేస్థాయికి వెళ్లింది. డ్యుటరెట్టీ అధికారికంగానే మావోలతో కటీఫ్‌చేసుకున్నారు. 2017లో ఈగ్రూపును ఒక ఉగ్రవాదసంస్థగా ప్రకటించారు. శాంతిచర్చలుజరుగుతున్న తరుణంలోనే ఈగ్రూపు పోలీసులు, సైనికులను హత్యచేసిందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే వందలాది మంది కమ్యూనిస్టు తిరుగుబాటు దారులు ప్రభుత్వానికి లొంగిపోయారని, స్వేచ్ఛాజీవితంకోసం వారికి ఆర్థికసాయం కూడాప్రకటించినట్లు ఫిలిప్పీన్స్ సర్కారు ప్రకటించింది. దేశంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో తీవ్రస్థాయి ఘర్షణలు జరుగుతున్నాయి. ఇస్లామిస్టు వేర్పాటువాద గ్రూపులు, మరికొన్ని తీవ్రవాద గ్రూపులు తరచూ కిడ్నాప్‌లకు పాల్పడు తుండటంతో ఘర్షణలు తీవ్రస్థాయిలో జరుగు తున్నట్లు చెపుతున్న ప్రభుత్వం తీవ్రంగా అణిచివేస్తామన్నారు.

# 65.76 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ కేసులు

## 66.71 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, డిసెంబరు 18:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి 65.76 కోట్ల మందికి కరోనా సోకి 66.71 లక్షలమందిచనిపోయారు. మరో 38,134 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.96 కోట్లమంది వరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 24.14కోట్లకుపైగా నమోదుకాగా 19.73 లక్షలమందిచనిపోయారు. 7757 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.51 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.73 లక్షలమందిచనిపోయారు. మరో 9362 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.83 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.34 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.05 లక్షలమంది చని పోయారు. మరో 9824 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.22కోట్లకుపైగా నమోదుకాగా మరో 97.47లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.61 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.39 లక్షలమందిచనిపోయారు. మరో 10,199 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.36 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 10.94 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

ఆఫ్రికాదేశాల్లో మొతట్టం 1.27 కోట్లకుపైగా బాధితులుండగా వారిలో 2,58,284 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,181 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా మొత్తం 1.33 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 22,884 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లవరకూ ఉన్నాయి. మరో 5,45, 876 మంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోచేరి సతమతం అవుతున్నారు.

## ఉత్తర కొరియా

# మిసైల్ ప్రయోగం

## జపాన్‌లో ఎమర్జెన్సీ అలర్ట్

**టోక్యో, డిసెంబరు 18:** కిమ్ జోంగ్ ఉన్ నిరంకుశ పాలనకు పెట్టింది పేరు. ఎప్పటికప్పుడు క్షిపణి పరీక్షలు చేపడుతూ తన పొరుగుదేశాలతో పాటు అగ్రరాజ్యం అమెరికాకు సైతం హెచ్చరికలు చేస్తుంటారు. తాజాగా మరోమారు క్షిపణిపరీక్షలు చేపట్టి జపాన్‌లో అలజడి సృష్టించారు. తాజాగా మరోమారు క్షిపణి పరీక్షలు చేపట్టి జపాన్‌లో అలజడి సృష్టించారు. తూర్పు తీరంలోని సముద్ర జలాల్లోకి ఉత్తర అనుమానిత బాలిస్టిక్ మిసైల్ ప్రయోగం చేపట్టినట్లు దక్షిణ కొరియాతో పాటు జపాన్‌అధికారులు వెల్లడించారు. నేటి తెల్లవారుజామున ఈ ప్రయోగం జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ అఫ్‌స్టాఫ్ తెలిపారు. మరోవైపు జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా సైతం ధృవీకరించారు. ఈ క్రమంలో ఎమర్జెన్సీ అలర్ట్ ప్రకటించారు జపాన్ ప్రధాన మంత్రి. కొరియన్ ద్వీపకల్పం, జపాన్ మధ్యలోని సముద్ర జలాల్లోఈ మిసైల్‌పడినట్లు జపాన్ రోణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. అయితే జపాన్ తీరానికి ఎంత దూరంలో పడిందనే విషయాన్ని వెల్లడించలేదు. మరోవైపుజపాన్ ఎక్స్‌క్లూసివ్ ఎకనామిక్ జోన్‌కు వెలుపల పడినట్లు ఆ దేశ జాతీయ టెలివిజన్ పేర్కొంది. అమెరికాను చేరుకునేంత అత్యాధునిక ఖండాంతర బాలిస్టిక్ మిసైల్ పరీక్షలను నిర్వహించబోతున్నామని ఉత్తర కొరియా ప్రకటించిన మూడో రోజే ఈ ప్రయోగం జరగటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఐర్లాండ్ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లియో ఎరిక్ వారడ్కర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** ప్రపంచంలోని ఈ ప్రాంతంలో సంకీర్ణ ఒప్పందాల్లో మధ్యలోనే అధికారాన్ని సునాయాసంగా అప్పగించడమనేది ప్రమాదకర ప్రతిపాదనే అయినప్పటికీ ఐర్లాండ్‌లో మాత్రం ఆ దేశ ప్రధానమంత్రిగా లియో ఎరిక్ వారడ్కర్ (43) శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ప్రధానిగా ఆయనకు ఇది రెండోపర్యాయం. 2017లో తొలిసారి దేశ ప్రధానిగా వారడ్కర్ బాధ్యతలు నిర్వర్తించారు. గత ప్రభుత్వం వారడ్కర్ 2020 నుంచి డిప్యూటీ పిఎంగా, వాణిజ్య మంత్రిగా



సేవలందించారు. ఇప్పటివరకు ప్రధాని బాధ్యతలు నిర్వర్తించిన మైఖేల్ మార్టిన్.. లియో ఎరిక్ వారడ్కర్ మంత్రివర్గంలో డిప్యూటీ ప్రధానమంత్రిగా కొనసాగుతారు. ఐరీష్ పార్లమెంట్‌లో వారడ్కర్‌ను పిఎంగా ఎన్నుకునేందుకు 87 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా 62 మంది ఆయనకు వ్యతిరేకంగా ఓటేశారు. 2020 జూన్ 26న గ్రీన్‌పార్టీ, ఫియాన్నా ఫాయిల్, ఫైన్ గాయెల్ పార్టీలతో కూడిన మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయింది. అయితే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఫియాన్నా ఫాయిల్ పార్టీ నాయకుడు మైఖేల్ మార్టిన్ ఈ యేడాది డిసెంబరు 16 వరకు ప్రధానమంత్రిగా దేశానికి సేవలంది ఆ తర్వాత ప్రధానమంత్రి పదవిని లియో ఎరిక్ వారడ్కర్‌కు అప్పగించాలి. ఇదిలా ఉండగా ఐర్లాండ్‌కు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వారడ్కర్‌కు భారతీయ మూలాలున్నాయి. ఆయన తల్లిదండ్రుల్లో తండ్రి అశోక్ భారత్‌లోని మహారాష్ట్రకు చెందిన వారు కాగా, తల్లి ఐరీష్ మహిళ. ఇక్కడ చెప్పుకోవాల్సిన అంశమేమంటే తాము స్వలింగ సంపర్క నాయకులమని బహిరంగంగానే ప్రకటించిన కొద్దిమందిలో వారడ్కర్ ఒకరు. క్వాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్ అయిన మాథ్యూబారెట్‌తో కలిసి వారడ్కర్ సహజీవనం చేస్తున్నారు. వారడ్కర్ కూడా వైద్యుడే. 2015, జనవరి 18 తన 36 జన్మదినం సందర్భంగా రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వారడ్కర్ తాను స్వలింగసంపర్కుడినని బహిరంగపరిచారు. ఇదిలా ఉండగా.. వారడ్కర్ వైద్యవిద్య పూర్తి చేసిన తర్వాత ముంబైలోని కెఇఎం ఆస్పత్రిలో తన ఇంటర్న్‌షిప్ పూర్తి చేశారు. ఆయన తరుచుగా భారత్‌ను, ప్రత్యేకంగా మహారాష్ట్రను సందర్శిస్తుంటారు. ఆయన చివరిసారిగా తన భాగస్వామితో కలిసి 2019లో భారత్‌కు వచ్చారు. వారడ్కర్ జి-20 సమావేశాల్లో పాల్గొనేందుకు సాధ్యమైనంత త్వరలో భారత్‌కు వచ్చే అవకాశం ఉందని ఐరీష్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ప్రధానిగా బాధ్య తలు చేపట్టిన వారడ్కర్‌ను చాలా అంశాలు చుట్టుముట్టాయి. అందులో ప్రధానంగా చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉత్తర ఐర్లాండ్ ప్రోటోకాల్ అంశం ఒకటి. అలాగే దేశంలో పౌరుల జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతున్నది. మరోవైపు ఉక్రెయన్ నుంచి వస్తున్న శరణార్థుల తాకిడి, ఇప్పటికే పెరిగిపోయిన ఇంధన బిల్లులు వంటి వాటిపై ప్రధాని వారడ్కర్ దృష్టి కేంద్రీకరించాల్సి ఉన్నది.

# ఇంధన ట్యాంకర్ పేలి 19 మంది మృతి, 32 మందికి గాయాలు

**కాబూల్, డిసెంబరు 18:** ఆఫ్ఘన్ రాజధాని కాబూల్‌కు ఉత్తర ప్రాంతంలోని ఒక ఇంధన ట్యాంకర్‌సొరంగంలో పేలడం వల్ల 19 మంది చనిపోగా మరో 32 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సలాంగ్ సొరంగం కాబూల్‌కు ఉత్తరంవైపు 80 మైళ్లదూరంలో ఉంది. 1960లో ఈ సొరంగాన్ని నిర్మించారు. సోవియట్ దండయాత్రకు సాయం చేసేందుకు ఈ సొరంగాన్ని అప్పట్లో నిర్మించారు. ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర దక్షిణప్రాంతాలను ఈ సొరంగం కలుపుతుంది. పర్వాన్‌ప్రావిన్స్‌కు చెందిన ప్రతినిధి హిమాతుల్లా షమీమ్ మాట్లాడుతూ ముందురోజురాతి ఈ సొరంగంలోజరిగిన పేలుడు వల్ల 19 మందిచనిపోయారని వారిలో మహిళలు చిన్నపిల్లలు కూడా ఉన్నట్లు తెలిపారు. శిధిలాల కింద చిక్కుకున్నవారిని వెలికితీసి ఆసుపత్రికితరలించినట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని దర్యాప్తుకొనసాగుతున్నట్లు తెలిపారు. రాత్రి 8.30 గంటలప్రాంతంలో ఈపేలుడు సంభవించిందని అన్నారు. పరవాన్ ఆరోగ్యశాఖ ఇప్పటివరకూ 14 మంది మృతదేహాలు, 24 మంది తీవ్రంగా గాయపడినట్లు ప్రకటించింది. వారిలో ఐదుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు. మిగిలినవారు పూర్తిగా కాలిన గాయాలతో గుర్తుపట్ట లేకుండా ఉన్నట్లు వైద్య అధికారులు తెలిపారు. అంతకుముందు ఈ సొరంగంలో పొగలు రావడంచూసి సిబ్బంది అప్రమత్తం అయ్యారు.

## మొదటి భార్య వ్యతిరేకించిందని రెండో భార్యను చంపి ముక్కలు చేసిన భర్త!

**రాంచీ, డిసెంబరు 18:** జార్ఖండ్ సాహెబ్‌గంజ్‌లో అత్యంత పాశవిక ఘటన వెలుగుచూసింది. రెండో భార్యను భర్త



దారునంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని 50 ముక్కలుచేశాడు. వాటిని తీసుకెళ్లి వివిధ ప్రదేశాల్లో పడేశాడు. నూతనంగా నిర్మిస్తున్న ఓ భవనం వెనుక మృతురాలి కాలు దొరకడంతో పోలీసులు శునకాలను రంగంలోకి దింపి ఆ ప్రాంతమంతా వెతికారు. మొత్తం 18 శరీర భాగాలను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా కొన్ని లభించాల్సి ఉందన్నారు. భర్తను అదుపులోకి తీసుకున్నారు. అతని కుటుంబసభ్యుల ప్రమేయం కూడా ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఆదివాసి తెగకు చెందిన మృతురాలి పేరు రూబిక పహాడిన్ (22). దిల్దార్ అన్సారీ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది.అతనికి అప్పటికే పెళ్లి అయింది. అయినా ఇద్దరూ రెండేళ్లుగా సహజీవనం చేస్తున్నారు.ఈ విషయం మొదటి భార్యకు తెలియడంతో గొడవపెట్టుకుంది. దీంతో రూబికతో వాగ్వాదానికి దిగడంతో ఆమెను హతమార్చాడు అన్సారి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 172, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,952

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 172 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మతి, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,952కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,728 మంది కోలుకోగా 3552మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,672కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

## ప్రశాంతంగా ముగిసిన స్కాలర్‌షిప్ స్కీమ్ పరీక్ష

### 32,807 మంది హాజరు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్(ఎన్‌ఎంఎంఎస్) పరీక్ష ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగిందని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 163 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి అర్హులు. రాష్ట్రంలో మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు 33,900 మంది దరఖాస్తు చేసుకున్నట్టు కృష్ణారావు తెలిపారు. ఆదివారం జరిగిన పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 32,807 మంది హాజరయ్యారు. పరీక్షలో అర్హత సాధించిన వారికి సంవత్సరానికి రూ. 12వేల చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు స్కాలర్‌షిప్ రూపంలో ఆర్థికసాయం అందుతుంది. గత యేడాది ఈ పరీక్షకు రాష్ట్రంలో 21,132 మంది రాయగా.. వారిలో 2,441 మంది అర్హత సాధించి స్కాలర్‌షిప్‌ను పొందుతున్నారు.

### వద్దన్నా వినకుండా సెల్‌ఫోన్ మాట్లాడుతోందని..

## కూతురిని హత్య చేసిన మారుతండ్రి

### పోలీసులకు లొంగిపోయిన నిందితుడు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 18, ప్రభాతవార్త:** వద్దన్నా వినకుండా సెల్‌ఫోన్ మాట్లాడుతోందని కూతురిని మారుతండ్రి హత్య చేసిన ఘటన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాకారానికి చెందిన రెహాముస్నీసా భర్త చనిపోవటంతో ఆటో



డ్రైవర్‌గా పనిచేసే మహ్మద్ సాదిక్ (45)ను వివాహం చేసుకుంది. రెహా మున్నీసాకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండోకుమార్తె యాస్మిన్ ఉన్నీసా (17) తరచుగా ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడటం గమనించిన మారుతండ్రి సాదిక్ ఫోన్ మాట్లాడవద్దని పలుమార్లు హెచ్చరించాడు. అయినప్పటికీ ఉన్నీసా ఫోన్ మాట్లాడుతూ ఉండటంతో ఆదివారం తెల్లవారుజామున క్షణికావేశంతో సాదిక్ ఆమెను గొంతు నులిమాడు. ఇది గమనించిన ఆమె అక్క నౌసీనున్నీసా స్థానికుల సాయంతో ఆమెను గాంధీఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న ముషీరాబాద్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకోవటంతో తానే హత్య చేసినట్లు అంగీకరించిన సాదిక్ పోలీసులకు లొంగిపోయాడు. నౌసీనున్నీసా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## బావిలో దూకి భార్యాభర్తల ఆత్మహత్య

### అనాథలైన ముగ్గురు కుమారులు

**జహీరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** క్షణికావేశంలో దంపతులు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం గోవింద్‌పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలో జరిగిన సంఘటనకు సంబంధించి చిరాగ్‌పల్లి ఎస్‌ఐ కాశీనాథ్ కథనం ప్రకారం.. జహీరాబాద్ మండలంలో అనేగుంట గ్రామానికి చెందిన రాజగిరి వెంకట్, రాజగిరి లక్ష్మిలు వ్యవసాయ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. లక్ష్మి పుట్టిల్లు అయిన మండలలోని గోవింద్‌పూర్‌కు భార్య భర్తలు ఇద్దరు కలిసి వెళ్లారు. ఆదివారం ఉదయం భార్యభర్తలు ఇద్దరు లక్ష్మి తల్లిదండ్రులు వ్యవసాయ చేసుకుంటున్న పొలం వద్దకు వెళ్లి గొడవపడ్డారు. గొడవపడిన దంపతులు క్షణికావేశంలో అటుగా ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న చిరాగ్‌పల్లి ఎస్‌ఐ కాశీనాథ్ సంఘటన స్థలానికి చేరుకుని బావిలో నుంచి శవాలను వెలికి తీసి బంధువుల ఫిర్యాద మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు. మృతి చెందిన దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. తల్లిదండ్రుల మృతితో ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు.

## రజక వృత్తిదారులకు రుణాలివ్వాలి

### సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** రజక వృత్తిదారులకు రుణాలివ్వాలని తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారఉల సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా 2వ మహాసభ నగర అధ్యక్షుడు సి.వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 10లక్షల మంది రజక వృత్తిదారులున్నారని, 75 ఏళ్ళ స్వతంత్ర కాలంలో రజకులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగంలో తీవ్రంగా వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రజక ఫెడరేషన్ ద్వారా ప్రతి వృత్తిదారుడికి రూ.2లక్షల రుణం అందించాలని, గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని డివిజన్‌లలో మోడ్రన్ దోబీఘాట్‌లు నిర్మించాలని, ఉచిత విద్యుత్తు పథకాన్ని ఎల్‌టి-4లో చేర్చి అదనపు ఛార్జీలు పడకుండా చూడాలని కోరారు. 50ఏళ్ళు నిండిన వారికి వృద్ధాప్య ఫించన్‌లు, రక్షణ చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రజక వృత్తిదారుల సంఘం నగర కార్యదర్శి జి.నరేశ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జ్యోతి ఉపేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.గోపాల్, యాదమ్మ, నాగేశ్, సోషల్ మీడియా నగర కన్వీనర్ రాపర్తి ప్రభాకర్, ఎం.రమేశ్, లోంకా సోమయ్య, కె.స్వామి, బి.బిక్షపతి, కె.యాదగిరి, లక్ష్మయ్య, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయంగా కొమురవెల్లి మల్లన్న కళ్యాణోత్సవం

- ప్రభుత్వం తరపున బంగారు కిరీటం
- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రులు



స్వామివారికి ప్రభుత్వం తరపున బంగారు కిరీటం సమర్పిస్తున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి / కొమురవెల్లి, డిసెంబరు 18, ప్రభాతవార్త :** భక్తుల కొంగు బంగారం కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి క్షేత్రంలో ఆదివారం ఉదయం 10.45 గంటలకు అంగరంగవైభవంగా జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, యాదగిరిరెడ్డి, ఎంపి ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వం తరపున బంగారు కిరీటం, స్వామివారి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. దేవాలయ ప్రాంగణంలోని తోటబావి వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక వద్ద వైదికుల మంత్రోచ్ఛారణలు, భాజాభజంత్రీలతో స్వామివారి కల్యాణాన్ని వెండి సింహాసనంపై కన్నుల పండువగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించడానికి రాష్ట్ర నలు మూల నుంచి భక్తజనం వేలాదిగా మల్లన్న దేవాలయానికి తరలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలు మల్లన్న శరణు శరణు అంటూ జయజయధ్వానాలు, స్వామి నామస్మరణతో మార్మోగాయి. స్వామివారి కల్యాణోత్సవాన్ని వీరశైవ ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించారు. గర్భాలయంలో స్వామి తరపున పడిగన్న వంశస్తులు మల్లికార్జున్, మాధవి, మహా దేవుని వంశస్థులు శంబయ్య అనసూర్య దంపతులు తోట బావి వద్ద నిర్వహించిన కల్యాణంలో వరుడు వంశస్థులు మహా దేవుని రవికుమార్ దంపతులు, వధువు పడిగన్నెగారి మల్లేశం దంపతులు పాల్గొ న్నారు. అంతకుముందు స్వామి, అమ్మ వార్ల ఉత్సవవిగ్రహాలను అర్చ కులు ఆలయం నుంచి పోలీసు బొమ్మ, రాతిగేరలు, ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. మేళతాళాలు, కొలాటాలు, చెక్క భజనలు, వేద పాఠశాల విద్యార్థుల శివకీర్తనలు, ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణలతో కల్యాణవేదిక వద్దకు తీసుకవచ్చారు. కాగా కల్యాణోత్సవం మహారాష్ట్రంలోని షోలాపూర్‌కు చెందిన భార్సీ పీఠాధిపతి పర్యవేక్షణలో జరిగింది. వీర శైవ ఆగమ పండితులు, పురోహితులు, నడిపుడి మఠం భవనయ్యస్వామి, నందుల మఠం శశిభూషణ సిద్ధాంతి, భవనేశ్వర్, జ్ఞానేశ్వర్ స్వామిలతోపాటు ఆగమ పాఠశాల వేద పండితులు, విద్యార్థులు స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవంతో మూడు నెలలపాటుసాగే స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమ య్యాయి. కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, కార్పొరేషన్ చైర్మన్లు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, జడ్పీటిసి సిద్ధప్ప, ఎంపిపి తలారి కీర్తన, సర్పంచ్ సార్ల లత, ఆలయ ఇఒ బాలాజీ, అలయ పాలకమండలి చైర్మన్ గీస భిక్షపతి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ల పోస్టుల దరఖాస్తు గడువు పెంపు

### 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ కార్యాలయంలో.. అలాగే జిల్లా ప్రాజెక్ట్ డైరక్టర్ కార్యాలయాల్లో కోఆర్డినేటర్స్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్స్ పోస్టుల భర్తీకి స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును పెంచారు. పై పోస్టుల భర్తీ కోసం అర్హులైన వారి నుంచి ఈ నెల 10 నుంచి 22 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ ఈ నెల 7న నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దరఖాస్తులను స్వీకరించడానికి గడువును పెంచుతూ పాఠశాల విద్య డైరక్టర్ ప్రొసిడింగ్స్ జారీ చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 24 వరకు స్వీకరించాలని ఆదేశిస్తూ హైదరాబాద్, వరంగల్ ఆర్‌జేడీలతోపాటు.. డీఈవోలను ఆదేశిస్తూ ప్రొసిడింగ్స్ జారీ చేశారు. సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ కార్యాలయంలో.. అలాగే జిల్లా ప్రాజెక్ట్ డైరక్టర్ కార్యాలయాల్లో కోఆర్డినేటర్స్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్స్ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్య డైరక్టర్ ఈ నెల 7న నోటిఫికేషన్ నంబర్ 4136/ఎస్ఎస్/టీ1/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. అర్హులైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్ దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో సూచించారు. దరాఖాస్తులను ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. జనవరి మొదటి వారంలో ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహిం చనున్నారు. హైదరాబాద్‌లోని సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో కోఆర్డినేటర్స్ పోస్టులకు గెజిటెడ్ హెడ్మాస్టర్స్ నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులుగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. జిల్లాల్లోని జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయంలో కోఆర్డినేటర్స్‌తోపాటు అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. జిల్లా స్థాయిలో అయితే గెజిటెడ్ హెడ్మాస్టర్స్‌తోపాటు.. స్కూల్ అసిస్టెంట్స్ కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. స్కూల్ అసిస్టెంట్స్ 5 సంవత్సరాల అనుభవం తప్పనిసరిగా ఉండాలి. అలాగే ఇప్పటికే పనిచేసిన వారు కూడా అర్హులే కాబట్టి వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# తెలంగాణను దోచుకున్నది చాలక ఇక బిఆర్ఎస్

- ప్రతిపక్షాలు మోడీని విమర్శించడం పరిపాటిగా మారింది: ఎంపి కె.లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రతిపక్ష పార్టీలు ప్రధాని మోడిని విమర్శించడం పరిపాటిగా అయినా, ప్రధానికి కనీస మర్యాద పాటించడం సహజం అని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, పార్లమెంటు సభ్యులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ మోడిని విమర్శించడం, మళ్లీ ముఖం చెల్లక కలవలేని దుస్థితి నెలకొందన్నారు. తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసమైన మోడితో సదస్సులో పాల్గొనడం లేదన్నారు. దేశ ప్రతిష్ఠకు ముడిపడిన జి20 సమావేశంలో సైతం కెసిఆర్ వెల్లకపోవడం ఫక్తు రాజకీయం అన్నారు. కుట్రలు కుతంత్రాలు చేసి రాజకీయం చేయడమే అన్నారు. తెలంగాణ ప్రజల కోసం, నిధుల కోసం మాత్రం ఆలోచన లేదన్నారు. ప్రధాని,కేంద్ర మంత్రులు, గవర్నర్ ఎవరితోనూ ప్రోటోకాల్ పాటించని వ్యక్తి అన్నారు. తెలంగాణను దోచుకున్న చాలక బిఆర్ఎస్ పెడుతున్నాడు అన్నారు. తెలంగాణ ప్రజల తిరస్కారానికి కెసిఆర్ గురయ్యారన్నారు. తమ అక్రమ సంపాదన నిలుపుకోవడానికి బిఆర్ఎస్ అన్నారు. ఎన్ని విన్యాసాలు చేసిన వచ్చింది ఎవరూ లేరన్నారు. చివరకు ఆప్త మిత్రుడు అయిన మజ్లీస్ అధినేత కూడా రాకుండా కూతురి పెళ్లి పత్రిక ఇచ్చి వెళ్లాడన్నారు. కేంద్రం ద్వారా వచ్చిన నిధులకు లెక్క చెప్పకుండా యుసిలు ఇవ్వకుండా తొండి ఆటలు ఆడుతున్నాడన్నారు. వచ్చిన నిధులు ఎటువైపు మళ్లిస్తున్నారో చెప్పకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారడన్నారు. కేంద్రాన్ని బదనాం చేయడమే కెసిఆర్ ఎజెండా అన్నారు. ఆదాయం ఖర్చుల విషయంలో ముందుచూపు లేకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారన్నారు. అన్ని ధరలు పెంచి ప్రజల మీద నడ్డి విరుస్తుందన్నారు. ఇన్ని ఆదాయాలు వచ్చినా జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ భూములు కూడా అమ్ముతున్నారని, ఆ సొమ్ములు ఎక్కడికి పోతున్నాయన్నారు. కొత్త కొలువుల జాడ లేకుండా చేస్తున్నారన్నారు. మీ నిర్వాకం వల్ల నిరుద్యోగ భృతిరాలేదని, ఉద్యోగాలు రాలేదన్నారు. వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని మెట్రోరైలుకుఅన్నారు. మరికేంద్రం నుంచి ఇచ్చిన నిధులు ఎందుకు చెప్పలేదన్నారు. పరివార్ సర్కార్, బార్ సర్కార్, బక్వాస్ సర్కార్, శరాబ్ సర్కార్, దేశం మొత్తం మద్యం అమ్ముడమే మీ లక్ష్యం అన్నారు. ముందస్తు ఎన్నికలు కాదు, జమిలి ఎన్నికలే బిజెపి విధానం అన్నారు. టిఆర్ఎస్ పెట్టిన స్కీములు అన్ని స్కాములు అన్నారు. మోడి విధానాల వల్ల దేశం స్థిరమైన జడిడిపి ఉందని, ద్రోవ్యోల్బణం అగ్రదేశాల కంటే తక్కువగా ఉందన్నారు.

### సిఎంకు దమ్ముంటే యాదగిరిగుట్టలో

# ప్రమాణంచేసి నిర్దోషిత్వాన్ని చాటుకోవాలి

### బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిపై బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి, టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన నువ్వు... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి సవాల్ విసిరేది అంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ముందు బండి సంజయ్ సిఎం కెసిఆర్‌కు విసిరిన సవాల్‌ను స్వీకరించి, కెసిఆర్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీ సిఎం కెసిఆర్ యాదగిరిగుట్టకు రాలేదు, అందుకే ఎమ్మెల్యేలకు ఎర కేసు అంతా కూడా కెసిఆర్ కనుసన్నలల్లోనే ఆయన అద్భుత దర్శకత్వంలోనే జరిగిందని ప్రజలు భావిస్తున్నారన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో తప్పుడు ప్రమాణాలు చేసి నీ మీదున్న కేసుల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తే ప్రజలు గుడ్డి నమ్మె పరిస్థితి లేదన్నారు. త్వరలోనే దర్యాప్తు సంస్థల దర్యాప్తులో అనిన విషయాలు బయటపడతాయని పైలెట్ రోహిత్‌రెడ్డిని హెచ్చరించారు. అసలు నీ స్థాయికి, మా భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఒక్కడు చాలని, నువ్వు ఎన్నిక అబద్ధపు సవాళ్లు విసిరినా చివరికి నీ మీ ఉన్న కేసుల్లో నవ్వు జైలుకు వెళ్లక తప్పదని సుభాష్ జోస్యం చెప్పారు. ఇక నీ మొయినాబాద్ ఫాం హౌజ్‌లో మీ కెసిఆర్ డైరక్షన్‌లో మీరాడిని డ్రామాలో కూడా నిజనిజాలు నిగ్గుతేలుతాయన్నారు. దొంగ విద్యార్థులతో ఎన్నికల సంఘాన్ని కూడా తప్పుదోవ పట్టించారని పైలెట్ రోహిద్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. తప్పుడు ఎన్నికల అఫిలడవిట్ సమర్పించిన పైలెట్ రోహిత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని, అతనిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.

## యాసంగిలో రైతు బంధు కింద రూ.7,600 కోట్లు: మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి 10వ విడతగా రాష్ట్రంలోని రైతు బంధు కింద 7,600 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి లోపు అందరు రైతులకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో 65 లక్షల మందికి రైతు బంధు నిధులు జమ చేస్తామన్నారు. ఇప్పటి వరకూ 9 విడతలుగా 58 వేల కోట్ల రూపాయలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ 10వ విడతతో తెలంగాణలో 66 వేల కోట్ల రూపాయలకు రైతు బంధు సొమ్ము పంపిణీ చేసినట్లవుతుందని వివరించారు. దేశంలోనే నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న మొట్టమొదటి పథకమని చెప్పారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న చేయూత దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదని తెలిపారు. 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, సాగు నీటి సరఫరా చేయడంతో రైతుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,236 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3032 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,04,402 మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,082మంది కోలుకోగా (99.51శాతం) ఆదివారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 43కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ముగ్గురికి కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

## విద్యుత్‌ను పొదుపు చేయాలి

### ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ సతీష్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** విద్యుత్, ఇంధనాన్ని ప్రతీ ఒక్కరూ పొదుపుగా వినియోగించాలని తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (రెడ్కో) చైర్మన్ వై సతీష్‌రెడ్డి సూచించారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ నిర్వహించిన ఎనర్జీ వాక్‌ను ప్రారంభించిన తదుపరి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కర్బన ఉద్గారాలను తగ్గించాలన్నారు. ఇంధనాన్ని అనవరంగా వినియోగించ వద్దని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎల్ఇడి లైట్లు, బిఎల్‌డిసి ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇంధన పరిరక్షణ, కాలుష్య రహిత పర్యావరణం కోసం రోడ్కో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ చైర్మన్ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతుల్లో పత్తి సాగు

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఆధునిక విధానంలో పత్తి సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఆధునిక సాంద్రత పద్ధతిలో చైనా దేశంలో ఒక్కో ఎకరంలో 20 నుండి 30 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తున్న నేపథ్యంలో తెలంగాణలోనూ అదే స్థాయిలో, అటువంటి విధానాలతో పత్తి దిగుబడి తీసుకు రావాలని భావిస్తోంది. ఇప్పటికే తెలంగాణ పత్తికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. దీంతో పత్తిలో అధిక దిగుబడులు సాధించేందుకు గాను ఆధునిక పద్ధతుల్లో పత్తి పంటనున సాగు చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసింది. ఈ నేపథ్యంలో వానాకాలం సీజనులో నల్లగొండ జిల్లాలో 1,356 ఎకరాలు, సూర్యాపేట్ జిల్లాలో 188 ఎకరాలు, భువనగిరి జిల్లాలో 300 ఎకరాల్లో అధిక సాంద్రత పద్ధతిన పత్తిని సాగు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఇదే విధానంతో పత్తిని ప్రయోగాత్మకంగా సాగు చేసి అధిక దిగుబడి సాధించారు. ఈ ఫలితాల ఆధారంగా ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు సిద్ధమైంది.

## డిస్కం తప్పిదాలకు జనాన్ని బలి చేస్తారా?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** విద్యుత్ లైన్ల లోపాలకు, కరెంటు కొనుగోళ్ల అవకతవకలకు, డిస్కం తప్పిదాలకు, సర్కార్ చెల్లించాల్సిన బకాయిలకు జనాన్ని బలిచేస్తారా అంటూ వైస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జనం నడ్డి విరిచి బిల్లుల రాబడుతారా అంటూ ట్వీట్టర్‌లో ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో ఎత్తిపోసిన నీళ్లను సముద్రంలో పోసి, తొమ్మిది వేల కరెంటు బిల్లులను ఇప్పుడు జనం నెత్తిన మోపుతున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ధనిక రాష్ట్రంలో దనం మాయమైందని, బంగారు తెలంగాణలో బంగారం మాయమైందన్నారు. జనాలకు గాల్లో మేడలు కట్టి, ఫాంహౌజ్ కోసం కోటలు కట్టుకున్నారన్నారు. ఫాంహౌజ్ పాలనకు మల్యాం చెల్లించాల్సింది తెలంగాణ ప్రజలా అంటూ ప్రశ్నించారు. కరెంటు బిల్లులు కట్టాల్సిన ప్రభుత్వ శాఖల బకాయిలు 2014లో రూ.1302 కోట్లు ఉండగా, 2022 నాటికి రూ.20,841 కోట్లకు ఎందుకు పెరిగిందన్నారు. తప్పుడు విధానాలు దోచుకోవటమే తప్పించి ప్రజలకు మేలు చేసే సోయి లేదన్నారు. కెసిఆర్ స్వార్థ పాలనకు తెలంగాణ ప్రజల మీద పడనున్న భారం రూ.17వేల కోట్లు అన్నారు. ఓటు వేసిన పాపానికి ప్రజలకు నెత్తిన ఇంత భారం మోపుతారా అన్నారు. కాసుల కకుర్తి కోసం ఎత్తిపోతల పేరుతో ఎత్తేసిన సొమ్ము ఒక పక్క, వాటి నిర్వహణ భారం తలకు మించడం ఇంకోపక్క అన్నారు. 2014లో ఇరిగేషన్ శాఖ విద్యుత్ బకాయిలు రూ.107కోట్లు అయితే 2020 నాటికి రూ.9268కోట్లకు పెరిగిందన్నారు. మీ మోసం బద్ధమైంది. మీ ధన దాహం తెలంగాణ ప్రజలకు శాపమైందన్నారు.

# సంగీతం, సాహిత్యం మేళవించిన రూపమే గజల్స్

- భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ
- ప్రారంభమైన దక్షిణ భారత గజల్ కవుల మహాసమ్మేళనం




ప్రసంగిస్తున్న తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 18, ప్రభాతవార్త:** సంగీతం, సాహిత్యం మేళవించిన రూపమే గజల్స్ అని తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ భారత గజల్ కవుల మహాసమ్మేళనం నిర్వాహక సంస్థ అధినేత, కళా రత్న బిక్కి కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. మహాసమ్మేళనాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన మామిడి హరికృష్ణ ప్రారంభించి ప్రసంగించారు.

ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయలక్ష్మిపండిట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం చైర్మన్ డాక్టర్ నాళేశ్వరం శంకరం, ప్రముఖ సాహితీవేత్త, ఎపి మైన్స్ విభాగం విశ్రాంత డైరెక్టర్ వీడీ.రాజగోపాల్, విమల సాహితీ అధినేత, ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ జల్ది విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు. మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ఎక్కడైతే అక్షరానికి రాగం, సాహిత్యం తోడైతే అద్భుత సాహిత్యం ఆవిష్కృత మవుతుందని, ఫలితంగా సాహిత్యం ఆలోచనామృతంగా మారుతుందని అన్నారు.

గజల్ వర్క్‌షాపును ముఖ్యఅతిథిగా ఎపి అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు హాజరై ప్రసంగించారు. గజల్ ముషాయిరా కార్యక్రమాన్ని ప్రముఖ గజల్ రచయిత ప్రొఫెసర్ ముకుంద సుబ్రహ్మణ్యశర్మ ప్రారంభించారు.

ముగింపు సభకు ముఖ్యఅతిథిగా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ హాజరై విశ్వ పుత్రిక జాతీయ లిటరరీ అవార్డులను వివిధ రాష్ట్రాలకు చెందిన కవులకు, కవయిత్రులకు అందించి గౌరవించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ గజల్ రచయిత్రి కులకర్ణి రమాదేవి వ్యవహరించారు.

# మేం అణుబాంబుతో ఉన్నామని భారత్ గుర్తుంచుకోవాలి

### పాకిస్థాన్ మంత్రి షాజియా మారీ



**ఇస్లామాబాద్, డిసెంబరు 18:** పాకిస్థాన్ ఒక అణ్వాస్త్రదేశం అని భారత్ గుర్తుంచుకోవాలని పాకిస్థాన్ మహిళా మంత్రి షాజియా మారీ భారత్‌పై దుందుడుకు వ్యాఖ్యలు చేసారు. తమ అణ్వాస్త్రహోదా మౌనంగా ఉండేందుకు కాదని అవసరమైతే వెనుకంజ వేసే ప్రసక్తే ఉండదని షాజియా అన్నారు. ఎలా జవాబు ఇవ్వాలో పాకిస్థాన్‌కు తెలుసు. చెంపమీద కొడితే ఊరికే చూస్తూ ఉండిపోదు. అదేస్థాయిలో బదులి స్తుంది. మా వద్ద అణుబాంబు ఉందన్న విషయం భారత్ మరిచిపోకూడదు, భారత ప్రధాని మోడీ దేశంలో విద్వేషాన్ని వ్యాపింపచేస్తున్నారు. హిందూయిజం, హిందూత్వ అంశాలు మోడీ సర్కారులో విజృంభించి కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. భారత్‌ముస్లింలను ఉగ్రవాదంతో ముడివేస్తోందంటూ షాజియా మారీ మండిపడ్డారు. అంతకుముందు పాకిస్థాన్ విదేశాంగమంత్రి బిలాలవల్‌భుట్టోచేసిన వ్యాఖ్యలు భారత్‌లో బిజెపి వర్గాలను తీవ్ర ఆగ్రహానికి గురిచేసాయి. గుజరాత్‌లో ఊచకోతకు కారకుడు మోడీ అంటూ భుట్టో వ్యాఖ్యానించారు. ఇపుడు భుట్టోకు మద్దతుగా షాజియా ఈ వ్యాఖ్యలుచేయడంతో భారత్‌పై వ్యతిరేక వ్యాఖ్యలుచేసేందుకు పాకిస్థాన పనిగట్టుకుని ముందుకువస్తున్నట్లు తెలుస్తోంది.

# దివ్యాంగులకు 4శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

### డిఎస్టీ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యఆరోగ్య శాఖలో వివిధ ఉద్యోగాలలో దివ్యాంగులకు 4శాతం రిజర్వేషన్లు కల్పించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ డీఫ్(డిఎస్డీ) ఆలిండియా కమిటీ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, జాతీయ కోకన్వీనర్‌లు వి.భారతతి, కె.వెంకటేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు శిబిరాలు ఏర్పాటులో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ డిఈఓ పోస్టులకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, కాని ఈ పోస్టులు దివ్యాంగుల కోటాలో కేటాయించకపోవడం అన్యాయమని, గత 4 సంవత్సరాలుగా దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వల్ల వయోపరిమితి నష్టపోవడం జరిగిందని అన్నారు. వైద్యఆరోగ్య శాఖ కమిషనర్ వెంటనే స్పందించి దివ్యాంగులకు 4శాతం కోటాలో 'కంటివెలుగు' కార్యక్రమంలో భాగంగా డిఈఓ పోస్టుల భర్తీలో అవకాశం కల్పించాలని, లేనిచో పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బిగ్ బాస్ సీజన్ 6

## విన్నర్ రేవంత్.. రన్నరప్‌గా శ్రీహాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** బిగ్ బాస్ రియాల్టీ షో సీజన్-6 గ్రాండ్ ఫినాలే ఫలితం వెలువడింది. రేవంత్‌ను విజేతగా హోస్ట్ నాగార్జున ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్ భావోద్వేగానికి గురయ్యాడు. హౌస్‌మేట్స్,ఆడియన్స్ సహా అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. తన గెలుపునకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. తాను గెల్చుకున్న ట్రోఫీని తన కూతిరికి అంకితమిచ్చాడు.దీంతో రేవంత్ రూ.10 లక్షల క్యాష్ ప్రైజ్, రూ.25లక్షల విలువైన ప్లాట్,కొత్త కారును బహుమతిగా అందించారు. ఇక అంతకు ముందు హౌస్‌లోకి వెళ్లిన కింగ్ నాగార్జున తన గోల్డెన్ బాక్స్‌లో రూ.40 లక్షలు తీసుకెళ్లాడు. వాటిని శ్రీహాన్‌కు ఆఫర్ చేయగా, అంగీకరించి తీసుకొని బయటకు వచ్చేశాడు. దీంతో ఫినాలేలో రేవంత్ విన్నర్‌గా నిలిచాడు. అయితే ఓటింగ్ ప్రకారం... రేవంత్ కంటే శ్రీహాన్ టాప్ వన్‌లో ఉన్నాడని నాగార్జున అనౌన్స్ చేశారు.

# సకల జీవరాశులు సంక్షేమంతో ఉండాలి

### తిరుమలలో ముగిసిన

### శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** పలు దేశాల్లో కరోనా మహమ్మారి తిరిగి వ్యాపిస్తున్నట్లు సంకేతాలు అందుతున్న నేపథ్యంలో ప్రపంచ మానవాళితో బాటు సకల జీవరాశులు ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించి శ్రీనివాస విశ్వశాంతి మహా యాగం నిర్వహించడం జరిగిందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. కరోనా మహమ్మారి ప్రజలనుంచి దూరంగా వెళ్ళాలని, సకల జీవ రాశులు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవదేవుడు ఏడుకొండలవాడిని ప్రార్థిస్తూ తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞానపీఠంలో చేపట్టిన విశ్వశాంతి మహా యాగం ఆదివారం మహాపూర్ణాహుతితో ముగి సింది.

లోకక్షేమం కోరుతూ తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు 21మంది రుత్వికులతో, 7 హోమగుండాలలో ఈ యాగం నిర్వహించారని పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి ఉద్ఘాటించారు. లోకకల్యాణం కోసం చేసే ఇలాంటి యాగాల వల్ల అద్భుతమైన ఫలితాలు అందుతాయని, ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సు లందాలని పెద్దజీయర్,చిన్నజీయర్ స్వాములు ఆకాంక్షించారు. విశ్వశాంతి మహాయాగం లో ముందుగా విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, అగ్నిప్రణయనం, కుంభారాధన, ఉక్తహోమాలు, కలశాభిషేకం నిర్వహించారు. ఆ తరువాత రుత్వికులను సన్మానించి తీర్థప్రసాదం అందించారు. అంతకుముందు ధర్మగిరిలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణశేషాచలదీక్షితులు, వైఖానస ఆగమ సలహాదా రుడు మోహనరంగాచార్యులు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఐటి జిఎం సందీప్, విజిఓలు బాలిరెడ్డి, గిరిధర్, అర్చకులు పాల్గొన్నారు.

**శ్రీవారికి బంగారుకంఠాభరణం సమర్పణ:** ఆదివారం ఉదయం తిరుమల ధర్మగిరిలో జరిగిన శ్రీనివాస విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు అనంతరం శ్రీవారి ఆలయం చేరుకున్నారు. ఉదయం వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలతరెడ్డి తయారుచేయిం చిన 2.12గ్రాముల బంగారు కంఠభరణాన్ని ఆల యంలోపల డిప్యూటీ ఇఓ రమేష్‌బాబుకు అంద జేశారు. ఈ కంఠాభరణాన్ని శ్రీదేవి సమేతబంగారు కంఠాభరణాన్ని స్వామివారికి సమర్పించరు. తిరుమలలో విశ్వశాంతి మహాయాగం విజయ వంతంగా ముగియడంతో ఈ కానుక సమర్పించామని ఛైర్మన్ తెలిపారు. తిరుమలలో ఇప్పటి వరకు జరగని ఈ యాగాన్ని తాము నిర్వహించడం తమ అదృష్టమని అన్నారు.

# వైఎస్సార్సీ మళ్లీ రాదు..

### ఎపి ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీలనివ్వను

### వారాహిలో పర్యటిస్తా.. ఎవరాపుతారో చూస్తా

### కౌలురైతు భరోసా యాత్ర సభలో పవన్



ఆదివారం పల్నాడుజిల్లా ధూళిపాళ్లలో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), డిసెంబరు 18, ప్రభా తవార్త:** వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీ అధికారం లోకి రాకుండా చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు కొణిదల పవన్‌కళ్యాణ్ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ గ్రామంలో ఆదివారం జరిగిన కౌలు రైతు భరోసాయాత్ర సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపాను అధికారంలోకి రానివ్వమన్నారు. వైకాపా అధికారంలోకి రాకుండా చూసే బాధ్యత తనదేనన్నారు. రాష్ట్రంలో మళ్ళీ వైకాపా ప్రభుత్వం వస్తే అరాచకాలు ఎక్కు వవుతాయన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం తగ్గాలన్నారు. కొంత మంది వైకాపా గాడిదెలు తనపై విమర్శలు చేస్తున్నారని, ఆ గాడిదెల గాండ్రింపులకు తాను భయపడనన్నారు.

సత్తెనపల్లిలో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తినుండి అధికారపార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఎవరికైనా పెన్షన్ రావా లన్నా, కౌలు రైతు మరణిస్తే ఇన్సూ రెన్స్ రావాలన్నా అధికారపార్టీ నాయకులు లంచాలు అడుగుతున్నారన్నారు. ఇటీవల విజయవాడలో వైకాపా నిర్వహించిన బిసి సదస్సు వల్ల బిసిలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. బిర్యానీకి, రొయ్యల వేపుడికి బిసిలు అమ్ముడుపోరన్నారు. బిజెపి, టిడిపికి అమ్ముడుపోయే కర్మ తనకు లేదన్నారు. నేను తప్పు చేస్తే నా చొక్కా పట్టుకొని అడిగే హక్కు మీకు ఇస్తున్నానన్నారు.

నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనుకుంటే సరిపోదని రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటే తాను ముఖ్యమంత్రి అవుతానన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఒక దగ్గరికి చేర్చడమే తన కర్తవ్యమన్నారు. అక్రమాలకు పాల్పడే వైకాపా ప్రభుత్వాన్ని తప్పక ఓడిస్తామన్నారు. జనసేన పార్టీకి అధికారం ఇస్తే అవినీతి జరగకుండా పాలన అందిస్తామన్నారు. తనను తొక్కాలని చూస్తే పైకి లేస్తానన్నారు. తన వారాహి వాహనాన్ని అడ్డుకుంటే తన సత్తా చూపిస్తానన్నారు. 2014 ఎన్నికల్లో మాదిరిగా 2019లో కూడా ప్రతిపక్షాలు అన్ని కలిసి పోటీ చేసినట్లయితే వైకాపా అధికారంలోకి వచ్చేది కాదన్నారు. వైకాపా ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు, రౌడీయిజం పెరిగిపోయాయన్నారు. ఇప్పటివరకు అధికారం అన్నది అణగారినవర్గాలకు అధికారం అందించాలనేదే తన లక్ష్యమన్నారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన పల్నాడులో పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. తాను సమావేశానికి వెళ్తుంటే రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నుండి పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు సైతం అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంటే పోలీసులు, అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారన్నారు. సభకు ముందు సత్తెనపల్లి పట్టణానికి వస్తున్న పవన్‌కళ్యాణ్‌ను నందిగం అడ్డరోడ్డు నుండి ధూళిపాళ్ళ గ్రామం వరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలవర్షం కురిపిస్తూ తీసుకువచ్చారు. సత్తెనపల్లి పట్టణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. అదే విధంగా ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన బొర్రా వెంకట అప్పారావు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహార్, వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సాంబశివరావు, నాయకులు తవిటి భవన్నారాయణ, తోట నరసయ్య, గ్రంధి సదాశివరావు, రాజు శ్రీను, కేదారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ ఐఎఎస్ అధికారి

# శ్రీలక్ష్మికి ఢిల్లీ పిలువు



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సీనియర్ అధికారి యర్రా శ్రీలక్ష్మికి ఢిల్లీ నుంచి పిలువు వచ్చింది.సివిల్స్ అధికారులకు కేంద్రం మిడ్ కేరియర్ ట్రైనింగ్ ఇస్తోంది.ఇందుకు అనుగుణంగా డీపీటీవో కా ర్యశాలను నిర్వహిస్తోంది.ఈ శిక్షణ తీసు కుంటేనే సీనియర్ ఐఎఎస్ అధికారులు కేంద్ర సర్వీసుల్లోకి వెళ్ళడానికి డీపీటీవో అనుమతినిస్తుంది.

ఈ శిక్షణను ఐఎఎస్ అధికారుల్లో శ్రీలక్ష్మితో పాటు పలువురు పొందలేదు,1994,1095,1996 బ్యాచ్‌లకు చెందిన వారు 1991లోను అంటే 1994 కంటే ముందు నుంచి సర్వీసులో ఉన్న ఐఎఎస్ అధికారులు ఈ శిక్షణను పూర్తి చేసుకోలేదు.404 మంది ఐఎఎస్ అధికారులు ఈ శిక్షణను పూర్తి చేసుకోవాలని డీపీటీవో ఆదేశించింది.అందులో 251మంది అధికారులకు గతంలో అయిదు పర్యాయాలు డిపిటివో శిక్షణకు ఆహ్వానించింది. వారందరిలో మన రాష్ట్ర పట్టణాభివృద్ధి,పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మితో పాటుగా జి,అనంతరాము ఆర్పీసీసోసిడియా(1991),ఎంటీ కృష్ణబాబు(1993),ఎంటీ కృష్ణబాబు,అనిల్‌కుమార్ సింఘాల్(1993)లకు డిపిటివో చివరి అవకాశా న్నిచ్చింది.1995 బ్యాచ్ ఐఎఎస అధికారుల్లో ఎ,వాణి కృష్ణప్రసాధ్, జి,జయలక్ష్మి. లవ్ అగ ర్వాల్(1996), శశిభూషణకుమార్(1996),ముద్దాడ రవిచంద్ర(1996),కె.సునీత(1996)కు శిక్షణ కల్పిం చారు వచ్చే ఏడాది ఏప్రిల్ 10 నుంచి 28వ తేది వరకు ముస్సోరీలోని లాల్ బహుదూర్ శాస్త్రి,నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 20వ తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పటికి ఇబ్బందయితే మార్చి13 తేది వరకు డిపిటివో అవకాశం కలి ్పంచింది. ఏప్రిల 9వ తేది నాటి శిక్షణకు వచ్చే సీనియర్ ఐఎఎస్ అధికారులు అకాడమీలో రిపోర్టు చేయాల్సి వుంటుంది.ప్రస్తుతం డిపిటివో శిక్షణకు ఆహ్వానించిన శ్రీలక్ష్మి 2026 వరకు సర్వీసులో ఉండనున్నారు.2024 తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వస్తే శ్రీలక్ష్మి ఏపీలో సీఎస్ అవుతారని ప్రభుత్వవర్గాల్లో ప్రచారం జరుగుతుంది.నిజానికి ఇటీవల ఎంపికల్లో శ్రీలక్ష్మే సీఎస్ కావాల్సి వుంది.అందుకు కార్యరంగం సిద్ధమైన తరుణంలో అనారోగ్య కారణాల వలన,ఇంకా సర్వీసు ఉన్నందున ఆమె అందుకు అంగీకరించలేదు,ఇప్పటి వరకు కేంద్రం మిడ్ కేరియర్ ట్రైనింగ్ ఆమె తీసుకోక పోవడానికి అనారోగ్య కారణాల వల్లే,అయితే ఈ పర్యాయం ఆమె శిక్షణ తీసుకునే అవకాశం ఉంది.

### మిడ్ కెరియర్ శిక్షణకు లాస్ట్‌ఛాన్స్ అని వెల్లడి

# ఎయిర్‌పోర్టు వరకు మెట్రో నిర్మాణ కసరత్తు వేగవంతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 18:** ఎయిర్‌పోర్టు వరకు మెట్రో నిర్మాణ కసరత్తును హైదరాబాద్ ఏయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ వేగవంతం చేసింది. ఎయిర్‌పోర్టు మెట్రో మార్గాన్ని ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి,ఇంజనీర్లు,సర్వే అధికారులు ఆదివారం సర్వే నిర్వహించారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి నార్సింగ్ జంక్షన్ వరకు మెట్రో మార్గాన్ని ఈ బృందం పరిశీలించింది. దాదాపు 10కి.మీ. కాలినడకన ఎండీ, ఇంజనీర్లు,సర్వే బృందాలు పరిశీలించాయి. స్టేషన్ స్థానాలు ప్రధాన రహదారి జంక్షన్లకు దగ్గరగా ఉండాలని ఎండీ అధికారులకు ఆదేశించారు. ఎయిర్‌పోర్టు మెట్రో విమానాశ్రయ ప్రయాణికులకు మాత్రమే కాకుండా,అందరికీ ఉపయోగపడుతుందన్నారు. తక్కువ ఆదాయ వర్గాల వారు కూడా నగర శివార్లలో మెరుగైన వసతి గృహాల్లో ఉండొచ్చిన తెలిపారు. స్టేషన్లకు సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో విశాలమైన పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని,ఐకియా ముందు ఎయిర్‌పోర్టు మెట్రో స్టేషన్,బ్లూలైన్ కొత్త టెర్మినల్ నిర్మాణం జరపనున్నట్లు తెలిపారు. రెండు కొత్త స్టేషన్లు ఒకదానిపైఐ ఒకటి నిర్మాణం ఉంటుందని, బయోడైవర్సిటీ జంక్షన్ ఫ్లైయి ఓవర్ మీదుగా ఎయిర్‌పోర్టు మెట్రో వయాడక్ట్ క్రాసింగ్‌ను జాగ్రత్తగా ప్లాన్ చేయాలన్నారు. భవిష్యత్తులో బీహెచ్‌ఈఎల్-లక్డీకాపూల్ మెట్రో కారిడార్ స్టేషన్‌ను ఏకీకృతం చేసేందుకు నిర్మాణం ఉండాలని విమానాశ్రయం మెట్రో బయోడైవర్సిటీ జంక్షన్ స్టేషన్‌కు ఒక ప్రత్యేక మార్గంలో ప్లాన్ చేయాలని పేర్కొన్నారు.

# ముదిరిన ముసలం

≫ నేతలు విజయరమణరావు, దొమ్మాటి సాంబయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ,వజ్రేశ్ యాదవ్, సుభాష్‌రెడ్డి,చొరగొండ వెంకటేశ్,పటేల్ రమేశ్‌రెడ్డి,సత్తు మల్లేశ్, చిలుక మధుసూదన్‌రెడ్డి, శశికళ యాదవరెడ్డి తమ రాజీనామా లేఖలను రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్క ఠాగూర్‌కు పంపించారు. తమ పదవులు రానివారికి ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. రాజీనామా అనంతరం ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ పదవుల కోసం తాము కాంగ్రెస్‌లోకి రాలేదని, పార్టీకి ఇబ్బందులు రావద్దని రాజీనామా చేశామని చెప్పారు. కాంగ్రెస్ సంక్షోభంలో ఉన్నప్పుడే తాము పార్టీలోకి వచ్చామని, ఈ విషయాన్ని తమను విమర్శిస్తున్న సీనియర్లు ఆలోచించుకోవాలని సూచించారు. ఉప ఎన్నికల్లో ప్రచారం చేయనివారు కూడా మాట్లాడితే ఎలా? అని ఆమె ప్రశ్నించారు. ఏ పదవి లేకున్నా కాంగ్రెస్ బలోపేతం కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీని కాపాడాలని,రాహుల్ గాంధీ ఎంతో శ్రమిస్తున్నారని,ఇలాంటి సమయంలో సంక్షోభాలు తీసుకురావడం కరెక్ట్ కాదని హితవు పలికారు. సీనియర్లపై బహిరంగ విమర్శలు చేయదలచుకోవడం లేదని నిఖార్సయిన కాంగ్రెస్‌వాదులంతా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి పక్కకు వెళ్లిపోయారని, కానీ తాము కాంగ్రెస్‌లోకి వచ్చాక పార్టీ ప్రతిపక్షంలో ఉందన్నారు.

కొత్తగా ఏర్పాటైన పీసీసీ కమిటీలతో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదివారంనాడు ఇందిరాభవన్‌లో సమావేశమయ్యారు. రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన హాత్ సే హాత్ జోడో సన్నాహక సమావేశానికి సీనియర్లు డుమ్మా కొట్టారు. ఒకరోజు నిరసన గళం వినిపంచిన ఏ ఒక్కరు కూడా ఈ సమావేశానికి హాజరు కాలేదు, ఏఐసిసి ఆదేశాలతో జరుగుతున్న సమావేశానికి సీనియర్లు వస్తారని రేవంత్ వర్గం భావించింది. రేవంత్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ముందుగా నిర్ణయించుకున్నట్లే ఆదివారం నాటి సమావేశానికి రాలేదు, సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, టీసీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో ఈ సమావేశం జరగాల్సి ఉండింది. భట్టి రాకపోవడంతో రేవంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, సుదర్శన్‌రెడ్డి, జానారెడ్డి,మహిళా కాంగ్రెస్ నేత సునీతరావు, ఫిరోజ్‌ఖాన్‌తో సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో గందరగోళం ఏర్పడింది. సమావేశానికి వచ్చిన పలువురు పార్టీ నాయకులకు సర్ది చెప్పేందుకు రేవంత్ యత్నించారు. గొడవలు వద్దు, సమావేశానికి సంబంధించిని కాకుండా ఇతర విషయాలు వద్దు,అజెండాకు లోబడే మాట్లాడండి,ఓపిక పట్టండి అని సూచించారు.

కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివి చాలా జరిగాయని, కమిటీ విషయంలో గతంలో కూడా ఎన్నో గొడవలు జరిగాయని, ఇదేమీ కొత్త కాదని ఆయన స్పష్టం చేశారు. ఎవరి మనసును గాయపర్చవద్దు, ఐక్యంగా ముందుకు పోవాలి, రాహుల్ గాంధీని చూసి నేర్చుకోండి,, భారత్ జోడో యాత్రలో రాహుల్ మాట్లాడుతున్న విధానం చూడండి, ఆయన పార్టీ ఏందీ, ఈయన పార్టీ ఏందీ అని అనొద్దు, పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం,అందరూ కలిసి ఉండడానికి కృషి చేయండి, కొత్తగా పార్టీ పదవుల్లో నియామకమైన వాళ్లు అందరినీ కలుపుకొని పనిచేయాలి. కాంగ్రెస్ పార్టీని ఏకతాటికి తీసుకొస్తామని తెలిపారు. మా మధ్య ఎలాంటి విభేదాలు లేవని,సీనియర్ల మధ్య ఏర్పడిన గ్యాప్‌ను పూడుస్తమన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తమని వ్యాఖ్యానించారు. తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్లు చేస్తున్నది పార్టీ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. బహిరంగంగా వ్యాఖ్యలు చేసిన వాళ్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

తాను బహిరంగంగా మాట్లాడినప్పుడు పార్టీ క్రమశిక్షణ రాహిత్యం అంటూ నోటీసులు ఇచ్చారని ఇప్పుడు మాట్లాడిన వారికి నోటీసులు ఇవ్వరా అని అద్దంకి మండిపడ్డారు. వాళ్లకు ఏమైనా కాంగ్రెస్ రాజ్యాంగం కొత్తగా ఉందా అని ఆరోపించారు. వలస పార్టీ అని ఐదారుగురు నిర్ణయిస్తారా? తమకు రాజకీయ నేపథ్యం లేకున్నా పార్టీ కోసం పనిచేయడానికి వచ్చామన్నారు. పంచాయతీలు పెట్టుకునేందుకు ఇక్కడికి రాలేదని చెప్పారు. బహిరంగంగా వ్యాఖ్యలు చేసి తమ స్థాయిని తగ్గించుకుంటున్నారని సీనియర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి పంచాయతీని బయట పెడితే నష్టపోతారని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్,బిజెపిపైన లేని కోపం తెలంగాణ కాంగ్రెస్‌పై ఎందుకు? అసలు రేవంత్‌రెడ్డిని ఎందుకు విమర్శించాలని ఆయన ప్రశ్నించారు.

# గొడవలొద్దు

≫ కలిసి కట్టుగా పనిచేయాలని, నాపై ఉన్న అపోహలు తీసేసి నమ్మకంతో పనిచేయాలని కోరుతున్నారనని అన్నారు. పిసిసి విస్తృత స్థాయి సమావేశం ప్రారంభం కాగానే గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి కలుగజేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. గాంధీభవన్‌లో పిసిసి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఏఐసిసి సెక్రటరీ నదీమ్ జావేద్, సీనియర్ నేతలు జానారెడ్డి, షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్‌యాదవ్, చిన్నారెడ్డి, నాగం జనార్థన్‌రెడ్డి, బలరాం నాయక్, మల్లురవి, పొన్నం ప్రభాకర్, సుదర్శన్‌రెడ్డి వివిధ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, ప్రదేశ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల ఛైర్మన్‌లు పాల్గొన్నారు. రాహుల్‌గాంధీ పాత్ర విజయవంతంగా 100 రోజుల పూర్తయిన సందర్భంగా అభినందిస్తూ తీర్మాణం, కొత్తగా నియమమైన కమిటీ సభ్యులకు అభినందనలు, రాహుల్‌గాంధీ పాదయాత్ర ముగిసిన వెంటనే దేశ వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో యాత్రలను ప్రతి గ్రామాలలో చేపట్టాలని తదితర అంశాలపై చర్చించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

టిపిసిసి ఎగ్జిక్యూటీవ్ సమావేశం నిర్వహించుకున్నామని, ఏఐసిసి ఆదేశాల మేరకు భారత్ జోడోయాత్రకు సంబంధించిన అంశాలను చర్చించుకున్నామని తెలిపారు. సెప్టెంబరు 7వ తేది నుంచి జనవరి 7వ తేది వరకు 3600 కిలోమీటర్లు రాహుల్‌గాంధీ జోడో యాత్రను చేపట్టారని అన్నారు. బిజెపి విభజన రాజకీయాలను తిప్పి కొట్టేందుకు రాహుల్‌గాంధీ సాహసోపేత పాదయాత్ర చేపట్టారన్నారు. ఈనెల 19 నుంచి 24వ తేది వరకు అన్ని కేంద్రాలలో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి 29వ తేది వరకు అన్ని మండల కేంద్రాలలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరిస్తామన్నారు నూతన జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఎన్నికైన తరువాత రాష్ట్రంలో కొత్త కమిటీలు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో జిల్లా, మండల, డివిజన్, గ్రామస్థాయి కమిటీలను జనవరి 26లోగా పూర్తిచేస్తామన్నారు. ధరని వల్ల రైతుల సమస్యలపై కూడా సమావేశంలో చర్చించాలని నిర్ణయించామన్నారు. జోడో యాత్ర రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవేస్తామన్నారు. మోది, కెసిఆర్ చేసిన మోసాలను చార్జ్ షీట్‌ల రూపంలో ఇంటింటికి అందిస్తాం, జనవరి 26 నుంచి ప్రతి గ్రామంలో జెండా పండగ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జనవరి 3,4న శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. జనవరి 3,4న శిక్షణా తరగతులను నిర్వహిస్తామన్నారు. మా ఎన్నికల విధానాలు ప్రజలకు తెలియజెప్పాలా సోషల్ మీడియాను ఉపయోగించుకుంటామన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు జనవరి 26 నుంచి ప్రజల్లోకి పాదయాత్రగా ప్రజల్లోకి వెళతాం అన్నారు. ప్రజల జీవితాల్లో, పరిపాలనలో మార్పు కోసం యాత్ర ఫర్ చేంజ్ కార్యక్రమం పార్టీ చేపడుతుందన్నారు. వారం రూంపై దాడి చేసి మా విలువైన సమాచారాన్ని దొంగిలించారన్నారు. ఐఐటి, ఐఐఎం నిపుణులను సైబర్‌క్రైమ్ పోలీసులు బట్టలు విప్పి కూర్చో బెట్టారన్నారు. పోలీసుల కెసిఆర్ ప్రైవేటు సైన్యంలా వ్యవహరించారన్నారు. సివి ఆనంద్ నారద ముని పాత్ర పోషిస్తున్నారా? అన్నారు. మా నాయకులను తప్పుడు సమాచారం ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెడుతున్నారు. కెసిఆర్ మెప్పు పొంది డిజిపి పోస్టు తెచ్చుకోవాలనుకుంటున్నారు. పార్టీలో జరిగే పరిణామాలపై అదిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. అన్ని సమస్యలకు అదిష్టానం పరిష్కారం చూపుతుందన్నారు. ప్రజల కష్టాలు తీర్చడానికి నా సర్వ శక్తుల ఒడ్డుతా అన్నారు. మా సహచరులమంతా ప్రజల కోసం కష్టపడతాం, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకోస్తాం అన్నారు. ప్రజల సమస్యల ముందు నా లాంటి నాయకులకు కలిగే అసౌకర్యాలు అంత పెద్దవి కాదన్నారు. జనవరి 26న కశ్మీర్‌లో రాహుల్‌గాంధీ పాదయాత్ర ముగుస్తుందని, ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.

సమావేశం ప్రారంభం కాగానే కొంత గందరగోళం ఏర్పడింది. రేవంత్‌రెడ్డి పరిస్థితిని చక్కబెట్టారు. గొడవలు వద్దని, సమావేశానికి సంబందించిన తప్ప ఇతర విషయాలు మాట్లాడ వద్దని విజ్ఞప్తి చేశారు. ఏజెండాకు లోబటే మాట్లాడాలని, అందరూ ఒపికపట్టాని రేవంత్ కోరారు.

మాజీ మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ ఎవరూ ఎవరి మనసు గాయపరచవద్దని, అందరూఐక్యంగా ముందుకు సాగాలన్నారు. రాహుల్‌గాంధీనికి చూసి నేర్చుకోవాలన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకుని రావడమే లక్ష్యంగా కలిసి పనిచేయాలని అన్నారు. కొత్తగా నియామకమైన వారు అందరూ కలుపుకుని పనిచేయాలన్నారు. పార్టీ పదవులకు రాజీనామా చేసినట్లు ఎమ్మెల్యే సీతక్కతెలిపారు. పార్టీని అధికారంలోకి తీసుకునిరావడానికి పనిచేస్తామన్నారు. రాజస్థాన్‌లో రాహుల్‌తో కలిసి నడిచానని, నేతలను మానసికంగా దెబ్బతీయవద్దనిని కోరారన్నారు. నాలుగుగోడల మధ్య మాట్లాడుకోవాలని రాహుల్ చెప్పారని, ఆయన నమ్మకాన్నిదెబ్బతీయవద్దన్నారు.

# ధార్మిక వికాసానికి కృషి చేస్తున్న ప్రధాని మోడీ

### దేశం సురక్షితం,సుభిక్షంగా ఉండాలి:

### తిరుమలలో కేంద్రమంత్రి రేణుకసింగ్

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రధాని నరేంద్రమోడీ ధార్మిక వికాసానికి ఎంతో కృషి చేస్తున్నారని , దేశం సురక్షితంగా ఉండాలని, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయమంత్రి రేణుకసింగ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక గిరిజన సంక్షేమ కార్యక్ర మాలు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉన్నా యని, గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసి బడ్జెట్ కేటాయించారనే విషయాలు ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర ద్వారా తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయ వాడలో జరిగిన ఏకలవ్య



ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయక్రీడా పోటీలు 2022 ప్రారం భోత్సవం కార్యక్రమంలో పాల్గొని తిరుమలకు వచ్చానన్నారు. ఈ క్రీడల్లో పాల్గొన్న గిరిజన క్రీడా కారులు ఉత్సా హం చూపడం శుభపరిణామ మన్నారు. ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 511 పంచాయతీలు గుర్తించబడ్డాయని, వాటి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాలసమయంలో ఆమె ఆలయంలోనికి చేరు కుని వెంకన్నుదర్శించుకున్నారు. టిటిడి అధికా రులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో ఉన్న కేంద్రమంత్రిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్‌నాయక్ ,జిల్లా గిరిజన సంక్షేమ, సాధికార ఇన్‌ఛార్జి అధికారి చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.

# '18 పేజిస్' డిఫరెంట్ లవ్‌స్టోరీ

జిఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 19 పేజిస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈసినిమాను బన్నీవాసు నిర్మింస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈసినిమాకు క్రిస్మస్‌కానుకగా డిసెంబరన 23న విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు.. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, ఇప్పటి ట్రెండ్‌కు సరిపోయేట్లు మోడ్రన్‌గా ఈసినిమాను తెరకెక్కించామని అన్నారు. ఈనెల 19న ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, ఈసినిమాకు అందరి సపోర్ట్ కావాలన్నారు. తనపై ప్రేమ చూపిస్తున్నందుకు థాంక్స్ అన్నారు. ఈసినిమా చాలా బాగా వచ్చిందన్నారు. సరయు మంచి పాత్ర చేసిందన్నారు. ఈసినిమా చూసి



అందరూ కచ్చితంగా ప్రేమలో పడతారన్నారు. దర్శకుడు సూర్య ప్రతాప్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలను ఆదరించినందుకు ధన్యవాదాలు అని అన్నారు. అరవింద్‌గారి స్ఫూర్తి మంచి ఎనర్జీ ఇస్తుందన్నారు.. అందరికి ధన్యవాదాలుఅని అన్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈసినిమా 23న విడుదల అవుతుందన్నారు.. ఇది ఒక డిఫరెంట్ లవ్‌స్టోరీ అన్నారు. అందరికీ బాగా నచ్చుతుందన్నారు. అందుకే తెరకెక్కించామన్నారు.

# 'చెడ్డి గ్యాంగ్ తమాషా' ట్రైలర్ రిలీజ్

అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాణ సారథ్యంలో, వెంకట్ కల్యాణ్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా.గాయిత్రి పటేల్ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్ లో గ్రాండ్‌గా విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా హాస్యబ్రహ్మ పద్మశ్రీ అవార్డుగ్రహీత బ్రహ్మానందం విడుదల చేశారు. . నిర్మాత క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, సినీ నిర్మాత అనేవాడు రైతు లాంటి వాడని అన్నారు. మా డబ్బులతో మీకు వినోదానిన ఇచ్చేటందుకు కృషిచేసా_మన్నారు.. మేం చేస్తున్న ప్రయత్నాన్ని ఆశీర్వదించాలని అన్నారు. సినిమా మిమ్మల్ని అలరిస్తుం దన్నారు. అందరికీ నచ్చే అంశాలు ఈసినిమాలో ఉంటాయన్నారు. చెడ్డిగ్యాంగ్ తమాషా పార్ట్2 కూడ ఉంటుందన్నారు. అన్నీకుదిరితే పార్ట్2లో బ్రహ్మానందంగారు కూడ నటిస్తారు అని అన్నారు.



బ్రహ్మానందం మాట్లాడుతూ, వెంకట్ కళ్యాణ్ దర్శకుడిగా, హీరోగా ఎంతో కష్టపడి అద్భుతంగా ఈసినిమాను తెరకెక్కించాడని అనుకుంటున్నానని అన్నారు. ట్రైలర్ చాలా సహజంగా ఉందన్నారు. ఈ సినిమా సక్సెస్ కోసం మాస్టర్ జి లాంటి వారితో పాటలు రాయించుకుని ఈ కుర్రాళ్లు అందరూ చేస్తున్న ఈ ప్రయత్నం తప్పకుండా సక్సెస్ అవుతుందన్నారు.. సినిమా బాగుంటే అదే సక్సెస్ అవుతుందన్నారు. చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా లేదని, అందరూ సినిమాకి ఎంతో కష్టపడి పనిచేస్తారని అన్నారు. మంచి మనుషులు, మంచి నటులు మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్టులు నటించారన్నారు. అవుట్ అండ్ అవుడ్ కామెడీ ఉంటుందని నేను ఎక్స్‌పెక్ట్‌చేశానని, అందుకు ఒక హాస్య నటుడిగా ఈసినిమా ట్రైలర్ లాంచ్‌కి వచ్చానని అన్నారు. హీరో, దర్శకుడు వెంకట్ కల్యాణ్ మాట్లాడుతూ, తాను పవన్‌కల్యాణ్‌గారి వీరాభిమానిని అని అన్నారు. ఆయన ఇన్‌స్పిరేషన్‌తోనే సినీ ఇండస్ట్రీకి వచ్చానని అన్నారు. భవిష్యత్‌లో ఇంకా మంచి సినిమాలు తీస్తానని అన్నారు. తనకు అవకాశం ఇచ్చిన నిర్మాతగారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో జనసేన తెలంగాణ యూత్ లీడర్ సంజయ్ నాయక్, సీనియర్ జర్నలిస్టు ప్రభు, హీరోయిన్ గాయత్రి పటేల్, గేయ రచయిత మాస్టర్ జి, విహారితోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'గ్రంథాలయం'

వైష్ణవి శ్రీ క్రియేషన్స్ పతాకంపై విన్ను మద్దిపాటి, స్మిరిత రాణి బోర, కాలకేయ ప్రభాకర్, కాశీవిశ్వనాథ్ , డాక్టర్ భద్రం , సోనియా చౌదరి నటీనటులుగా సాయి శివన్ జంపన దర్శకత్వంలో వైష్ణవి శ్రీ నిర్మిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'గ్రంథాలయం'.. శరవేగంగా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈ చిత్రం టీజర్‌ను రామానాయుడు స్టూడియోస్‌లో విడుదల చేశారు.. ముఖ్యఅతిథులుగా ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ టీజర్‌ను విడుదల చేశ్వారు. పాగల్ మూవీ డైరెక్టర్ నరేష్‌తోపాటు యూనిట్ సభ్యులు



పాల్గొన్నారు.. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుందన్నారు. దర్శకుడు ఇందులో సస్పెన్స్ థ్రిల్లర్ సీన్స్‌తో పాటు యాక్షన్ సీక్వెన్స్ కూడ చాలా బాగా తీశారన్నారు. ఈసినిమాకు టెక్నీషియన్స్ అందరూ హార్డ్‌వర్క్‌చేశారన్నారు. హీరో విన్ను భవిష్యత్‌లో పెద్ద హీరోగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించి అందరికీ మంచి పేరు తీసుకురావాలన్నారు. సీనియర్ జర్నలిస్టు సినీజోష్ రాంబాబు, ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్ అయ్యప్ప, చిత్ర దర్శకుడు సాయి శివన్ జంపన , హీరో విన్ను మద్ది పాటి, హీరోయిన్ స్మిరిత రాణి బోర, కమెడియన్ భద్రం, పాగల్ మూవీ డైరెక్టర్ నరేష్ మాట్లాడారు.



# కొత్త ఏడాదిలో మూడు చిత్రాలతో...

దమ్మాలపాటి కృష్ణారావు ఆశీస్సులతో శ్రీ శైలేంద్ర సినిమాస్ బ్యానర్ మీద గతంలో పిల్ల జమీందార్, ద్రోణ, కళావర్ కింగ్, కోడిపుంజు, మిస్టర్ నూకయ్య వంటి సినిమాలను నిర్మించిన డిఎస్ఆర్ అశ్విన్‌బాబుతో ఒక కొత్త చిత్రాన్ని నిర్మించబోతున్నారు.. అశ్విన్‌బాబు తన కెరీర్ ప్రారంభం నుంచి విభిన్న కథా చిత్రాలను ఎంచుకుంటూ రాజుగారి గది సినిమా సిరీస్‌తో ఘన విజయం సాధించిన





సంగతి తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న హిడింబతో మరో సారి తన సత్తా చాటుకోను న్నారు. ఇలా కంటెంట్ ఆధారిత చిత్రాల్లో నటిస్తున్న అశ్విన్ఆబు తను వరుసగా, మంచి టెక్నికల్ వాల్యూస్‌తో ఉన్న చిత్రాలు నిర్మించనున్నట్టు నిర్మాత డిఎస్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈసినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే విడుదల చేస్తామన్నారు.

# షూటింగ్ కంటే ముందు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కంప్లీట్

విజయ్ సినీ క్రియేషన్స్ పతాకంపై వీరు.కె.రెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సోమా విజయ్ ప్రకాష్ నిర్మిస్తున్న వినూత్న కథాచిత్రం 'మా ఊళోల ఒక పడుచుంది'.. షూటింగ్ కంటే ముందు ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని ప్రపంచ సినిమా చిత్రలో ప్రత్యేకస్థానం సంపాదించుకుంది.. ఈ నేపథ్యంలో భారత్ వరల్డ్ రికార్డ్సు సంస్థ ఈ రికార్డును నమోదు చేసి ఎపి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ చేతులమీదుగా ధృవీకరణ పత్రాన్ని అందజేసింది.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో నిర్మాత సోనూ విజయ్ ప్రకాష్, దర్శకుడు వీరు.కె.రెడ్డి ప్రముఖ దర్శకులు నీలకంఠ, భారత్ వరల్డ్ రికార్డ్సు చైర్మన్ రమణారావు, జ్యూరీ మెంబర్ ఇంద్రాణి, ప్రముఖ నిర్మాతలు ముత్యాల రాందాసు, రవి కనగాల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎపి మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. ఈచిత్రం టైటిల్ విభిన్నంగా ఉందన్నారు. ఈచిత్రాని సూపర్‌స్టార్ కృష్ణగారికి అంకితం చేయటం చాలా సంతోషదాయకం అన్నారు. షూటింగ్ మొదలు కాకుండానే డబ్బింగ్, ఎడిటింగ్, రీరికార్డింగ్ వంటి పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకన్న చిత్రంగా చరిత్ర లో నిలిచిపోతుందన్నారు.. కార్యక్రమంలో నిర్మాత సోనూ విజయ్ ప్రకాష్, దర్శకుడు వీరు.కె.రెడ్డి తదితరులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.




# 'బ్లాక్ డాగ్ ఫర్ ఎ వైట్ చిక్'

బుల్లితెర ప్రముఖ యాంకర్ ప్రభాకర్ తనయుడు చంద్రహాస్ హీరోగా ఆర్కేఏకే ఫిలిమ్స్, ఐఇఎఫ్ కార్పొరేషన్ బ్యానర్లపై దర్శకుడు కృష్ణ రూపొం దిస్తున్న చిత్రం బ్లాక్ డాగ్ ఫర్ ఎ వైట్ చిక్.. కిరణ్ బోయినపల్లి , కిరణ్ జక్కంశెట్టి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో విదేశీ నటి కేట్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇటీవల హీరో చంద్రహాస్ పాత్రను పరిచయం చేస్తూ గ్లింప్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో చంద్ర హాస్ స్క్రీన్ ప్రజెన్స్, యాక్షన్, బ్రిలి యంట్ డైలాగ్ డెలివరీ ఆకట్టుకుంది.. టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.. తాజాగా హీరోయిన్ కెట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో కేట్ తన అందచందాలతో ఆకట్టుకుంది.. కేట్ గ్లామర్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అలాగే చంద్రహాస్ చెప్పిన డైలాగులకు కూడ అదిరిపోయే స్పందన వస్తోంది.. సి ఎన్‌యు బీట్స్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



# రవితేజతో 'టాప్‌గేర్' ట్రైలర్ రిలీజ్



ఈఏడాది బాక్సాఫీసు వద్ద యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆది సాయి కుమార్ హవా నడుస్తోంది. వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రేక్షకులను థ్రిల్ చేస్తున్నారు ఆది సాయి కుమార్.. అదే బాటలో ఇపుడు టాప్‌గేర్ వేసి మరో యాక్షన్ థ్రిల్లర్ మూవీతో రాబోతున్నారు.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది.. ఆదిత్య మూవీస్, ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సర్వ హంగులతో సినిమాను రూపొందించారు. డిసెంబర్ 30న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈ మేరకు ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.. ఆదిసాయి కుమార్ యాక్షన్ మోడ్‌కి మాస్ మహారాజ్ రవితేజ తోడై తన సహకారం అందించారు.. తాజాగా రవితేజ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రతి సన్నివేశం ఉత్కంఠ కల్గించింది.. ఆదిసాయికుమార్ యాక్షన్ సీన్స్, సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అబ్బురపరుస్తున్నాయి.. హీరోహీరోయిన్ల మధ్య నడిచే లవ్, రొమాంటిక్ సన్నివేశాలు అట్రాక్ట్ చేస్తున్నాయి.. ఈ కథ మొత్తం టాక్సీ డ్రైవర్ అయిన ఆది సాయికమార్ చుట్టూ తిరుగుతూ ఆడియెన్స్‌కు థ్రిల్ ఫీల్ తెప్పిస్తుందని ట్రైలర్ స్పష్టం చేసింది.. ఈసందర్భంగా రవితేజ యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటు న్నట్టు తెలిపారు. ఆది సాయికుమార్ సరసన రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం డిసెంబర్ 30న విడుదల కానుంది..

# మరోసారి అగ్గిరాజేసిన బుట్టబొమ్మ!

క్రేజీ బ్యూటీ ఫిగర్‌గా పూజా హెగ్డే కీర్తించబడింది.. అప్పటి నుంచి ఈ భామా ఎక్కడికి వెళ్లినా అందాల బుట్టబొమ్మ అనే కామెంట్లువచ్చిపడుతున్న సంగతి తెలిసిందే.. తెలుగులో చిత్రాలు చేస్తూనే మరోవైపు బాలీవుడ్, కోలీవుడ్‌లో ప్రాజెక్టులు చేస్తోంది. బాలీవుడ్‌లో సల్మాన్‌ఖాన్‌కు జోడీగా నటిస్తూ అక్కడి పరిశ్రమలో భారీ హోప్స్ పెట్టుకుందట ఈ భామ.. అంతేకాదు 2023లో సల్మాన్‌తో చేస్తున్న సినిమా 'కిసీ కా బాయ్ కిసీకా జాన్' చిత్రం బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందనే ఆశలోఉంది.. కాగా ఈచిత్రానికి సంబంధించి ప్రమోషన్స్‌లో భాగంగా డిసెంబర్ 31న సల్మాన్‌తో కలిసి సెలబ్రేషన్స్ కూడ జరుపుకోనుందని తెలిసింది.. ఇదిలా ఉండగా ఒకవైపు సినిమా షూటింగ్‌లు చేస్తూనే మరోవైపు ఫొటోషూట్స్‌లో బిజీగా మారిందీభామ.. తాజాగా పూజా మరోసారి అగ్గిరాజేసే హాటెస్ట్ లుక్‌తో అంతర్జాలంలో హీట్ పెంచేసింది.. తన పొడుగు కాళ్ల అందాన్నిఎంతో సుతారంగా ఎలివేట్ చేస్తూ ఫొటోలకు ఫోజులిచ్చి కుర్రాళ్ల గుండెల్లో గుబులు రేకెత్తించేసింది.. ఈ ఫొటోలు ఇపుడు నెట్టింట వైరలై కూర్చున్నాయి.

# శ్రీరామ్ హీరోగా సైకలాజికల్ థ్రిల్లర్

కెఎస్ఆర్ ప్రజెంట్స్ ఉదయ్ అండ్ రవి క్రియేషన్స్ పతాకంపై శ్రీకాంత్ శ్రీరామ్ హీరోగా , ప్రితిక శ్రీనివాస్ హీరోయిన్‌గా , కమల్ కామరాజు, అజయ్ ఇతర పాత్రల్లో నటిస్తున్న ప్రొడక్షన్ నెం1 పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. డాక్టర్ రవికిరణ్ గాడలే దర్శకత్వం వహిస్తున్నారు. డాక్టర్ ఉదయ్ కె. రెడ్డీ పాల్యావ్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి కరెడ్డి నిర్మిస్తున్నారు.. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఘనంగా జరుపుకుంది.. తొలి సన్నివేశానికిన డైరెక్టర్ సుదీర్ వర్మ, క్లాప్ ఇవ్వగా, జార్జిరెడ్డి హీరో సందీప్ మాధవ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు



డాక్టర్ రవికిరణ్ గౌరవ దర్శకత్వం వహించారు. పూజాకార్యక్రమాల అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ, ఈసినిమా కథ కొత్తగా ఉంటుందన్నారు. ఇలాంటి కథతో ఏసినిమా రాలేదన్నారు.. సైకలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈసినిమా ఉండబోతోందన్నారు. జనవరి 2 నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకలకు కనెక్ట్ అవుతుందని నమ్ముతున్నానని అన్నారు. డైరెక్టర్ తీసిన ఇండిపెండెంట్ చిత్రం ది రాంగ్ స్వైప్ చాలా బాగుందన్నారు. అలాగే ఈచిత్ర కథ విని వెంటనే చెన్నై పిలిచి కథను ఓకే చేశానని అన్నారు. త్వరలో టైటిల్, ఫస్ట్‌లుక్ విడుదల కానుందని అన్నారు. కార్యక్రమంలో కమల్ కామరాజు, హీరోయిన్ ప్రితక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విచిత్రాల వినోదం 'రారా.. పెనిమిటి'

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో వింత విచిత్రాల ప్రయోగాలు చాలా వినూత్న రీతిలో తెరపైకి వస్తున్నాయి.. అందులో చాలా విభిన్నమైనదిగా చెప్పుకోదగ్గ కమర్షియల్ ప్రయోగం 'రారా. పెనిమిటి'.. తెలుగులోనే కాదు ఇండియన్ సినిమాలోనే అత్యంత విలక్షణ చిత్రంగా అందరూ ప్రశంసలజల్లు కురిపిస్తున్న చిత్రమిది.. శ్రీ విజయానంద్ పిక్చర్స్ పతాకంపై నూతన దర్శకుడు సత్య వెంకట్ నిర్దేశకత్వంలో నందితా శ్వేత ప్రధాన నాయికగా శ్రీమతి ప్రమీల నిర్మించిన చిత్రమిది.. ప్రస్తుతం తెలుగు పరిశ్రమను విశేషంగా ఆకట్టుకుంటోంది.. మొత్తం సినిమాలో ఒకే ఒక్క



పాత్రగా కన్పించే నందితా శ్వేత చేసిన పెర్ఫామెన్స్‌కు అందరూ ప్రశంసలతో ముంచెత్తు తున్నారు.. మరో పాత్రే తెరమీద కన్పించని, ఈచిత్రానికి మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. బ్రహ్మానందం, మెగా బ్రదర్ నాగబాబు, తనికెళ్ల భరణి,సునీల్, తాగుబోతు రమేష్, సప్తగిరి, హేమ, అన్నపూర్ణ, శివపార్వతి ఈచిత్రంలో పలు పాత్రలకు గాత్రం చెప్పారు.. హీరో పాత్రకు శివబాలాజీ గాత్రం అందించారు. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు విడుదలచేశారు.. ఫస్ట్ లిరికల్ వీడియోను సంగీత దర్శకుడు మణిశర్మతోపాటు హీరోయిన్ నందితా శ్వేత విడుదల చేశారు.

# నాణ్యమైన ఉత్పత్తులని అందించేందుకు..



'అందం ముఖ్యమే.. అలాగని ఆరోగ్యంతో రాజీపడలేం కదా' అనుకొనేవారికి నాణ్యమైన ఉత్పత్తులని అందించేందుకు గోరింటాకు సాగు మొదలుపెట్టారు **దోబిల సుజాత.** సౌందర్య ఉత్పత్తుల తయారీలో వ్యాపారవేత్తగా రాణిస్తున్న ఈ వరంగల్ ఆడపడుచు తన ప్రయాణంలో ఎదురయిన కష్టనష్టాల గూర్చి తెలుసుకుందాం.

వైఫల్యాలు, పొరపాట్లు జరగకుండా ఎవరికీ విజయం రాదేమో! నాక్కూడా అదే జరిగింది. మాది వరంగల్ జిల్లా సంగెం మండలం దగ్గరున్న ఆశాలపల్లి గ్రామం. పదో తరగతి చదువుకున్నా. మావారు రమేష్, వ్యవసాయం చేసి.. వరి, పత్తి, మిర్చి పండించేవాళ్లం. వీటితోపాటు.. స్థానికంగా ఉండే బ్యూటీపార్లర్లకి కావాల్సిన సౌందర్య ఉత్పత్తులని మార్కెటింగ్ చేసేవారు. చాలామంది హెన్నా, క్రీం వంటివి నాణ్యత లేకపోతే వద్దని మొహంమీద చెప్పేసేవారు. ఆ క్రమంలోనే ఆయన ద్వారా నాకూ ఉత్పత్తుల్లో నాణ్యతలోపాల గురించి తెలిసింది. మరికాస్త లోతుగా తెలుసుకుందామని హైదరాబాద్‌లో రాజేంద్రనగర్‌లో ఉన్న ఎన్ఐఆర్‌డిలో హెన్నా తయారీ నేర్చుకున్నా. దీనికి అవసరం అయిన గోరింటాకుని బయట కొనడం కన్నా మా పొలంలో రసాయనాల్లేకుండా పండిస్తే బాగుండుననిపించింది. హార్టికల్చర్ డిపార్ట్‌మెట్‌వాళ్ల సాయంతో 2005లో నాణ్యమైన విత్తనాలు వేసి ఎకరంలో సాగు మొదలుపెటా ం. పంట చేతికొచ్చినా.. మేం చేసిన హెన్నా విజయవంతం కాలేదు. తలకు పెడితే పొడిలా రాలిపోయేది. అలాకాకూడదు. మెత్తగా వెన్నలా ఉండాలి. అలా కావాలంటే ప్రత్యేకమైన పరికరాలు ఉండాలని తెలిసి రాజస్థాన్, జైపుర, ఢిల్లీ, మహారాష్ట్రలు తిరిగి ఆ యంత్రాల గురించి తెలుసుకుని శిక్షణ తీసుకుని వచ్చాను. కాస్త నమ్మకం రాగానే ఒక్కో ఏడాది సాగు విస్తీర్ణం పెంచుతూ వచ్చాను. అయితే గోరింటాకు చెట్లకు నీళ్ల పెట్టడం దగ్గర నుంచి ఏ సీజన్‌లో కోయాలనేది చాలా ముఖ్యం.ఓసారి మూడెకరాల పంటని కోసి.. ఓ చోట కుప్పపోసాం. లోపల వేడికి ఆకు నల్లగా మారిపోయింది. అదంతా వృథానే. కాస్త నీళ్ల ఎక్కువైతే ఆకు రంగు తగ్గుతుంది. ఇవన్నీ అనుభవంతోనే తెలుసుకుని నాణ్యమైన ఉత్పత్తిని అందించడం మొదలుపెట్టా. మాకు కవలలు. వాళ్లను చూసుకుంటూ. సమయానాకి ఆర్డర్లని అందించడానికి పగలూ, రాత్రి పనిచేసేవాళ్లం. అలా ప్రస్తుతం నాలుగెకరాల్లో గోరింటాకు సాగు చేస్తున్నాం. యంత్రా కొనుగోళ్ల కోసం రుణాన్ని తీసుకున్నాం. మా 'జనతా' ఉత్పత్తులని మొదట్లో ఉచితంగా శాంపిళ్లు ఇచ్చి నచ్చితేనే తీసుకొమ్మన్నా. నాణ్యత బాగుండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట కోదాడ, మిర్యాలగూడ, మంచిర్యాల, హైదరాబాద్‌లోని పలు బ్యూటీపార్లర్లు, సెలూనల్లలో మేము తయారుచేసిన ఉత్పత్తులను విక్రయిస్తున్నాం. ఆదాయం పెరిగింది. అంతా బాగానే ఉందనుకున్న సమయానికి కొవిడ్ ముంచుకొచ్చింది.

**ఆన్‌లైన్‌లోకి...** కొవిడ్ వేళ వ్యాపారాన్ని విస్తరించడం కోసం ఆమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో ఉత్పత్తులని అమ్మకానికి ఉంచాం. హెన్నాతోపాటు ప్రకృతి సిద్ధమైన, శరీరానికి హాని కలిగించని నూనెలు, సున్నిపిండి, క్రీంలు, ఫేస్‌ప్యాక్‌లు వంటి 20కు పైగా ఉత్పత్తులు తయారుచేస్తున్నా. డిఆర్‌డిఎ సహకారంతో పలు ప్రదర్శనల్లోనూ మా ఉత్పత్తులను వినియోగదారులకు పరిచయం చేశాం. 2020లో చిన్నస్థాయిలో మొదలైన మేము.. ఇప్పుడు సీజన్ల వేళ నెలకు రూ.3-4 లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నాం. వివిధ ప్రాంతాల నుంచి మా ఉత్పత్తుల తయారీ గురించ ఇతెలుసుకోవాలని ఆసక్తి చూపిస్తున్నారు. వారికి హెర్బల్ ప్రొడక్ట్స్ తయారీ మీద అవగాహన కల్పిస్తున్నాం. ఆసక్తి ఉంటే మేమే శిక్షణనిస్తాం. ఉపాధి కూడా ఇవ్వాలని అనుకుంటున్నాం. ఒక లక్ష్యం అంటూ ఉంటే దాన్ని చేరుకోవడానికి చదువూ, డబ్బూ రెండూ ఆటంకం కాదంటాన్నేను. ❑

# 4వ పాశురం

ఆళి మళైక్కణ్ణా! ఒన్రు నీ కూకరవేల్,
ఆళియుళ్ పుక్కుముకన్దు కొడార్తేఱి
ఊళిముత్వన్ ఉరువమ్బోల్ మెయ్‌కఱుత్తు
పాళియన్దోలుడైప్పఱ్పనాపన్‌కైయిల్
ఆళాపోల్ మిన్ని వలమ్బురిపోల్ నిన్ఱతిర్న్దు
తాళాదే శార్ఙముదైత్త శరమళై పోల్
వాళవులకినిల్ పెయ్‌తిడాయ్, నాంగళుమ్
మార్గళి నీరాడ మకళ్‌న్దేలో రెమ్బావాయ్ .



## తిరుప్పావై

**భావం :** వరుణదేవుడు గంభీరస్వభావము కలవాడు. సముద్రములోని నీటిని పీల్చుతాడు. ఆకాశమును అధిరోహిస్తాడు. నీలిమేఘశ్యాముడు సర్వవ్యాపి. విశాలమైన సుందర భుజములు గలవాడు. పద్మనాభుడు. అతని చేతిలోని చక్రమువలె ప్రకాశించునట్లుగా మెరయాలి. పాంచజన్యము చేయు శబ్దములా ఉరుమాలి. దక్షిణబాహువునగల సుదర్శన చక్ర మువలె మెరయాలి. శార్‌జ్ఞమునుండి వెలువడు బాణములవలె ఆలస్యముకాకుండ వర్షించాలి. లోకములు సుఖించాలి. సంతోషంగా ఆ వర్షములో మార్గ శిర స్నాముచేద్దాం అనుచు గోపికలను రండి అంటు కోరుతున్నది.

**ఫలం :** 'సత్సంగం లభిస్తుంది ' ❑

# చలికాలంలో.. బరువు తగ్గాలా?



ఈ చల్లని వాతావరణంలో తప్పదు కాబట్టి లేస్తాం కానీ బద్ధకంగా అనిపిస్తుంటుంది. దీనికితోడు తరచూ జలుబు, దగ్గు, అప్పుడప్పుడూ ఒళ్లునొప్పులు. ఇక వ్యాయామం మీదికి మనసెలా మళ్లుతుంద. మరి ఊరుకుంటే బరువు పెరిగిపోతాం కదా.. అదుకే వీటిని తరచూ తీసుకోమటున్నారు నిపుణులు. ఇవి మనసునూ ఉల్లాసంగా ఉంచుతాయట.



**నారింజ :** దీనిలో 'విటమిన్ సి' పుష్కలం. కొవ్వును కరిగిచడంలో 'సి'దే ప్రధాన పాత్ర. అంతేకాదు మెటబాలిజంనూ మెరుగుపరుస్తుంది. నీరు ఎక్కువగా ఉంటుంది కదా.. ఆకలినీ అదుపు చేయగలదట.



**అంజీరా..** దీన్లో పెద్ద మొత్తంలో ఉండే ఫైబర్ కడుపు నిండినట్లుగా చేస్తుంది. దీనిలో ఫిసిన్ అనే ఎంజైమ్.. జీర్ణక్రియను వేగవతం చేయడంతోపాటు పొట్టదగ్గర పేరుకున్న కొవ్వునీ తగ్గిస్తుంది. శరీరానికి అవసరమైన పోషకాలు, కాపర్, మెగ్నీషియం, పొటాషియంలనూ అందిస్తుంది.



**స్టార్‌ఫ్రూట్ ..** డైట్ చేసేవాళ్ల ప్రధాన సూత్రం.. లో కెలోరీలు! అందుకే ఈ పండుని వాళ్లకి ఉత్తమ ఎంపికగా చెబుతుంటారు. అంతేకాదు.. పొట్ట నిండినట్లుగా చేసి, త్వరగా ఆకలి కాకుండా చూస్తుంది. దీంతో పేరుకున్న కొవ్వూ కరిగి, బరువు తగ్గుతారు. గ్యాస్, తేన్పులు, ఒంటినొప్పిలు వంటి వాటికీ ఇది మంచి మందు.

ఈ కాలంలో స్నాక్‌కి మంచి ప్రత్యామ్నాయం, తీపి పదార్థాలపై మనసు మళ్లినప్పుడు దీన్ని తీసుకోండి. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఫ్లూ వంటి వాటినీ రానివ్వదు. పెద్దమొత్తంలో ఉండే ఫైబర్, విటమిన్ సి బరువు తగ్గడంలో సాయపడటమే కాదు. రోగ నిరోధకతనీ పెంచుతాయి.

**సీతాఫలం..** విటమిన్లు, మినరల్స్ ఖజానా! ఎ,సి విటమిన్లు, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్ పుష్కలంగా ఉంటాయి. ఈ కాలంలో పొట్టఉబ్బర, మలబద్ధకం వేధిస్తుంటాయి. ఆ సమస్యల్ని దూరం చేసి, జీర్ణ వ్యవస్థను రక్షి స్తుంది. వీటి లోని గుణాలు చర్మానికీ మేలు చేస్తాయి. ❑



# సరిగా నిద్ర లేనిచో సమస్యలు తప్పవు..!

ఎవరికైనా సరే.. నిద్ర బంగారంతో సమానం. కానీ, ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగం, నైట్ షిఫ్టుల్లో పనిచేయడం, ఇతర కారణాల వల్ల చాలామంది ఆలస్యంగా నిద్రపోతు న్నారు. ఇది నిద్రలేమికి దారితీసో్‌ంది. దీనివల్ల మానసికంగాఏ కాకుండా శారీరకంగా కూడా లవు సమస్యలకు కారణమవుతోంది. నిద్రలేమితో హైపర్‌టెన్షన్, ఒత్తిడి, ఆందోళన, మధుమేహం, ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్య వల్ల మహిళల్లో సంతాన సమస్యలు కూడా వస్తున్నాయని పలు పరిశోధనల్లో వెల్లడైంది. ఈ క్రమంలో నిద్రలేమి వల్ల మహిళల్లో వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలో తెలుసుకుందాం..

**హార్మోన్ల అసమతుల్యత..** శరీరానికి తగినంత విశ్రాంతి లభించక పోతే ఆ ప్రభావం హార్మోన్లపై పడుతుంది. మన నిద్రపోతున్నప్పుడు కూడా శరీరంలోని అవయవాలన్నీ యాక్టివ్‌గా పనిచేస్తుంటాయి. ఆ సమయంలో శరీరంలోని అంతస్రావక వ్యవస్థ హార్మోన్లను నియంత్రిస్తుం టుంది. ఇందులో సంతానోత్పత్తికి కారణమయ్యే కీలకమైన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరావన్ ఎల్‌హెచ్, ఎఫ్ఎస్‌హెచ్ హార్మోన్లు కూడ ఆఉంటాయి. నిద్రలేమి వల్ల ఈ హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గులు వస్తుంటాయి. ఫలితంగా సంతానలేమికి కారణమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. వీటికి తోడు లైంగికాసక్తి తగ్గడం, మూడ్ స్వింగ్స్ వంటి సమస్యలు కూడా వస్తాయంటున్నారు.

**ప్రత్యుత్పత్తి వ్యవస్థపై ప్రభావం..** మహిళల్లోని ప్రత్యుత్పత్తి వ్యవస్థకు, నిద్రకు దగ్గరి సంబంధం ఉంది. ఈ రెండూ ఒక జీవ గడియారాన్ని ఫాలో అవుతుంటాయి. ఈ క్రమంలో మెలటోనిన్ అనే హార్మోన్ కీలకపాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ సుఖవంతమైన నిద్రకు తోడ్పడమే కాకుండా శరీర జీవగడియారాన్ని నియంత్రిస్తుంది. అదేవిధంగా మన మెదడు ఈ జీవగడియారాన్ని, ప్రత్యుత్పత్తి హార్మోన్లను సమన్వయపరుస్తుంది. అయితే ఈ ప్రక్రియ రోజంతా జరగదు. కాబట్టి జీగడియారంలో కానీ నిద్రలో కానీ అవాంతరాలు ఎదురైనప్పుడు ఆ ప్రభావం ప్రత్యుత్పత్తి హార్మోన్లపై పడుతుంది. ఇది సంతానలేమికి కారణముతుందంటున్నారు నిపుణులు.

**అందం నాణ్యత..** అధిక సమయ స్మార్ట్‌ఫోన్లను ఉపయోగించడం, ఆలస్యంగా నిద్రపోవడం వల్ల.. ఆ ప్రభావం మానసిక, శారీరక ఆరోగ్యంపై పడుతుంటుంది. స్మార్ట్‌ఫోన్ల నుంచి వచ్చే నీలికాంతి మెలోనిన్ హార్మోన్ విడుదలపై ప్రభావం చూపిస్తుంటుంది. దీని వల్ల అందం నాణ్యత క్షీణిస్తుంటుంది. ఇది తిరిగి సంతానలేమికి కారణమవుతుం టుంది. కాబట్టి, సాధ్యమైనంత మేరకు స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండడం శ్రేయస్కరం. ఒకవేళ తప్పనిసరిగా ఉపయోగించాలనుకుంటే బ్లూలైట్ ఫిల్టర్స్‌కు సంబంధించిన అప్లికేషన్లను వాడడం, నీలికాంతిని అడ్డుకునే కళ్లద్దాలను ఉపయోగించడం మంచిది.



**ఎంతసేపు నిద్రపోవాలి?** సాధారణంగా పెద్దలకు ఆరు నుంచి ఏడు గంటలనిద్ర సరిపోతుంది. అయితే కొంతమంది నిద్ర మంచిదేనని 9 గటలు కూడా పడుకుంటారు. కానీ, ఇది కూడా సంతానలేమికి కారణమవుతుందని అంటున్నారు నిపుణులు. మహిళల గర్భధారణపై నిద్ర ప్రభావం ఏవిధంగా ఉంటుందన్న అంశం పైన ఇటీవలే ఓ సంస్థ అధ్యయనం నిర్వహించింది. ఇందులో రోజూ 9 గంటలు నిద్రపోయే వారి కంటే 7-8 గంటలు పడుకునేవారిలో ఐవిఎఫ్ ప్రక్రియ విజయవంతమయ్యే అవకాశాలు 25 శ్రాతం అధికంగా ఉన్నాయని తేలింది. అలాగే ఏడు గంటల కంటే తక్కువగా నిద్రపోయేవారిలో 15 శ్రాతం తక్కువగా ఉన్నాయని వెల్లడైంది. ❑

# పెళ్లికి లేటాయెనా?

పై చదువులూ, ఉద్యోగంలో స్థిరత్వం అంటూ కొందరమ్మాయిలు పెళ్లిని వాయిదా వేస్తున్నారు. కుటుంబ జీవితం చాలని ఉద్యోగాన్ని పక్కన పెట్టేయడం ఎలా సరి కాదో, కెరియరే ముఖ్యమనుకుని పెళ్లిని నిర్లక్ష్యం చేయడమూ అంతే పొరపాటని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెంటికీ ప్రాఖ్ధాన్యత ఇవ్వాలి. తగిన వయసులోనే పెళ్లీ చేసుకోవాలి. లేదంటే అనర్థాలు తప్పవు అంటున్నారు. ఎందుకో కారణాలు కూడా చెబుతున్నారు.

- డిగ్రీ కాకుండానే సంబంధాలు వచ్చాయి కదాని తొందరపడి ఏదో ఒకటి ఎంచుకోవద్దు. కానీ భవిష్యత్తులో ఎలా ఉండాలి. ఏం చేయాలని కలలు కంటున్నారో, ఎలాంటి వ్యక్తి అయితే జీవితం సజావుగా, సంతోషంగా సాగుతుందో నిశితంగా ఆలోచించండి. అలాంటి వ్యక్తి మీకు తారసపడితే సరే లేదంటే మీ భావాలను అమ్మా నాన్నలకు చెప్పండి.
- పెళ్లికి ముందే ఇల్లూ, కెరియర్ గురించి చర్చించి, తగిన నిర్ణయం తీసుకోండి.
- పెళ్లికి పరిపక్వత అవసరమే. కానీ వయసు పెరిగేకొద్దీ అభిప్రాయాలు స్థిర పడతాయి. సర్దుబాటు గుణం సన్న గిల్లుతుంది. 'నేనింతే, నాకు తగ్గట్టుగా అవతలి వారు ఉండాలే కానీ నేను రాజీపడేది లేదు' అనిపిస్తుంది. అప్పు డిక పెళ్లి ఆనందానికి బదులు ఆందోళన మిగులుస్తుంది.
- స్వేచ్ఛ, స్వతంత్రభావాలూ అలవాటయ్యాక భాగస్వామి కంటే కెరియరు, సొంత వ్యాపకాలు ముఖమనిపస్తాయి. దాంతో విభేదాలు తలెత్తే అవకాశముంది. సర్దుబాట్లు బానిసత్వంలా అనిపించి, తనకు నచ్చినట్లు యథేచ్ఛగా జీవించడం మేలనిపిస్తుంది. కానీ తాత్కాలికంగా ఆహా అనిపించే ఆ ఏకాంతం కొన్నాళ్లకి కారడవిలో చీకటిలా మారి ఒంటరితనంతో తల్లడిల్లేట్లు చేస్తుంది.
- సాధారణంగా స్త్రీలకు 40 తర్వాత శారీరక వాంఛలు తగ్గుముఖం పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటప్పుడు లేట్ మ్యారేజెస్ లో ఆలుమగల మధ్య సత్సంబంధాలు కొరవడి, అనురాగం బలపడదు.
- వయసుతోబాటు బాధ్యతలు, ప్రాధాన్యతలు మారి ఆలుమగల మధ్య ఆంతరాలు చోటుచేసుకుంటాయి. అప్పుడిక ప్రేమకి చోటెక్కడిది? ద్వేషం బయల్దేరుతుంది.
- మూడు పదులు దాటాక సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువవుతాయి. గర్భం ధరించినా ప్రసవం కష్టమవుతుంది. అన్నిటినీ మించి తగిన వయసులో పిల్లలు పుడితే వాళ్ల అల్లరిచేష్టలను భరించే ఓర్పూ సహనం ఆందోళన తప్పవు. ❑



## చెలి చిట్కా

జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. ❑

# మొటిమలు తగ్గించే బొప్పాయి..

తియ్యతియ్యగా నోరూరించే బొప్పాయిలోని పోషకాలు ఆరోగ్యానికే కాదు అందానికీ మేలు చేస్తాయి. అదెలాగంటే..

1. కప్పు బొప్పాయి గుజ్జుకి పాలల్లో నానబెట్టిన ఓట్స్‌ని జతచేసి కొద్ది తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి రాసి మృదువుగా రుద్దాలి. రోజూ ఇలా చేస్తే చర్మానికి తేమ అంది నిగారింపు వస్తుంది.
2. పావుకప్పు బొప్పాయి గుజ్జుకి కోడిగుడ్డులోని తెల్లసొన, టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టించి ఓ పావుగంట ఆరనివ్వాలి. ఆపై గోరువెచ్చని నీళ్లతో డిగేయాలి. ఇలా వారానికోసారి చేసి చూడండి. జుట్టు పట్టుకుచ్చులా మెరిపిపోతుంది.
3. మొటిమల మచ్చలతో ముఖం కాంతి విహీనంగా మారినప్పుడు టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జులో చెంచా చొప్పున తులసిపొడి, తేనె కలిపి రోజూ ఉదయాన్నే ముఖానికి రాయాలి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ వాపుని తగ్గించి చర్మాన్ని కాంతిమంతంగా

# రంగు పూల పండుగ ముగ్గు !







పండగవేళ రంగవల్లులు తెచ్చే అందం ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. బియ్యప్పిండితో ముగ్గు వేయడం, దాన్ని రంగులూ, పూలరేకలతో నింపడం మనికి తెలిసిందే. కానీ, ఇప్పుడు అచ్చంగా పువ్వులూ, మొగ్గలూ, ఆకులూ, రేకలూ.. వంటివన్నీ కలగలసి చూడ చక్కని డిజైన్లతో రంగవల్లికలను తీర్చిదిద్దడమే ట్రెండ్. రకరకాల ఆకృతుల్లో. కంటికింపైన వర్ణాల్లో కనువిందు చేసే పూలతో తీర్చిదిద్దిన ఈ ముగ్గులన్నీ దీపావళి పండక్కి లక్ష్మీదేవిని ముందే ఆహ్వానిస్తున్నట్లు ఉన్నాయి కదూ.











15-8 మధ్య చుక్కలు





జాస్తి భాగ్యలక్ష్మి
జయపురం

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.గ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# ఫస్ట్‌టెస్ట్ టీమిండియా విక్టరీ

ఆట

## 188 పరుగుల తేడాతో బంగ్లా ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా కుల్దీప్‌యాదవ్



**ఛత్తోగ్రామ్,డిసెంబరు 18:** బంగ్లాదేశ్‌తో తలపడిన తొలిటెస్టులో భారత్ 188 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆరువికెట్ల నష్టానికి 272 పరుగులతో ఐదోరోజు ఆట ప్రారంభించిన బంగ్లాదేశ్ మొదటి గంటలోనే 4 వికెట్లునష్టపోయింది. కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 108 బంతుల్లో 84 పరుగులుచేసిదూకుడుగా ఆడినప్పటికీ స్పిన్నర్లు తోకముడవడంతో బంగ్లాదేశ్ 324 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1:0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కుల్దీప్‌యాదవ్‌నిలిచాడు.తొలిఇన్నింగ్స్‌లో 404 పరుగులుచేసిన టీమిండియా బంగ్లాదేశ్‌ను 150 పరుగులకే ఆలౌట్‌చేసింది. ఒదశలో 48 పరుగులకే 3 వికెట్లుకోల్పోయిన భారత్ పుజారా 90, శ్రేయస్ అయ్యర్ 86, అశ్విన్ 58, పంత్ 46, కుల్దీప్ 40 పరుగులతోరాణించడంతో 400 మార్కుదాటింది. రెండో ఇన్నింగ్స్‌లో గిల్ 110 పరు గులు, పుజారా 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచి శతకాలుధించడంతో 248/2వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. తొలి ఇన్నింగ్స్ లీడ్ 254పరుగులు కలుపుకుని బంగ్లా ముందు 512 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మూడో రోజు వికెట్ కోల్పోకుండా 42 పరుగులుచేసిన బంగ్లాదేశ్ నాలుగోరోజు ఆరంభంలో అద్భుతంగా ఆడింది. ఓపెనర్లు నజ్ముల్ హొస్సేన్ షంటో 156 బంతుల్లో 67 పరుగులు చేసాడు. జాకీర్ హసన్ 224 బంతుల్లో 100 పరుగులు చేసి తొలివికెట్‌కు 124 పరుగులు భాగస్వామ్యంఇచ్చారు. ఇద్దరూ భారత బౌలర్లను అసహనానికి గురిచేసారు. యాసిర్ ఆలీ,లిట్టన్‌దాస్ త్వరగానే ఔట్ అయినా జాకర్ హసన్ సెంచరీతోరాణించడంతో బంగ్లా మెరుగపడింది. మ్యాచ్‌డ్రాగా ముగుస్తుందనుకున్నారు. జాకీర్ ఔట్ తర్వాత ముష్ఫి కర్ 50 బంతుల్లో 23, నురుల్ హసన్ మూడుపరుగులతో అక్షర్‌పటేల్ ఒకే ఓవర్‌లో ఔట్‌చేసాడు. దీనితో బంగ్లాదేశ్ నాలుగోరోజు ఆటను 272/6తో ముగించింది. చివరిరోజు ఆరంభంలోనే మెహదీ హసన్‌ను సిరాజ్ ఔట్‌చేయగా సెంచరీ దిశగా సాగుతున్న షకీబ్‌ను బౌల్డ్‌చేసిన కుల్దీప్ ఎబాదత్‌ను కూడా ఔట్‌చేసాడు. తర్వాత ఓవర్‌లోనే తైజుల్ ఇస్లాంను అక్షర్‌పటేల్ పెవిలియన్‌కు పంపించాడు. దీనితో భారత్ 188 పరుగులతేడాతో గెలిచింది. రెండో ఇన్నింగ్స్‌లో అక్షర్‌పటేల్ నాలుగు వికెట్లు, కుల్దీప్‌యాదవ్ మూడు వికెట్లుతీసారు. తొలి ఇన్నింగ్స్‌లో 40 పరుగులతోపాటు రెండు ఇన్నింగ్స్‌లో 8 వికెట్లుతీసిన కుల్దీప్‌యాదవ్‌ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఇరుజట్లమధ్య రెండోటెస్ట్ 22న ఢాకాలో జరుగుతుంది.

# ఫిఫా విజేత జట్టుకు రూ.368 కోట్ల ప్రైజ్‌మనీ

## రన్నరప్ జట్టుకు రూ.249 కోట్లు




**దోహా:** ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఎదురు చూస్తున్న ఫిఫా ప్రపంచకప్‌ఫైనల్ ఉత్కంఠ భరితంగా ఆయరింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్‌తో లియోనెల్ మెస్సీ నేతృత్వంలోని అర్జంటీనా అమీతుమీ తేల్చుకోనుంది. వరసగా గెలిచి ఇటలీ బ్రెజిల్ సరసన నిలవాలనిఫ్రాన్స్ భావిస్తే అర్జంటీనామాత్రం మెస్సీ కోసమైనా టైటిల్‌గెలవాల్సిన అవసరం ఉంది. ఫిఫా వరల్డ్‌కప్‌ఫైనల్ మెస్సీకి అర్జంటీనా తరపున చివరిమ్యాచ్‌కానున్న సంగతి తెలిసిందే. అందుకే ఫైనల్‌లో గెలిచి మెస్సీకి కప్ అందించి ఘనంగా వీడ్కోలుపలకాలని అర్జంటీనా భావిస్తోంది. ఫిఫాచాంపియన్ జట్టుకు టైటిల్ విజేతకు రూ.368 కోట్ల ప్రైజ్‌మనీ వస్తుంది. అదే సమయంలో రన్నరప్‌గా నిలిచినజట్టుకు రూ.249 కోట్లు అందుతాయి. మూడోస్థానంకోసం జరిగిన ప్లేఆఫ్ మ్యాచ్‌లోమొరాకోపై గెలిచిన క్రోయేషియా 225 కోట్ల ప్రైజ్‌మని సొంతంచేసుకుంది. నాలుగోస్థానంలోనిలిచిన మొరాకోజట్టుకూడా 206 కోట్ల రూపాయలు ప్రైజ్‌మనీ అందుకుంది. క్వార్టర్‌ఫైనల్స్‌లో వెనుదిరిగిన బ్రెజిల్, నెదర్లాండ్స్, పోర్చుగల్, ఇంగ్లండ్‌లకు రూ.141 కోట్ల చొప్పున ప్రైజ్‌మనీ దక్కుతుంది. రౌండ్ ఆఫ్ 16లో వెనుదిరిగిన అమెరికా,జపాన్, స్పెయిన్, సెనెగల్, పో7లండ్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, సౌత్‌కరియాలకు రూ.107 కోట్ల ప్రైజ్‌మనీ అందుతుంది. ఇక లీగ్‌దశలో వెనుదిరిగిన జట్టుకు రూ.75 కోట్లు ప్రైజ్‌మనీ అందుతుంది.

## ఐసిసి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ర్యాంకుల్లో రెండోస్థానానికి టీమిండియా



**న్యూఢిల్లీ:** ఐసిసి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్ ర్యాంకింగ్స్‌లో నాలుగోస్థానంలో ఉన్న టీమిండియా ఆదివారంమూడు గంటలవ్యవధిలోనే రెండుస్థానాలు పెంచుకుని రెండోస్థానానికి చేరింది. బంగ్లాదేశ్‌లో జరిగిన తొలిటెస్టులో 188 పరుగులుతేడాతో గెలిచిన భారత్ డబ్ల్యుటిసి పాయింట్లపట్టికలో మూడోస్థానానికి చేరింది. ఈ క్రమంలో శ్రీలంకను వెనక్కి నెట్టింది. కాసేపటికే గబ్బాటెస్టులో ఆస్ట్రేలియా చేతిలో దక్షిణాఫ్రికా ఓటమితో టీమిండియా రెండోస్థానానికి చేరింది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఇప్పటివరకూ 13 టెస్టులు ఆడి తొమ్మిది మ్యాచ్‌ల్లో గెలిచి ఒక మ్యాచ్‌లో ఓడి మిగతామూడు డ్రాగా ముగించిన ఆస్ట్రేలియా 120 పాయింట్లు, 76.92 శాతం పిటిసి పాయింట్లపట్టిలో అగ్రస్థానంలో నిలిచింది. 13 టెస్టుల్లో ఏడు విజయాలు నాలుగు ఓటములు, రెండుడ్రాలతో రెండోస్థానానికి భారత్‌చేరుకుంది. 87 పాయింట్లు, 55.77 శాతం పిసిటి ఉన్నాయి. గబ్బాటెస్టులో ఓటమితో దక్షిణాఫ్రికా పిసిటి 60శాతంనుంచి 54.55శాతానికి పడిపోయింది ప్రస్తుతం ఆ జట్టుఖాతాలో 72 పాయింట్లు ఉన్నాయి. ఈసీజన్‌లో 11 టెస్టులు ఆడిన సఫారీజట్టు ఆరుమ్యాచ్‌ల్లో గెలవగా ఐదింట్లో ఓడింది. గబ్బా టెస్టులో విజయంతో ఆస్ట్రేలియా వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరినట్లే మరోవైపు భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌చేరాంటే ఆడే ఐదు టెస్టుల్లో నాలుగు గెలిచితీరాలి. బంగ్లాతో మరో టెస్టు ఆడుతున్న టీమిండియా వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చినెలల్లో స్వదేశంలో ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తలపడుతుంది. బంగ్లాతోరెండోటెస్టులో కూడా గెలిస్తే ఆసీస్‌పై మూడు టెస్టుల్లోగెలిచి ఒక మ్యాచ్‌డ్రాగా ముగించినా టీమిండియా ఫైనల్ చేరగలుగుతుందని అంచనా.

## లియోనల్ మెస్సీ సంపాదన రోజుకు 1.05 లక్షల డాలర్లు



**దోహా:** ఫుట్‌బాల్‌స్టేడియంలోకి వస్తే చిరుతలా పరుగులుతీస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపించి వణికించే దిగ్గజ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ సంపాదన తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే. ఆతడి జీవనశైలి, ఆస్తులు ఎంతుంటాయో ఎవ్వరికీ తెలియదు. ప్రపంచంలోనే అత్యధికంగా ఆర్జిస్తున్న క్రీడాకారుల్లో మెస్సీ ముందున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకంటే ఫుట్‌బాల్ క్లబ్‌ద్వారా ఆతడు ఎక్కువ సంపాదిస్తాడు. వ్యాపారప్రకటనలు ఉండనే ఉన్నాయి. దిగ్గజ బ్రాండ్లు ఆతడికోసం ఎగబడుతుంటాయి. కోట్లల్లోనే ఆతడికి రాయల్టీరూపంలో అందుతుంది. మెస్సీ నికర సంపద 600 మిలియన్ డాలర్లు. భారత కరెన్సీలో 4952 కోట్లు. మెస్సీరోజుకు 1.05 లక్షలడార్లు సంపాదిస్తాడు. భారతీయ కరెన్సీలో 87 లక్షలరూపాయలకు పైమాటే. బ్రాండ్‌ప్రకటనలతోనే మెస్సీకి కోట్లు వస్తాయి. క్రిస్టియానో రొనాల్డో, విరాట్‌కోహ్లీ వంటి క్రీడాకారులకు సైతం అందనంత ఎత్తులో ఆయన ఆస్తులున్నాయి. అర్జంటీనాలోని నోఫ్లైజోన్‌లో విలాసవంతమైన బంగ్లా ఉంది. ఎన్నో లగ్జరీ ఇళ్లు ఆతడి సొంతం. వందకోట్ల విలువైన ప్రైవేటు జెట్‌కూడా ఉంది. ఈ జెట్‌లో ఏకంగా 16 మంది కూర్చునే వీలుంటుంది. ఒక హోటల్‌కు మెస్సీ యజమానికూడా. ప్రపంచ వ్యాప్తంగా బిలియనీర్‌క్రీడాకారుల్లో మెస్సీ టాప్‌లో ఉన్నాడు. ఫోర్బ్స్ మ్యాగజైన్ నివేదికలో మెస్సీ ఏడాది సగటున 130 మిలియన్‌డాలర్లు అంటే భారత కరెన్సీలో 1075 కోట్లు సంపాదిస్తున్నాడు. మెస్సీపూర్తిపేరు లియోనల్ ఆండ్రెస్ మెస్సీ తన కెరీర్‌మొత్తంలో మెస్సీ 85 గోల్స్‌చేసాడు. ఏడుసార్లు బాలన్ డీ ఓర్ అవార్డుసాధించాడు. ఫుట్‌బాల్ ప్లేయర్లలో మెస్సీ టాప్5లో ఉంటాడు.

## హ్యారీబ్రూక్ 125 యేళ్ల రికార్డుబ్రేక్!



**కరాచి:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ సూపర్‌ఫామ్ చూపిస్తున్నాడు. ఇటీవలే పాకిస్థాన్‌తోప్రారంభం అయిన టెస్టుసిరీస్‌లో బ్రూక్ పరుగులు ర్యాలీ తీసాడు. తాజాగా పాక్‌తో మొదలైన మూడోటెస్టులో మరోసారి సెంచరీతోమెరిసిన హ్యారీబ్రూక్ 125 ఏళ్ల రికార్డును బ్రేక్‌చేసాడు. తొలి ఆరు టెస్టు ఇన్నింగ్స్‌లు కలిపి అత్యధికపరుగులుచేసిన తొలి ఇంగ్లండ్ బ్యాటర్‌గా హ్యారీబ్రూక్‌నిలిచాడు. ఇప్పటివరకూ మూడు టెస్టులు ఆడిన బ్రూక్ ఆరు ఇన్నింగ్స్‌కలిపి 480 పరుగులుచేసాడు. ఇందులోమూడు సెంచరీలు ఒక అర్థసెంచరీ ఉంది. బ్రూక్‌సాధించిన ఆమూడు సెంచరీలు పాకిస్థాన్ టెస్టుసిరీస్‌లోనే ఉన్నాయి. అంతకుముందు ఇంగ్లండ్ తరపున కెఎస్ రంజిగ్‌సిగ్ 418 పరుగులు టిప్‌పోస్టర్ 411పరుగులుచేసినవారున్నారు. తాజాగా వీరిద్దరి రికార్డును అధిగమించిన హ్యారీబ్రూక్ 480 పరుగులతో టాప్‌లోనిలిచాడు. మ్యాచ్‌పరంగాచూస్తే మూడో టెస్టులో ఇంగ్లండ్ రెండోరోజు ఆటలో ఏడు వికెట్లనష్టానికి 300 పరుగులుచేసింది. డెన్‌ఫోక్స్ 60, మార్క్‌వుడ్ 23పరుగులతోక్రీజులోనిలిచారు. అంతకుముందు పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 304 పరుగులకు ఆలౌట్ అయింది.

# గ్రామీణ ప్రాంతాల్లో బైక్, చిన్న కార్లకు భారీ గిరాకీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** గ్రామీణ ప్రాంతాల్లో వాహన మార్కెట్ గాడిన పడుతోంది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, ట్రాక్టర్ల విక్రయాలు ఇటీవలి నెలల్లో పుంజుకోవడంతో ఆటోమొబైల్ కంపెనీల్లో భవిష్యత్ డిమాండ్ పట్ల ఆశలు చిగురిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ



సెంటిమెంట్ మెరుగుపడిన దానికి ఇది నిదర్శనం. ద్విచక్రవాహనాలు,కార్లకు గ్రామీణ మార్కెట్ కీలకంగా ఉండడం విశేషం. కరోనాతో ఏర్పడిన పరిస్థితులతో గ్రామీణ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం తెలిసిందే. ఆ డిమాండ్ ఇంకా బలంగా పుంజుకోలేదు. ఇప్పుడు సెంటిమెంట్‌లో మార్పు కనిపిస్తుండడం ఆశావహం. గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహన విక్రయాలు రెండంకెల స్థాయిలో పెరిగాయి. ఈ విక్రయాల్లో గ్రామీణ మార్కెట్ల పాత్ర బలంగా ఉండడం గమనించాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం తర్వాత తిరిగి గత నెలలోనే ట్రాక్టర్ల విక్రయాలు సానుకూలంగా నమోదయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా అమ్ముడుపోయే చిన్న కారు మారుతి ఆల్టో, గత మూడు నెలల కాలంలో రికార్డుస్థాయి విక్రయాలను నమోదు చేసింది. అమ్మకాలు 42.5 శాతం పెరిగి 61,767 యూనిట్లుగా ఉన్నాయి. ఆల్టో కె10 పేరుతో నవీకరించిన మోడల్‌ను మారుతి సుజుకీ ఇండియా ఈ యేడాది ఆగస్టులో మార్కెట్‌కు పరిచయం చేసింది. విక్రయాల్లో దీని పాత్ర కూడా బలంగానే ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో విక్రయ ధోరణులను పరిశీలిస్తే డిమాండ్ మెరుగుపడుతున్నట్లు తెలుస్తోందని మారుతీ సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవ అన్నారు. గత నెల విక్రయాలు కొంత నిదానించడాన్ని గ్రామీణ డిమాండ్ ఎప్పుడూ సీజనల్‌గా ఉంటుంది. వర్షాలు గత మూడు, నాలుగేళ్లుగా మెరుగ్గా ఉన్నాయి. రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆరోగ్యకరంగాఉన్నాయి. రబీ సాగు వేగంగానే ఉంది. సాగు తర్వాత వచ్చే నెల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ బలంగా ఉంటుందని అంచనా వేస్తున్నాం అని శ్రీవాస్తవ వివరించారు. మారుతీ సుజుకి వాహన విక్రయాల్లో గ్రామీణప్రాంతం గత ఆర్థికసంవత్సరంలో 43.3 శాతంగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు అది 43.8 శాతానికి పుంజుకుంది. ద్విచక్ర వాహన విక్రయాలు మార్కెట్ కూడా పుంజుకుంటోంది. గత త్రైమాసికంలో విక్రయాల్లో ఒక అంకె వృద్ధి నమోదు కాగా, రానున్న రోజుల్లో విక్రయాలు మరింత పెరుగుతాయనే అంచనాలు నెలకొన్నాయి. అక్టోబర్‌లో విక్రయాలు 41శాతం పెరిగితే, నవంబర్‌లో 24శాతం వృద్ధి ఉన్నట్లు ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ డేటా తెలియచేస్తోంది. దేశంలో ద్విచక్ర వాహనాల విక్రయాల్లో మొదటి స్థానంలో ఉన్న హీరో మోటోకార్ప్ మద్దతుతో రానున్న త్రైమాసికంలో విక్రయాలు పెరుగుతాయని అంచనా.

## బంగారంపై పెరుగుతున్న పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 18:** మన దేశంలో స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్‌మెంట్స్ రికార్డుస్థాయిలో ఉంటున్నాయి. అక్కడ ఆదాయం కూడా ఎక్కువగా ఉంటుందనే అందరూ అనుకుంటున్నారు. స్టాక్ మార్కెట్‌తో పాటు బంగారంపై చేసే ఇన్వెస్ట్‌మెంట్స్‌పై కూడా పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్స్‌పై మంచి రాబడి సంపాదించవచ్చు. కానీ 2022లో ఇప్పటివరకూ స్టాక్ మార్కెట్‌తో పోలిస్తే బంగారంపై చేసిన ఇన్వెస్ట్‌మెంట్ నుంచి ఎక్కువ రాబడి వచ్చినట్లు కనిపిస్తోంది. గత సంవత్సరం డిసెంబర్ చవరి నాటికి ఎంసిఎక్స్‌లో బంగారం ధర 48వేల రూపాయలకు దగ్గరగా ఉండగా, ఇప్పుడు దాని ధర 54వేల రూపాయలకు చేరుకుంది. అంటే దాదాపు 10 శాతం రాబడి వచ్చిందని అనుకోవచ్చు. అదే సమయంలో సెన్సెక్స్ 58వేలపాయింట్ల నుంచి 62వేల వరకు చేరుకుంది. ఇది దాదాపు ఏడు శాతం రాబడిని ఇచ్చింది. దేశీయ మార్కెట్లో రూపాయి బలహీనత కారణంగా భారతదేశంలో బంగారం ధర మరింత పెరిగింది. విదేశీ మార్కెట్లో దేశీయ మార్కెట్లో ధరలు అంతగా పెరగలేదు. 2022లో ఇప్పటివరకు డాలర్‌తో రూపాయి దాదాపు 11శాతంనష్టపోయింది. గతేడాది ఆగస్టు చివరి నాటికి ఒక డాలర్ విలువ 74రూపాయలకు దగ్గరగా, ఇప్పుడు ధర 82 రూపాయలకుపైనే ఉంది. కానీ ఇప్పుడు పెద్ద ప్రశ్న ఏమిటంటే, వచ్చే యేడాది అంటే 2023లో బంగారం ధర పెరుగుతుందా, లేదా అనేది. దీనికి అవుననే సమాధానం వస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం, మాంద్యం భయాలు ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం నవంబర్ ప్రారంభం వరకు యుఎస్ డాలర్ బుల్లిష్‌గా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గిన వెంటనే, డాలర్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో బంగారం ధర కూడా పెరిగింది. అదే సమయంలో మాంద్యం భయం మరింత తీవ్రమైంది. అందుకే బంగారం ధరలు పెరగడానికి మరో కారణంగా కనిపిస్తోంది. చారిత్రాత్మకంగా గ్లోబల్ మాంద్యాన్ని బంగారం ధరలను పెంచడం ఎప్పుడూ జరుగుతూ వచ్చింది. ఈ విషయాన్ని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ 2023కి సంబంధించిన గోల్డ్ ఔట్‌లుక్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ గందరగోళంతో పాటు, సురక్షితమైన పెట్టుబడిగా కూడా బంగారానికి డిమాండ్ పెరుగుతుంది. అలాగే డాలర్ మృదుత్వం కూడా బంగారం ధరలకు మద్దతు ఇస్తుందని గోల్డ్ విశ్లేషకులు భావిస్తున్నారు. 2023లో బంగారం ధరలు పెరగడానికి మరిన్ని కారణాలున్నాయని ట్రస్ట్‌లైన్ సెక్యూరిటీస్ కమోడిటీస్ హెడ్ రాజీవ్ కపూర్ భావిస్తున్నారు. ప్రపంచ స్థాయిలో ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర బ్యాంకులు తీసుకోవలసిన చర్యలు బంగారం ధరల దిశను నిర్ణయిస్తుంది.

## వాణిజ్యం

## పిఎంఎస్‌కు సెబి గైడెన్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసుల(పిఎంఎస్)కు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా అదనపు మార్గదర్శకాలు జారీచేసింది. దీంతో ఇకపై పోర్ట్‌ఫోలియో మేనేజర్స్ క్లయింట్ల నిధులను నిర్వహించేటప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహాలు పేరుతో అదనపు రక్షణాత్మక మార్గదర్శకాలను అనుసరించవలసి ఉంటుంది. పనితీరు, ప్రామాణికతలకు సంబంధించి సెబి తాజా గైడ్‌లైన్స్‌ను ప్రకటించింది. క్లయింట్ల పెట్టుబడి ఆశయాలకు అనుగుణంగా నిధులను నిర్వహించేటప్పుడు పోర్ట్‌ఫోలియో మేనేజర్స్ ఇన్వెస్ట్‌మెంట్ అప్రోచ్‌ను పాటించవలసి ఉంటుంది. పనితీరు, ప్రామాణికతలపై సమీక్షకు ఇవి అవసరమని సెబి తెలియచేసింది. 2023 ఏప్రిల్ నుంచి అమల్లోకి రానున్న తాజా మార్గదర్శకాల పోర్ట్‌ఫోలియో మేనేజర్ల పనితీరును తెలుసుకునేందుకు సహాయకారిగా నిలవనున్నట్లు పేర్కొంది.



## ఐపిఒకు ఐఆర్‌ఎం ఎనర్జీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** సిటీ గ్యాస్ పంపిణీ కంపెనీ ఐఆర్‌ఎం ఎనర్జీ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకు అనుగుణంగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఇష్యూలో భాగంగా 1.01 కోట్ల ఈక్విటీ షేర్లను కొత్తగా జారీచేయనుంది. ఐపిఒ ద్వారా రూ.700 కోట్లు సమకూర్చుకునే యోచనలో ఉంది. ప్రస్తుతం కంపెనీలో ప్రమోటర్లకు 67.94 శాతం వాటా ఉంది. దీనిలో క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ వాటా 49.5శాతం కాగా, ఐఆర్‌ఎం ట్రస్ట్ లిమిటెడ్ మిగిలిన వాటాను కలిగి ఉంది. ఇష్యూ నిధులను ప్రధానంగా పెట్టుబడి అవసరాలకు వినియోగించనుంది. నమక్కల్, తిరుచిరాపల్లిలో సిటీ గ్యాస్ పంపిణీ అభివృద్ధిని చేపట్టనుంది. కంపెనీ పైప్‌డ్ నేచురల్ గ్యాస్, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్‌లను సరఫరా చేస్తోంది. గుజరాత్, పంజాబ్, తమిళనాడుల్లో కార్యకలాపాలు విస్తరించింది. ఈ సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో ఆదాయం రెట్టింపునకుపైగా పెరిగి రూ.504 కోట్లను అధిగమించింది. 2020-21 ప్రథమార్థంలో రూ.205 కోట్ల టర్నోవర్ మాత్రమే సాధించింది,. అయితే ముడిగ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నికర లాభం 18శాతం క్షీణించి రూ.39 కోట్లకు పరిమితమైంది.




## వాణిజ్యలోటు భర్తీకి దిగుమతుల కట్టడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** అవసరం లేని దిగుమతులను గమనిస్తున్నామని, ఆయా ఉత్పత్తుల దేశీయ తయారీ పెంచడం తమ ప్రాధాన్యతని కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి సత్య శ్రీనివాస్ తెలిపారు. ఈ తరహా దిగుమతులను నివారించగలిగితే, వాణిజ్య లోటు దిగొస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు వాణజ్య లోటు 198 బిలియన్ డాలర్లకు పెరిగిపోవడం విదితమే. అంతకుముందు యేడాది ఇదే కాలంలో వాణిజ్య లోటు 115 బిలియన్ డాలర్లుగానే ఉంది. ఎన్నో సవాళ్లు నెలకొన్నా భారత్ నుంచి ఎగుమతులు బలంగా ఉన్నట్లు మీడియాతో చెప్పారు. గతేడాది అసాధారణ స్థాయిలో ఎగుమతులు పెరగడంతో, ఆ బేస్ ప్రభావం వల్ల ఈ యేడాది పెద్దగా వృద్ధి కనిపించడం లేదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. అన్ని శాఖలకు నెలవారీగా దిగుమతులు పెరుగుతున్న సమాచారాన్ని ఇస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా తయారీని పెంచాలన్నదే ఇందులో వ్యూహంగా పేర్కొన్నారు. అంతర్జాతీయంగా మాంద్యం మన దేశ ఎగుమతులపై ప్రభావం పడింది. కానీ దేశీయ వినియోగ డిమాండ్ బలంగా ఉండడంతో దిగుమతులు పెరుగుతున్నాయి. దీంతో వాణిజ్య లోటు విషయంలో ఒత్తిడి నెలకొంది అని వివరించారు.

## సంస్కరణలతోనే భారత్ వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** రాబోయే కొన్ని దశాబ్దాల పాటు భారత్‌కు వృద్ధి అవకాశాలు పటిష్టంగా ఉన్నాయని టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధీమా వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా అమలు చేస్తున్న సంస్కరణలు ఇందుకు ఊతంగా నిలువనున్నాయని ఆయన చెప్పారు. కరోనా మహమ్మారి ముందు, తర్వాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంస్కరణలు 2047 నాటికి సాధించదల్చుకున్న లక్ష్యాలకు గట్టి పునాదిగా ఉండగలవని చంద్రశేఖరన్ చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అయ్యే నాటికి భారత్ 25-30 లక్షల కోట్ల డాలర్ల ఎకానమీగా ఆవిర్భవించగలదని ఆయన తెలిపారు. అయితే అసంఘటిత రంగంలోని వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, మహిళలు సహా ప్రజలందరికీ ఆ ఫలాలు దక్కేలా చూసుకోవడం చాలా ముఖ్యమని చంద్రశేఖరన్ పరిశ్రమ సమాఖ్య ఫిక్కీ వార్షిక సదస్సులో పాల్గొన్న సందర్భంగా వివరించారు.

## క్షీణించిన పిఇ, విసి పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 18:** గత నెలలో ప్రైవేట్ ఈక్విటీ (పిఇ), వెంచర్ కేపిటల్ (విసి)ఫండ్స్ పెట్టుబడులు వార్షికంగా 42 శాతం నీరసించాయి. 4 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయితే నెలవారీగా చూస్తే అంటే 2022 అక్టోబర్‌తో పోలిస్తే ఇవి 18 శాతం పుంజుకున్నట్లు పారిశ్రామిక సంస్థ ఐవిసిఎ, కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా రూపొందించిన నివేదిక పేర్కొంది. వెరసి వరుసగా రెండో నెలలోనూ పెట్టుబడులు బలపడినట్లు తెలియచేసింది. ఈ వివరాల ప్రకారం గత నెలలో నమోదైన లావాదేవీల సంఖ్య 2021 నవంబర్‌తో పోలిస్తే 15శాతం తక్కువగా 88కు చేరగా, అక్టోబర్‌తో చూస్తే 13శాతం అధికమయ్యాయి. కాగా 2022 నవంబర్‌లో 29 అమ్మకం డీల్స్ జరిగాయి. వీటి విలువ 1.8 బిలియన్ డాలర్లు కాగా, 2021 నవంబర్‌లో 3.1 బిలియన్ డాలర్ల విలువైన 21 లావాదేవీలు జరిగాయి. ఇక 2022 అక్టోబర్‌లో 1.6 బిలియన్ డాలర్ల విలువైన 15 ఎగ్జిట్ డీల్స్ నమోదుకావడం విశేషం.




## పెరిగిన దుస్తుల ఎగుమతులు

**ముంబై, డిసెంబరు 18:** దుస్తుల ఎగుమతులు దేశం నుంచి నవంబరులో 11.7 శాతం వృద్ధి చెందాయి. అంతర్జాతీయంగా ఉన్న సవాళ్ల నేపథ్యంలో గడచిన కొన్ని నెలలుగా ఎగుమతులు తిరోగమనం చెందాయని అపారెల్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ తెలిపింది. యుకే, ఈయూ, యుఎస్ వంటి సంప్రదాయ మార్కెట్లు మాంద్యం, ఎదురుగాలులు చవిచూస్తున్నందున దేశం నుంచి రెడీమేడ్ దుస్తుల ఎగుమతులు దారుణంగా పడిపోయాయి. ద్రవ్యోల్బణం, ముడిసరుకు, రవాణా ఖర్చులు పెరగడంతోపాటు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఎగుమతిదారులపై భారం పెరిగింది. కొన్ని నెలల తర్వాత ఎగుమతులు సానుకూలంగా మారాయి. ప్రబలంగా ఉన్న సవాళ్లను ఎదుర్కోవడానికి పరిశ్రమకు ఉన్న స్థితిస్థాపకతను ఇది సూచిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దుస్తుల ఎగుమతి లక్ష్యం రూ.1.45 లక్షల కోట్లు. ఏప్రిల్-నవంబరులో రూ.82,740 కోట్లకుపైగా ఎగుమతులు నమోదయ్యాయని కౌన్సిల్ వివరించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.